Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 249 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శనివారం 04-10-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

## 11 మంది చిన్నారుల మృతి...
## ఆ దగ్గుమందులో కలుషిత ఆనవాళ్లు లేవన్న ఔషధ నియంత్రణ సంస్థ




పిల్లలకు ఇచ్చిన దగ్గు మందులో ఎటువంటి కలుషిత ఆనవాళ్లు లేవని ఔషధ నియంత్రణ సంస్థకు చెందిన అధికారులు వెల్లడించారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో పెద్దలకు వాడే దగ్గు సిరప్‌ను ఇవ్వడంతో 11 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోగా, పలువురు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షల్లో ఎలాంటి కలుషిత ఆనవాళ్లు గుర్తించలేదని అధికార వర్గాలు వెల్లడించాయి. సాధారణంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో జనరిక్ దగ్గు సిరప్‌ను సరఫరా చేస్తారని, దానిపై తాము తాజాగా పరీక్షలు నిర్వహించామని తెలిపాయి.ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, ఈ సిరప్‌ను జైపూర్‌కు చెందిన కేసన్స్ అనే ఔషధ సంస్థ తయారు చేస్తోందని అధికార వర్గాలు వెల్లడించాయి.

## ఆపరేషన్ సిందూర్ 2.0 జరిగితే ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదు:



భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది, పాకిస్థాన్‌కు అత్యంత తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. సీమాంతర ఉగ్రవాదాన్ని అరికట్టకపోతే, పాకిస్థాన్‌ను ప్రపంచపటం నుంచే లేకుండా చేస్తామని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. దేవుడి అనుమతి ఉంటే అలాంటి అవకాశం త్వరలోనే లభిస్తుందని ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రాజస్థాన్‌లోని అనుప్‌గఢ్‌లో ఉన్న ఆర్మీ పోస్టును సందర్శించిన సందర్భంగా ఆయన సైనికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈసారి తాము గతంలోలా సంయమనం పాటించబోమని స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0'లో ఉన్నట్లుగా కాకుండా, ఆపరేషన్ సిందూర్ 2.0లో పాకిస్థాన్‌పై మరింత తీవ్రమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.భవిష్యత్తులో

## కులమతాల పేరుతో ప్రజల్లో చీలికకు
# కొందరి యత్నాలు!



హైదరాబాద్: హరియాణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం అలయ్ బలయ్ కార్యక్రమం ధూంధాంగా సాగింది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబుతో పాటు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. కులం, మతం, వర్గం, వర్ణం, జాతి పేరిట కొంతమంది దేశ ప్రజల్లో చీలిక తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. నేపాల్ వంటి దేశాల్లో ఏదో జరిగిందని, భారత్‌లో కూడా అలా జరగవచ్చునని కొంతమంది ఆశలు పెట్టుకున్నారని చెప్పారు అయితే అలాంటి వారు నిరాశ చెందక తప్పదని.. ఎందుకంటే.. వేషభాషలు వేరైనా భిన్నత్వంలో ఏకత్వం అనేది భారత్ విశిష్టత అని.. చిన్నచిన్న విభేదాలు ఏర్పడినా వాటిని పరిష్కరించుకొని అంతా భారతీయులం అనే భావన దేశప్రజల్లో ఉందని వివరించారు.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అలయ్ బలయ్ కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని.. హైదరాబాద్‌కు ప్రత్యేకం అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ జీఎస్టీ తగ్గించడం ద్వారా ప్రజలకు మోదీ అలయ్ బలయ్ ఇచ్చారని పేర్కొన్నారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ, దేశంలో భిన్న సంస్కృతి సంప్రదాయాలు ఉన్నా, అన్ని పండుగల ఉద్దేశం.. అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలన్నదేనన్నారు. 'మానవ సేవే మాధవ సేవ అని భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఉపదేశించినట్లుగా మానవీయ విలువలతో కూడిన సేవ అవసరం అని పేర్కొన్నారు. మన సంప్రదాయం, సంస్కృతి, ఆచార వ్యవహారాలను ముందుతరాలు తెలుసుకోవడానికి అలయ్ బలయ్ ఒక చక్కటి కార్యక్రమం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దసరా పండుగ మరుసటి రోజు అలయ్ బలయ్ కార్యక్రమాన్ని పార్టీలకు అతీతరంగా నిర్వహిస్తున్నారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయ పూర్వకగా ప్రేమను పంచుకోవడమేనన్నారు. హనుమంతుడిని శ్రీరాముడు అలింగనంచేసుకున్నారని, ఆ కాలం నుంచే ఈ అలయ్ బలయ్ ఉందని వివరించారు. రాజకీయాలకు అతీతంగా నేతలంగా ఒకే వేదికపై రావడం తమలో నమ్మకం, ఆత్మవిశ్వాసం పెంచిందని సినీనటుడు నాగార్జున అక్కినేని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు వస్తే అందరూ మద్దతుగా నిలుస్తారనే నమ్మకం ఏర్పడిందన్నారు. వచ్చే దసరాకు అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాయసీమ, ఉత్తర ప్రదేశ్‌లో నిర్వహించాలని, అక్కడి సంస్కృతిని మార్చాల్సిన అవసరముందని మాజీ ఎంపీ వీహెచ్ అన్నారు. దత్తాత్రేయ అందరిని ప్రేమిస్తారని, ఆయన అజాత శత్రువని, భిన్నప్రాయాలున్న వారిని ఒక వేదిక మీదకు తీసుకువస్తున్నారని మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. అలయ్ బలయ్‌ని గిన్నిస్ బుక్‌లో రికార్డు చేయాల్సిన అవసరముందన్నారు. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సమానత్వానికి ప్రతీక అని అన్నారు. బండారు దత్తాత్రేయకు ఎవరు సాటి రారని సీపీఐ నేత నారాయణ పేర్కొన్నారు. ఇది

మిగతా 2లో




## దసరా అంటే అట్లుంటది మరి..
## పొట్టు పొట్టుగా తాగేశారు

దసరా సందర్భంగా, తెలంగాణలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. నిన్న అక్టోబర్ రెండు గాంధీ జయంతి రోజునే దసరా పండుగ రావడంతో, లిక్కర్ సేల్స్ తగ్గుతాయేమో అనుకున్నారు. అయినా సరే ముందుగానే కొనుక్కుని పెట్టుకున్న మద్యంతో మందుబాబులు దసరా ధమాకా జరుపుకున్నారు. డబుల్ కిక్ ఇచ్చేలా సాగిన లిక్కర్ సేల్స్, డ్రై డేనాడు కూడా కిక్ ఎక్కించాయి.అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతోపాటు మాంసం దుకాణాలు కూడా బంద్ అయ్యాయి. దీని ఎఫెక్ట్ దసరా పండుగపై పడింది. అక్టోబర్ 2న గాంధీ జయంతితోపాటు దసరా పండుగ కూడా వచ్చింది. ఆ రోజు మద్యం షాపుల బంద్ నేపథ్యంలో, ఒకరోజు ముందుగానే అంటే అక్టోబర్ 1వ తేదీనే వైన్ షాపుల దగ్గర రద్దీ పెరిగింది. వైన్ షాపులు, లిక్కర్ మార్టుల ముందు మందుబాబులు క్యూ కట్టిన పరిస్థితి కనిపించింది. ఈ క్రమంలో దసరా, గాంధీ జయంతి ఒకేరోజు వచ్చినప్పటికీ అంతకు ముందు రోజు భారీగా మద్యం విక్రయాలు జరిగాయిని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది. దసరా సందర్భంగా ఏ స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయో చూద్దాం.దసరా పండుగ వేళ రూ. 698 కోట్లు లిక్కర్ వ్యాపారం జరిగినట్లు పేర్కొంటున్నారు. ఈ సారి మద్యం విక్రయాలపై నిషేధం విధించినా. అమ్మకాల్లో మాత్రం ఎక్కడా తేడా రాలేదు. సెప్టెంబర్ 30, అక్టోబర్1న భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి.. సెప్టెంబర్ 30న రూ.333 కోట్ల మద్యం సేల్స్ జరగగా.. అక్టోబర్ 1న రూ.86 కోట్ల మద్యం సేల్స్ అయింది.. రెండు రోజుల్లో రూ. 419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు అధికారులు తెలిపారు. సాధారణ రోజులతో పోలిస్తే, సెప్టెంబర్ 26 నుంచి

మిగతా 2లో



2లో

## హమాస్‌కు ఆదివారం వరకు గడువు ఇస్తున్నా- ఒప్పందానికి అంగీకరించకపోతే నరకం చూపిస్తా

- రక్షణ శాఖ భూములను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని మెమోరాండం
- తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్న పొన్నం ప్రభాకర్

## రక్షణ శాఖ భూములు.. రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం కీలక విజ్ఞప్తి



ప్రజా ప్రయోజనాల దృష్ట్యా హైదరాబాద్ నగరంలోని కొన్ని రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను అభ్యర్థించింది. ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన రాజ్‌నాథ్ సింగ్‌కు హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అంశాలపై ఆయన ఒక మెమోరాండం సమర్పించారు.జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని రాజ్‌నాథ్ సింగ్‌కు అందజేశారు. అదేవిధంగా, కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన సుమారు రూ. 1000 కోట్ల యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని ఆయన దృష్టికి

మిగతా 2లో



2

## అబ్బే... ఆ ప్లాన్ మాది కాదు: 'ట్రంప్ గాజా శాంతి ప్రణాళిక'పై పాకిస్థాన్ యూటర్న్



2

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణకు వెళ్లి రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతాను: ప్రశాంత్ కిశోర్

# కులమతాల పేరుతో ప్రజల్లో చీలికకు కొందరి యత్నాలు!

అద్భుత కార్యక్రమం అని కాంగ్రెస్ సీనియర్ నేత కేశవరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మానవ సంబంధాలకు ప్రతీక అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల్లో, రాజకీయ పరంగా నేతలుగా ఒకరికొకరం తిట్టుకుంటామని, కానీ అలయ్ బలయ్ వేదిక మాత్రం అందరిని కలిసికట్టుగా ఉంచుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను బండారు దత్తాత్రేయ సత్కరించారు. అలయ్ బలయ్‌ని 2005లో ప్రారంభించామని, 21 ఏళ్లుగా కొనసాగుతోందని వివరించారు. ఇది సంప్రదాయం కాదని, తెలంగాణ ఆత్మ, జీవన విలువ ప్రతికగా అభివర్ణించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి అర్జున్ రాయ్ మేఘ్వాల్, విశ్రాంత సీజేఐ ఎన్వీ రమణ, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, బీజేపీ ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రఘునందన్‌రావు, జితేందర్‌రెడ్డి అజీజ్‌పాషా, కోదండరాం, అంజిరెడ్డి, మందకృష్ణ మాదిగ, కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. తెలంగాణలో ఏటా నిర్వహిస్తున్న అలయ్‌బలయ్ సోదరభావాన్ని పెంపొందించే వేడుక అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ వార్షిక ఉత్సవం, తెలంగాణ సంస్కృతికి అద్దం పడుతోందని తెలిపారు. అలయ్ బలయ్ వేడుక సందర్భంగా, రాష్ట్రపతి సందేశం పంపించారు. ఐక్యత, సామాజిక విలువల వ్యాప్తికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు.

**నాటుకోడి పులుసు, చికెన్ కర్రీ**

అలయ్ బలయ్ కార్యక్రమంలో వివిధ రకాల వంటలు ఘుమఘుమలాడాయి. శాకాహారుల కోసం రాగి సంగటి, పాలకూర పప్పు, వంకాయ కుర్మా, దోసకాయ, టమాటా పచ్చడి, గోబిఫ్రై, పాలక్‌పన్నీర్, బటర్ పన్నీర్, పచ్చిపులుసు, పప్పుచారు, సర్వపిండి, గారెలు, డబల్‌కామీఠా ఏర్పాటు చేశారు. మాంసాహార ప్రియుల కోసం నాటుకోడి పులుసు, బోటీ కర్రీ, లీవర్ కర్రీ, పాయ, మటన్ బిర్యానీ, తలకాయ కూర, చేపలు, రొయ్యల ఫ్రై, హలీమ్ వండారు. వంటల్లో 12 క్వింటాళ్ల చికెన్, 40క్వింటాళ్ల మటన్ ఉపయోగించారు. కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. బండారు దత్తాత్రేయ అంటే బీజేపీ నాయకుడిగానో, గవర్నర్‌గానో కాకుండా పదిమందిని కలుపుకుని పోయే తెలంగాణ వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన 'అలయ్-బలయ్' కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ, 20 ఏళ్లుగా దత్తాత్రేయ రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. దత్తాత్రేయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని ఆయన కుమార్తె విజయలక్ష్మి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. తాను రాజకీయాల్లో ఎదుగుతున్న క్రమంలో దత్తాత్రేయ గురించి చాలామంది తనకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. ఏదైనా పని కోసం దత్తన్న వద్దకు వెళితే వారి సమస్య కచ్చితంగా పరిష్కారమయ్యేదని అన్నారు.

పండుగ అంటేనే పదిమంది కలవడమని, పండుగ అంటే పదిమందితో ఆనందాన్ని పంచుకోవడమని కవిత అన్నారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే ఇలాంటి వేదికను ఇరవై సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని కవిత అన్నారు. విజయలక్ష్మి కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.

# రక్షణ శాఖ భూములు.. రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం కీలక విజ్ఞప్తి

తీసుకువెళ్లారు. ఈ బకాయిలను సకాలంలో విడుదల చేయడం ద్వారా రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రోత్సాహకంగా ఉంటుందని ఆయన అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడంతో ప్రజాస్వామ్య పాలన మరియు స్థానిక ప్రాతినిథ్యం దృష్ట్యా ఈ ఎన్నికలను త్వరగా నిర్వహించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు అందజేసిన వినతి పత్రంలో పొన్నం ప్రభాకర్ కోరారు. వినతి పత్రాన్ని పరిశీలించి కేంద్ర మంత్రి తగు నిర్ణయం తీసుకుంటారని పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత నెలలో ఢిల్లీలో రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో ప్రతిష్ఠాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం హైదరాబాద్‌లోని 98.20 ఎకరాల రక్షణ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. గత నెలలో ఢిల్లీలో రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో, ప్రతిష్ఠాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కోసం హైదరాబాద్‌లోని 98.20 ఎకరాల రక్షణ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ, ఈసా నదుల సంగమం వద్ద గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికలను ముఖ్యమంత్రి ఆ సమయంలో కేంద్ర మంత్రికి వివరించారు.

# దసరా అంటే అట్లుంటది మరి.. పొట్టు పొట్టుగా తాగేశారు

మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి.. ఇక బీరు అమ్మకాలు మాత్రం.. ఏరులై పారింది. 3రోజుల్లో 6.71 లక్షల లిక్కర్ కేసులు, 7.22 లక్షల బీర్ కేసుల అమ్మకాలు జరిగినట్లు అధికారులు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతంగా పైగా మద్యం సేల్స్ పెరిగాయి.. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు గత సంవత్సరంతో పోలిస్తే ఈ దసరాకి ఏడు శాతంగా మద్యం సేల్స్ పెరిగినట్లు అధికారులు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు కొంత మేరకు ఊరట నిచ్చింది. 2025 సంవత్సరంలో సెప్టెంబర్ నెలలో దసరా సందర్భంగా రూ. 3046 కోట్ల మద్యం అమ్మకాలు సాగాయి. 2024 సెప్టెంబర్ నెలలో రూ. 2838 కోట్ల అమ్మకాలు జరిగాయి. మొత్తంగా గత సంవత్సరంతో పోలిస్తే సేల్స్ ఏడు శాతం పెరిగినట్లు అంచనాకు వచ్చారు. 2024లో సెప్టెంబర్ నెలలో 28.81 లక్షల కేసులు ఐఎంఎల్ లిక్కర్ అమ్మకాలు జరిగాయి. 2025లో 29.92 లక్షల కేసుల లిక్కర్ అమ్మకాలు జరిగాయి. 2024 లో 39.71 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరగగా 2025 36.46 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఈ సంవత్సరం.. సెప్టెంబర్ 29న రూ.278 కోట్లు. సెప్టెంబర్ 30న రూ.333 కోట్లు. అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ మూడు రోజుల అమ్మకాలపై 60 నుంచి 80 శాతం గా పెరిగాయి.

రాష్ట్రంలో దసరా పండుగ సీజన్‌లో మద్యం విక్రయాలు రికార్డులు సృష్టించాయి. గాంధీ జయంతి రోజున పండుగ రావడంతో దుకాణాలు మూసి ఉంటాయన్న ఉద్దేశంతో ముందే భారీగా కొనుగోళ్లు జరగాయి. సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబరు 1న రూ.86.23 కోట్లు.. కలిపి మూడు రోజుల్లోనే ఏకంగా రూ.697.23 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఇదంతా డిపోల నుంచి మద్యం దుకాణాలకు తరలిన సరుకు మాత్రమే. అప్పటికే దుకాణాల్లో ఉన్న స్టాకును కూడా కలిపితే.. మద్యం విక్రయాలు మరింత ఎక్కువే జరిగినట్టు అంచనా. మొత్తంగా ఈ ఏడాది సెప్టెంబరులో రూ.3,048 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది సెప్టెంబరులో జరిగిన విక్రయాలు రూ.2,839 కోట్లతో పోలిస్తే ఇది 7శాతం ఎక్కువ. అయితే పండుగ ముందు మూడు రోజుల లెక్కలనే పరిశీలిస్తే.. విక్రయాలు 50శాతానికిపైనే పెరిగినట్టు చెబుతున్నారు. రాష్ట్రంలో సెప్టెంబరులో ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ (ఐఎంఎల్) విక్రయాలు పెరగగా.. బీర్ల అమ్మకాలు తగ్గాయి. గత ఏడాది సెప్టెంబరులో ఐఎంఎల్ లిక్కర్ 28.81లక్షల కేసులు అమ్ముడవగా.. ఈసారి 29.92 లక్షల కేసులు విక్రయించారు. గతంలో బీర్లు 39.71లక్షల కేసులు అమ్ముడవగా.. ఈసారి 36.46 లక్షల కేసులకు తగ్గాయి. వరుసగా వానలతో చల్లటి వాతావరణం, బీర్ల ధరల పెరుగదల నేపథ్యంలో అమ్మకాలు తగ్గాయని భావిస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్ 2.0 జరిగితే ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదు

తాము తీసుకునే చర్యలు, పాకిస్థాన్ తన ఉనికి గురించి ఆలోచించేలా చేస్తాయని జనరల్ ద్వివేది వ్యాఖ్యానించారు. భూమిపై ఉండాలనుకుంటే పాకిస్థాన్ తక్షణమే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపాలని గట్టిగా చెప్పారు. ఈ సందర్భంగా సైనికులు ఎలాంటి పరిస్థితులకైనా సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ సత్తా ఎలాంటిదో ప్రపంచం చూసిందని వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ తెలిపారు. స్పష్టమైన లక్ష్యంతో ఆపరేషన్ సిందూర్‌ను భారత్ ప్రారంభించిదని, లక్ష్యం నెరవేరిన తర్వాత త్వరగా యుద్ధాన్ని ముగించిందని వ్యాఖ్యానించారు. యుద్ధాన్ని ఎలా ముగించాలో భారత్‌ను చూసి ప్రపంచం నేర్చుకోవాలని సూచించారు. భారత్ దాడుల్లో పాక్‌కు చెందిన ఎఫ్-16, ఎఫ్-17 యుద్ధ విమానాలు నేలకూలినట్లు తెలిపారు. సుదర్శన్ చక్ర గగనతల రక్షణ వ్యవస్థ కోసం త్రివిధ దళాలు పని చేయడం మొదలుపెట్టినట్లు తెలిపారు.

'ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోయే ఒక పాఠంలా నిలుస్తుంది. ఈ యుద్ధం స్పష్టమైన లక్ష్యంతో ప్రారంభించాం. దానిని దీర్ఘకాలం పొడిగించకుండా త్వరగా ముగించాం. ప్రస్తుతం ప్రపంచంలో ఏం జరుగుతుందో మనం చూస్తున్నాం. రెండు యుద్ధాలు (గాజా-ఇజ్రాయెల్, రష్యా- ఉక్రెయిన్) ముగింపు గురించి అసలు ఎలాంటి చర్చలు లేవు. కానీ మేం త్వరగా పాకిస్తాన్ కాల్పుల విరమణ కోసం అడిగేలా చేశాం. నిర్దేశించిన లక్ష్యాలు నెరవేరినందున ఆ శత్రుత్వాలను ముగించాలని మేం కూడా నిర్ణయించాం. ఈ విషయాన్ని ప్రపంచం మనల్ని చూసి నేర్చుకోవలసిన అంశంగా నేను భావిస్తున్నాను' అని ఏపీ సింగ్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌కు చెందిన 5 యుద్ధ విమానాలను నేలకూల్చినట్లు ఏపీ సింగ్ వెల్లడించారు. త్రివిధ దళాల సమన్వయంతో పాక్‌కు చెందిన పది ఫైటర్ జెట్ విమానాలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. వాటిలో ఎఫ్-16, ఎఫ్-17 యుద్ధ విమానాలు ఉన్నట్లు పేర్కొన్నారు. శత్రువుల స్థావరాలను గురిచూసి కొట్టడంతో పాక్‌లోని ఉగ్రస్థావరాలతో పాటు రాడార్ వ్యవస్థలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రన్‌వేలు, హ్యాంగర్‌లు, యుద్ధ విమానాలు, ధ్వంసమయ్యాయని ఏపీ సింగ్ అన్నారు. ఆపరేషన్ సమయంలో కేంద్రం సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వడంతో మన సైన్యం శత్రుదేశానికి చుక్కలు చూపించిందని పేర్కొన్నారు. దీంతో కాల్పుల విరమణపై పాక్ కాళ్ల బేరానికి వచ్చిందన్నారు. ఈ విషయంలో మరెవరి జోక్యం లేదని ఇస్లామాబాద్ కోరడంతోనే తాము కాల్పుల విరమణకు అంగీకరించామని తెలిపారు. భవిష్యత్తు భద్రతా సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొనేందుకు రక్షణ రంగంలో స్వావలంబన ముఖ్యమని ఏపీ సింగ్ స్పష్టం చేశారు. సుదర్శన్ చక్ర గగనతల రక్షణ వ్యవస్థ కోసం త్రివిధ దళాలు పని చేయడం మొదలుపెట్టినట్లు తెలిపారు. ప్రపంచంలో రెండు యుద్ధాలు కొన్నేళ్లుగా కొనసాగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. రష్యా నుంచి ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను మరిన్ని కొనుగోలు చేయనున్నారా అనే ప్రశ్నకు ఐఏఎఫ్ చీఫ్ నేరుగా సమాధానం ఇవ్వలేదు. అయితే %వా%-400 మెరుగ్గా పని చేసిందని తెలిపారు. తమ పోరాట సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి రోడ్ మ్యాప్ 2047ను భారత వాయుసేన రూపొందించిందని చెప్పారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌ను మే 7న భారత్ మొదలుపెట్టింది. పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. భారత్ దాడులకు భయపడి పాకిస్తాన్ కాళ్లబేరానికి వచ్చింది. పాకిస్తాన్ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు మే 10న ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

# అబ్బే... ఆ ప్లాన్ మాది కాదు: 'ట్రంప్ గాజా శాంతి ప్రణాళిక'పై పాకిస్థాన్ యూటర్న్

దేశంలో వెల్లువెత్తిన విమర్శలతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఈ విషయంలో రాజకీయాలకు తావులేదని స్పష్టం చేసిన దార్‌గాజా యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికపై పాకిస్థాన్ అనూహ్యంగా యూటర్న్ తీసుకుంది. కొన్ని రోజుల క్రితమే ఈ ప్రణాళికకు బహిరంగంగా మద్దతు ప్రకటించిన పాక్ ప్రభుత్వం, ఇప్పుడు మాట మార్చింది. ట్రంప్ వెల్లడించిన ప్రణాళిక.. ముస్లిం దేశాలు ప్రతిపాదించిన ముసాయిదాకు భిన్నంగా ఉందని ఆ దేశ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ శుక్రవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. జాతీయ అసెంబ్లీలో జరిగిన సమావేశంలో ఇషాక్ దార్ మాట్లాడుతూ, "అధ్యక్షుడు ట్రంప్ బహిరంగంగా ప్రకటించిన 20 అంశాల ప్రణాళిక మాది కాదని నేను స్పష్టంగా చెబుతున్నాను. మా ముసాయిదాలో మార్పులు చేశారు. దీనికి సంబంధించిన రికార్డు నా వద్ద ఉంది. ఇదే మా అంతిమ నిర్ణయం... ఇందులో రాజకీయాలకు ఏమాత్రం తావు లేదు" అని ఆయన అన్నారు. పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ పత్రిక 'డాన్' ఈ విషయాన్ని వెల్లడించింది.

ఇటీవల పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ట్రంప్ గాజా శాంతి ప్రణాళికను స్వాగతిస్తూ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. గాజాలో శాంతిని నెలకొల్పడంలో ట్రంప్ నాయకత్వాన్ని, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ పాత్రను ఆయన ప్రశంసించారు. అయితే, షెహబాజ్ ప్రకటనపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తన వైఖరిని మార్చుకున్నట్లు తెలుస్తోంది.

## హమాస్‌కు ఆదివారం వరకు గడువు ఇస్తున్నా- ఒప్పందానికి అంగీకరించకపోతే నరకం చూపిస్తా- ట్రంప్ డెడ్లీ వార్నింగ్

: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం హమాస్ గ్రూప్‌నకు డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. గాజా యుద్ధం ముగింపు కోసం తాను ప్రతిపాదించిన ఒప్పందానికి ఆదివారంలోపు అంగీకారం తెలపాని సూచించారు. లేకుంటే హమాస్‌కు నరకం చూపిస్తానని తీవ్రంగా హెచ్చరించారు. "చాలా ఏళ్లుగా మధ్యప్రాచ్యంలో క్రూరమైన, హింసాత్మక ముప్పుగా హమాస్ ఉంది. వారు అక్టోబర్ 7న ఇజ్రాయెల్ లో మారణహోమం సృష్టించారు. శిశువులు, పిల్లలు, స్త్రీలు, పురుషులు, వృద్ధులు ఇలా ఎవరినీ విడిచిపెట్టకుండా చాలా మందిని చంపారు. మరెంతో మంది జీవితాలను భరించలేనంత దుర్భరంగా మార్చారు. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఇప్పటికే 25వేలకుపైగా హమాస్ సైనికులు చనిపోయారు. మిగిలిన వారు కూడా ఇజ్రాయెల్ సైన్యం మధ్యలో చిక్కుకున్నారు. వారి జీవితాలు కూడా త్వరలో ఆరిపోయేలా ఉన్నాయి. నేను కేవలం 'గో' అని అంటే చాలు. మీ అంతం ఖాయం. మీరు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో, ఎవరెవరు ఉన్నారో మాకు తెలుసు. మీరు కచ్చితంగా వేటాడబడతారు. చంపబడతారు. అమాయక పాలస్తీనియన్లు అందరూ గాజాలోని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని నేను కోరుతున్నాను. అయితేన నేను హమాస్ కోసం ఒక చివరి అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నాను. మధ్యప్రాచ్యంలోని చాలా శక్తివంతమైన దేశాలు, ధనిక దేశాలు గాజా యుద్ధం ముగింపు కోసం నేను ప్రతిపాదించిన ఒప్పందానికి అంగీకరించాయి. కనుక హమాస్ కూడా దీనికి అంగీకరించాలి. దీని వల్ల మిగిలిన హమాస్ యోధులైనా కనీసం బతుకుతారు. ప్రతిపాదిత ఒప్పందంలోని వివరాలు ప్రపంచం మొత్తానికి తెలుసు. దీనికి అంగీకరిస్తే మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొంటుంది. హింస, రక్తపాతం ఆగుతుంది. అంతేకాదు చనిపోయినవారి మృతదేహాలతో పాటు, బందీలు అందరూ విడుదల అవుతారు. అందుకే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు హమాస్‌కు సమయం ఇస్తున్నా. ఈ గడువులోగా హమాస్ ఒప్పందానికి అంగీకరించాలి. ఒక వేళ పొరపాటున ఈ ఒప్పందం కుదరకపోతే, ఇంతకు ముందు ఎవరూ కనీవిని చూడని విధంగా, హమాస్‌కు నరకం చూపిస్తా. ధన్యవాదాలు!"

సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్, హమాస్ యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొద్ది రోజుల క్రితం కీలక నిర్ణయం తీసుకున్నారు. 20 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించారు. అందుకు ఇజ్రాయెల్ కూడా ఓకే చెప్పింది. సోమవారం వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో భేటీ అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ విషయాన్ని వెల్లడించారు. దీనిని భారత్ సహా పలు ముస్లిం దేశాలు, చాలా పాశ్చాత్య దేశాలు కూడా స్వాగతించాయి. మరి హమాస్ ఏం చేస్తుందో చూడాలి. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైనప్పటి నుంచి డొనాల్డ్ ట్రంప్ తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పలుమార్లు బహిరంగంగానే అడుగుతున్నారు. అయితే ట్రంప్ నోబెల్ కోసం పరితపించడంపై ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ సెటైర్లు కూడా వేశారు. నోబెల్ శాంతి బహుమతి కావాలంటే ముందు ఇజ్రాయెల్‌ను కట్టడి చేయాలన్నారు. గాజా యుద్ధాన్ని ఆపితేనే నోబెల్ సాధ్యమని తేల్చి చెప్పారు. మరోవైపు ఈ నెల 10న నోబెల్ శాంతి బహుమతి ప్రకటించనున్నారు. దీనితో ట్రంప్‌లో టెన్షన్ పెరిగిపోతోంది. అందుకే గాజాపై అత్యవసరంగా సంధి ప్రతిపాదనలు సిద్ధం చేయించి ఇజ్రాయెల్, అరబ్ దేశాలతో ఆమోదముద్ర వేయించారు. మరోవైపు ట్రంప్ కార్యవర్గం శాంతి బహుమతి కోసం లాబీయింగ్ వేగవంతం చేసింది. ఈలోపే ట్రంప్‌లో ఒత్తిడి పెరిగిపోతోంది. అందుకే తనకు నోబెల్ శాంతి బహుమతి దక్కకపోతే అమెరికాకే అవమానం అంటూ కొత్త రాగం అందుకొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణకు వెళ్లి రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతాను: ప్రశాంత్ కిశోర్

బీజేపీ, టీడీపీ ఇలా అన్ని పార్టీలు తిరిగి కష్టమ్మీద ముఖ్యమంత్రి అయ్యాడన్న ప్రశాంత్ కిశోర్ బీహార్ వారిని రేవంత్ రెడ్డి అవమానించారని ఆగ్రహంమోదీ, రాహుల్ గాంధీ కూడా రేవంత్ రెడ్డిని కాపాడలేరని వ్యాఖ్యరానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రానికి వెళ్లి రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతానని, అప్పుడు ఆయనను వారి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కానీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కానీ కాపాడలేరని ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, బీజేపీ, టీడీపీ ఇలా అన్ని పార్టీలు తిరిగి అతి కష్టం మీద ఒకసారి ముఖ్యమంత్రి అయ్యాడని, మరోసారి ఆయన గెలవడని జోస్యం చెప్పారు. బీహార్ ప్రజల డీఎన్ఏ తెలంగాణ ప్రజల డీఎన్ఏ కంటే తక్కువ అని రేవంత్ రెడ్డి విమర్శించారని, అలాంటి వ్యక్తి ఢిల్లీకి వచ్చి సహాయం చేయమని తనను మూడుసార్లు ఎందుకు అడిగారో చెప్పాలని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని ఓడించేందుకు తాను ఏ అవకాశాన్నీ వదిలిపెట్టనని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అహంకారంతో బీహారీలను అవమానించేలా మాట్లాడారని మండిపడ్డారు.

## ఈ నెల 9న భారత్‌కు తాలిబన్ అగ్రనేత రాక! పాక్‌కు చెక్ పెట్టేందుకేనా..?



తాలిబాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ భారత్ పర్యటన ఆఫ్ఘనిస్తాన్-భారత్ సంబంధాల్లో కీలక మలుపు. తాలిబాన్ల పాలన తర్వాత ఇది మొదటి ఉన్నత స్థాయి దౌత్య పర్యటన. %ఖచీ% తాత్కాలిక మినహాయింపుతో జరుగనున్న ఈ పర్యటనకు నెలల తరబడి సన్నాహాలు జరిగాయి.

ఈ నెల 9న భారత్‌కు తాలిబన్ అగ్రనేత రాక! పాక్‌కు చెక్ పెట్టేందుకేనా..?

తాలిబన్ ప్రభుత్వానికి చెందిన ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకి అక్టోబర్ 9న ఇండియాకు రానున్నారు. ఆగస్టు 2021లో తాలిబన్లు ఆఫ్ఘనిస్తాన్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్న తర్వాత ఆ దేశం నుంచి ఇండియాకు దౌత్య పరంగా ఇదే మొదటి ఉన్నత స్థాయి పర్యటన. అక్టోబర్ 9, 16 మధ్య ముత్తాకికి భారత్‌లో పర్యటించేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అనుమతి ఇచ్చింది. భారత దౌత్య వర్గాలు ఈ పర్యటన కోసం చాలా నెలలుగా సన్నాహాలు చేస్తున్నాయి. జనవరి నుండి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీతో సహా భారత అధికారులు దుబాయ్ వంటి తటస్థ ప్రదేశాలలో ముత్తాకి, ఇతర తాలిబాన్ నాయకులతో అనేక రౌండ్ల చర్చలు జరిపారు. మే నెలలో పాకిస్తాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ తర్వాత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ముత్తాకితో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఖండించినందుకు జైశంకర్ తాలిబాన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ముత్తాకి రాబోయే పర్యటన కాబూల్ పై సాంప్రదాయకంగా బలమైన ప్రభావాన్ని కొనసాగిస్తున్న పాకిస్తాన్ కు దౌత్యపరంగా ఎదురుదెబ్బగా పరిగణించాలి. పాకిస్తాన్ 80,000 మందికి పైగా ఆఫ్ఘన్ శరణార్థులను బహిష్కరించిన తర్వాత ఈ సంవత్సరం ప్రారంభంలో పాకిస్థాన్, తాలిబన్ల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీంతో మధ్యలో భారత్ వచ్చేందుకు స్పేస్ ఏర్పడింది. ముత్తాకి పర్యటన ఆఫ్ఘాన్ భారత్‌తో సంబంధాలను విస్తృతం చేసుకోవాలని, పాకిస్తాన్ పై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలనే ఉద్దేశ్యాన్ని సూచిస్తుందని విశ్లేషకులు అంటున్నారు. తాలిబన్లతో ప్రత్యక్ష సంబంధంతో భారత్ తన భద్రతా ప్రయోజనాలను కాపాడుకోవడం, ఉగ్రవాద బెదిరింపులను ఎదుర్కోవడం, ఈ ప్రాంతంలో చైనా, పాకిస్తాన్ ప్రభావాన్ని సమతుల్యం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఏప్రిల్ ప్రారంభంలో కాబూల్‌లో భారత అధికారులతో జరిగిన సమావేశంలో తాలిబన్లు జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారత్, ఆఫ్ఘనిస్తాన్ ఒకటిగా ఉన్నాయని ఆ ఖండన సూచించింది. అప్పటి నుండి ఆహారం, మందులు, మౌలిక సదుపాయాల సహకారంతో సహా ఆఫ్ఘనిస్తాన్‌కు మానవతా సహాయాన్ని భారత్ విస్తరించింది. సెప్టెంబరులో ఆఫ్ఘనిస్తాన్‌లో సంభవించిన వినాశకరమైన భూకంపం తరువాత భారత్ 1,000 గుడారాలు, 15 టన్నుల ఆహార సామాగ్రిని పంపింది. ఆ తర్వాత మందులు, పరిశుభ్రత కిట్లు, దుప్పట్లు, జనరేటర్లతో సహా అదనంగా 21 టన్నుల సహాయ సామగ్రిని పంపించింది. 2021లో తాలిబన్లు స్వాధీనం చేసుకున్నప్పటి నుండి భారత్ నుంచి దాదాపు 50,000 టన్నుల గోధుమలు, 330 టన్నులకు పైగా మందులు, టీకాలు, 40,000 లీటర్ల పురుగుమందులు, ఇతర నిత్యావసరాలను ఆఫ్ఘనిస్తాన్‌కు సరఫరా చేసింది.

సత్యమేవ జయతే



## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పద్మా ప్రతాప్ గౌడ్





కుత్బుల్లాపూర్,అక్టోబర్ 3, సత్యమేవ జయతే ప్రతినిధి:–బతుకమ్మ పండుగ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో,
శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ మండపం వద్ద,శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలల్లో మహిళలతో కలిసి జీడిమెట్ల డివిజన్ మాజీ కార్పొరేటర్ పద్మ ప్రతాప్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పద్మా ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ...కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలను తెలియజేశారు.
అన్ని కులాల వారు, పెద్ద, చిన్న అందరూ కలిసి జరుపుకునే పండుగ బతుకమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో,శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలంపల్లి బోనమ్మ గుడి వద్ద దసరా జాతరలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి లో గురువారం రాత్రి జరిగిన దసరా ఉత్సవాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ఆలంపల్లి అనంతపద్మనాభ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అశ్వవాహనంపై ఊరేగిన అనంత పద్మనాభ స్వామి పల్లకి ఊరేగింపులో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ కుమార్ పూజలు చేశారు.అనంతరం శమిపూజ నిర్వహించిన సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ దేవుని దయవల్ల అందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకర్షించారు.
అనంతరం బోనమ్మ గుళ్ళ వద్ద రావణ దహనం కార్యక్రమాన్ని ప్రారంభించిన సభాపతి ప్రసాద్ కుమార్ ప్రారంభం చేశారు.ఈ ఉత్సవాలలో పాల్గొన్న గడ్డం అనన్య, స్థానిక ప్రజాప్రతినిధులు వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ నాయకులు, భక్తులు, ప్రజలు. పాల్గొన్నారు

## వికారాబాద్ జిల్లాలో రోడ్లకు నిధులు మంజూరు చేయాలి. సీఎం రేవంత్ రెడ్డికి వికారాబాద్ మాజీ జెడ్పిటిసి మైపాల్ రెడ్డి వినతి...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వికారాబాద్ జిల్లాలోని రహదారులు గుంతల మాయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి పిల్లారం మైపాల్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. వెంటనే రహదారుల మరమ్మతు చేపడంతోపాటు కొత్త రహదారులు మంజూరు చేయాలని ఆయన సీఎం కు వివరించారు ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని మాజీ జడ్పిటిసి మైపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి తదితరులు సీఎం ను కలిశారు.

# కన్నారం గ్రామంలో ఘనంగా విజయదశమి వేడుకలు..







కౌడిపల్లి, అక్టోబర్ 3,సత్యమేవ జయతే ప్రతినిధి:–
మెదక్ జిల్లా,కౌడిపల్లి మండలం, కన్నారం గ్రామంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా గ్రామ ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి స్నానాలు ఆచరించి కొత్త దుస్తులు ధరించి భక్తి శ్రద్ధలతో మొదటగా తమ ఇంటి దైవమైన పెద్దలకు (పూర్వికులకు) నైవేద్యలు సమర్పించారు. అనంతరం పాలపిట్టను దర్శించి వరి కర్రలు తెచ్చి ఆలయంలో పూజలు నిర్వహించి ఇంటి గుమ్మాలకు వేలాడ కట్టారు. అనంతరం గ్రామ చావిడి వద్దకు అందరు చేరి జెండాను ఆవిష్కరించి డప్పు వాయిద్యాలతో జంబీ చెట్టువద్దకు చేరి పూజలు నిర్వహించి బంగారంగా భావించే జంబీ ఆకులను తెచ్చి అందరూ ఒకరికొకరు అందిస్తూ అలై బలై తీసుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, నాయకులు, పిల్లలు, పెద్దలు
ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన శ్రీనివాస్ రెడ్డి

## సీఎంకు దసరా శుభాకాంక్షలు..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..తాండూరు, :
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తాండూరు నియోజకవర్గ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి కలిశారు. గురువారం రాత్రి సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం కోడంగల్ కు వచ్చిన విషయం తెలుసుకున్న శ్రీనివాస్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
రేవంత్ రెడ్డిని కలిసి విజయ దశమి శుభకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి తాండూరు రాజకీయ పరిస్థితులను శ్రీనివాస్ రెడ్డిని అడిగితెలుసుకున్నారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డితో శ్రీనివాస్ రెడ్డి తాండూరు రాజకీయాలతో పాటు అభివృద్ధి గురించి చర్చించారు. ఈ పరిణామం స్థానిక రాజకీయాలపై ఆసక్తిని పెంచింది..



# దసరా.. రభస..!

**- వేదికపై అవమానిస్తారా..?**

**- ఏఎంసీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ అసహనం.**

**- చీఫ్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే సమక్షంలో గలాట..**

సత్య మేవ జయతే.... వికారాబాద్ జిల్లా...తాండూరు, :
తాండూరు పట్టణంలో జరిగిన దసరా వేడుకల్లో మళ్లీ రభస చోటు చోటు చేసుకుంది. పట్టణంలోని బోనమ్మ దేవాలయం వద్ద జరిగిన విజయదశమి వేడుకల్లో తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ అసహనం వ్యక్తం చేశారు. ప్రతి యేడాది హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. పాత తాండూరులోని బోనమ్మ దేవాలయం వద్ద వేడుకలు నిర్వహిస్తారు.ఇందులో భాగంగా ఈసారి కూడా దేవాలయం వద్ద వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలతో పాటు రాజకీయ నేతలు, కుల సంఘాల నాయకులు హాజరయ్యారు. ఇందులో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ కూడా హాజరయ్యారు. అయితే సబా వేధికలో ముందు వరుసలో కొందరు నాయకులు, రాజకీయ రాజకులకు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విఠల్ నాయక్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



వేదిక మీదకు పిలిచి ఒక ప్రాధాన్యం, ఒక గౌరవం ఇవ్వకుండా అవమానిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు

తాను గత ఐదేళ్లుగా హిందూ ఉత్సవ సమితికి రూ.51 వేల చొప్పున విరాళాలు అందిస్తున్నామని గుర్తుచేశారు. హిందు ఉత్సవ సమితికి ఎలాంటి సహకారం, తోడ్పాటు అందించని వారికి ప్రాధాన్యం ఇవ్వడం పట్ల మండిపడ్డారు. చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిల సమక్షంలో ఈ రభస జరగడం గమనార్హం. హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు జోక్యం చేసుకుని సముదాయించే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ కూడా నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇంతలో సమితి సభ్యులు విఠల్ నాయక్ కు శాలువా కప్పి సన్మానించి శాంతింప చేశారు. మరోవైపు ఇదే వేడుకలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ కు కూడా ప్రాధాన్యం, గౌరవం ఇవ్వలేదని గుసగుసలాడుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి గారికి దసరా శుభాకాంక్షలు తెలిపిన పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి....

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. దసరా పండుగ సందర్భంగా కొడంగల్ లోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన పరిగి ఎమ్మెల్యే %ు% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారిని హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.వికారాబాద్ పట్టణ %దీ=హా% పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, వికారాబాద్ పట్టణ %దీ=హా% పార్టీ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బంట్వారం మండల %దీ=హా% పార్టీ అధ్యక్షులు మల్లేశం మరియు వికారాబాద్ మండల %దీ=హా% పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన లారీ ట్రాన్స్పోర్ట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్



సత్యమేవ జయతేజహీరాబాద్/ అక్టోబర్ 03:జహీరాబాద్ పస్తాపూర్ బై పాస్ రోడ్డు లో నూతన శ్రీ బాలాజీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసు ను ప్రారంభించి మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్,మాజి సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి,ప్రభు పటేల్, హుగ్గెల్లి మాజీ ఎంపీటీసీ రాములు,నాయకులు పురుషోత్తం రెడ్డి, దత్త రెడ్డి, ఖలీం, నాయకులు ,కార్యకర్తలు తదితరులు

## దసరా పండగ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



సత్యమేవ జయతే/జహీరాబాద్/అక్టోబర్ 03:విజయదశమి ,(దసరా )పండగ ను పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు శ్రీకొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజవర్గ మండల పార్టీ అధ్యక్షులు,సొసైటీ చైర్మన్ లు డైరెక్టర్ లు ,మాజి ఆత్మ చైర్మన్లు డైరెక్టర్ లు ,మాజి మున్సిపల్ చైర్మన్ లు,మాజి కౌన్సిలర్ లు ,మాజి జెడ్పీటీసీలు, మాజి ఎంపీపీ లు ,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కమిటీ సభ్యులు ,మాజి సర్పంచ్ లు,మాజి ఉప సర్పంచ్ లు ,మాజి ఎంపీటీసీ లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు,కమిటీ సభ్యులు ,బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు , తదితరులు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అలయ్ - బలయ్ చేసుకొని ,కులమతాలకు అతీతంగా,ఇలాంటి ప్రేమ అనురాగాల మధ్య ఇటువంటి పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, నియోజవర్గ ప్రజలకు మరోసారి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.

## తాండూర్ లో విషాదం..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..తాండూరు పట్టణంలోని పాత తాండూర్ చమన్ లో విషాదంవాటర్ ఆపరేట్ మ్యాన్ హెూల్లో వ్యక్తిపడి మృతిస్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాత తాండూర్ కి చెందిన మంగలి మానయ్య 50 ప్రమాదవశాత్తు వాటర్ ఆపరేటింగ్ మ్యాన్ హెూల్ లో పడి మృతి చెందినట్టు తెలిపారు.

మద్యం సేవించి ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు స్థానికులు అనుమానిస్తున్నారు..

# కొడ్డిపల్లి మండల కేంద్రంలో చిలుముల రంగారెడ్డి ఐదవ వర్ధంతి



నర్సాపూర్, అక్టోబర్ 3, సత్యమేవ జయతే న్యూస్/ ప్రతినిధి:-ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేష్,జన్మదినం సందర్భంగా ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



ఆంజనేయులు గౌడ్

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు, బ్లాక్, మండల,గ్రామ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు

# వికారాబాద్ జిల్లాలో రసవతర రాజకీయం

## ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ ఎన్నికలపై ఫోకస్ చేయనున్న అన్ని పార్టీలు...

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది అభ్యర్థులు ఇప్పటినుంచి ప్రజలను ఆకట్టుకుంటున్నారు ప్రజలతో మమేకమై వారి బాధలను తెలుసుకుంటూ పోతున్నారు అయితే దసరా పండగ రావడంతో హైదరాబాద్ కాకుండా వేరే ప్రాంతాలకు బతుకుదెరువు కోసం కోసం పోయినవారు సొంత ఊర్లకు రావడంతో భేటీ మద్దతు కూడా కట్టుకుంటున్నారు ప్రతి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల పై చర్చ జరుగుతున్నాయి నేనంటే నేను అని పోటీలో అభ్యర్థులు ఉంటున్నారు కొంతమంది మాత్రం పబ్లిక్ ను ఆకర్షించే పనిలో పడ్డారు అయితే బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య పోటీ ఉంటాయి వికారాబాద్ జిల్లాలో యువత బిజెపి వైపు మొగ్గు చూపుతుందని సమాచారం బీజేపీ పార్టీ లో వర్గాలు కావడంతో కొంతమంది నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షునిపై రాష్ట్ర నాయకత్వానికి గతంలో ఫిర్యాదు చేశారు. బిజెపిలో మాత్రం కుమ్ములాటలు జరుగుతున్నాయి. బిజెపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఒంటరి పోరాటం చేస్తున్నారని ఇలాగైతే బిజెపి సీనియర్ లను పట్టించుకోవడంలేదని పలువురు అంటున్నారు. మరియు బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్ ప్రతిపల్లెలో తిరుగుతూ బి ఆర్ ఎస్



అభ్యర్థుల గెలుపు కోసం ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మాత్రం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఆశలు పెట్టుకున్నారు ఏది ఏమైనా వికారాబాద్ లో రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు వికారాబాద్ జిల్లా కొడంగల్ సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కావడంతో ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి..

# తరాల బంధం: 'అక్షర భిక్ష' పెట్టిన గురువుకు పూర్వ విద్యార్థుల ఘన సన్మానం



### పుష్కర కాలం సేవలకు కృతజ్ఞతగా అక్నాపూర్ పాఠశాలలో అపూర్వ గురుపూజోత్సవం

సత్యమేవ జయతే – వికారాబాద్ జిల్లా / నవాబ్ పేట్ (అక్నాపూర్): గురు శిష్య బంధానికి ప్రతీకగా నిలిచే అపురూప ఘట్టం నవాబ్ పేట్ మండలం, అక్నాపూర్ గ్రామంలో ఆవిష్కృతమైంది. 1972 నుంచి 1984 మధ్యకాలంలో గ్రామంలోని పాఠశాలలో విద్యాబోధన చేసి, ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలిచిన విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ యం. పండరీనాథ్ గారికి ఆయన పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు కలిసి శుక్రవారం నాడు అక్నాపూర్ పాఠశాలలో అత్యంత ఘన సన్మానం నిర్వహించారు.

వెలుగులు నింపిన పుష్కర కాలపు సేవలు:

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గురువు సేవలను భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. పండరీనాథ్ గారు దాదాపు పుష్కర కాలం (12 ఏళ్లు) పాటు గ్రామానికి అందించిన సేవలను ప్రశంసించారు. "ఆ రోజుల్లో మాకు ఆయన పెట్టిన అక్షర భిక్ష వల్లే ఈరోజు మాలాంటి వాళ్లం ప్రభుత్వ ఉద్యోగులుగా, విజయవంతమైన వ్యాపారవేత్తలుగా, సమాజ సేవలో గుర్తింపు పొందిన వ్యక్తులుగా ఉన్నాము. వివిధ రంగాలలో మేము ఎదగడానికి ఆయన వేసిన బాటలే ఆధారం. ఆయన కేవలం ఉపాధ్యాయుడు కాదు, మా జీవితాలలో వెలుగులు నింపిన మహానుభావుడు" అని కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు.

గజమాల, బంగారు ఉంగరంతో గౌరవం:





గురువుగారిపై తమకున్న అపారమైన అభిమానాన్ని చాటుతూ కొందరు శిష్యులు ప్రత్యేకంగా గజమాల వేసి గౌరవించారు. అనంతరం, వారంతా కలిసి శ్రీ పండరీనాథ్ గారికి నూతన వస్త్రాలు, శాలువా, పూలదండలతో సన్మానం చేయగా, కొందరు శిష్యులు ప్రేమ పూర్వకంగా బంగారు ఉంగరాన్ని బహూకరించి తమ గురుదక్షిణ సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా శిష్యులు గురువుగారి పాదాలకు ప్రణమిల్లి ఆశీస్సులు తీసుకున్నారు. ఆనాటి తరగతి గది జ్ఞాపకాలను, గురువుగారితో తమ అనుభవాలను పంచుకుంటూ వారంతా భావోద్వేగానికి లోనయ్యారు.

యువజన సంఘాల భాగస్వామ్యం:

ఈ గురుపూజోత్సవ కార్యక్రమంలో గోవిందోళ్ల నర్సింలు గౌడ్, బేగరి దేవదాస్, భానూరి నర్సిములు, గోవిందోళ్ల రమేశ్, జంగం పరమేశ, తలారి ఆశీర్వాదం, బేగరి బుచ్చయ్య, ఈదులపల్లి శ్రీనివాస్ గౌడ్ వంటి పూర్వ విద్యార్థులతో పాటు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్యంగా గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం, ఛత్రపతి శివాజీ యువజన సంఘం, కొమురం భీమ్ యువజన సంఘం, శివ సేన యువజన సంఘాల నాయకులు, సభ్యులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేశారు. ఈ సన్మానం నేటి తరానికి గురు శిష్య సంబంధాల గొప్పదనాన్ని చాటింది.

## కోట మైసమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు



సత్యమేవ జయతే – ఖమ్మం

ఖమ్మం : ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి)మండలం ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ జాతర భక్తులతో కిటకిటలాడింది. విజయదశమిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఇక్కడ ఐదు రోజులపాటు అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. లక్షలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని జాతరలో కుటుంబ సమేతంగా ఆనందంగా గడుపుతారు.

దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ జాతరలో 150మంది పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. పర్స ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతరలో పలు సౌకర్యాలు కల్పించారు. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్, వైరా, ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్, కోరం కనకయ్యలతో పాటు పలువురు ప్రముఖులు,అధికారులు తరలి వచ్చి కోట మైసమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## బ్రిడ్జి రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ రాహుల్ రాజ్



సత్యమేవ్ జయతే – మెదక్ మెదక్ : బ్రిడ్జి రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేయాలి అని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ నుండి ముక్త భూపతిపూర్ వెళ్లే తాత్కాలిక బ్రిడ్జి రోడ్డు నిర్మాణాన్ని, మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు శుక్రవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాలు వరదలు తాకిడికి గతంలో మెదక్ ముక్త భూపతిపూర్ బ్రిడ్జి భారీగా దెబ్బతిన్న దానిని తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం జరిగిందని వాటిని పరిశీలించి పనులు తొందరగా పూర్తి చేయాలని ఆదేశించామని చెప్పారు. అలాగే మహిళా శక్తి భవనం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించామని వివరించారు.

## అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఎస్ఐ



సంగారెడ్డి :సత్యమేవ జయతే – సంగారెడ్డి రూరల్ ఎస్సై పై సస్పెన్షన్ వేటు పడింది. ఓ దర్యాప్తులో అవతలి వ్యక్తి నుంచి డబ్బులు డిమాండ్ చేసిన కారణంగా జిల్లా ఎస్పీ రూలర్ ఎస్సై పై సీరియస్ అయ్యారు.

ఈ మేరకు మల్టీ జోన్–2 ఐజీపీ ఆదేశాలకు అనుగుణంగా సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రవీందర్‌ను సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఓ కేసులో ఎస్సై రవీందర్ ఒక వ్యక్తి నుంచి డబ్బులను అడిగినందుకు గాను, సంబంధిత వ్యక్తి డబ్బులు ఇవ్వలేక, మనస్థాపానికి లోనై నదిలోకి దూకి అదృశ్యమయ్యాడు. ఇందుకు సంబంధించి మిస్సింగ్ అయిన వ్యక్తి భార్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది. దీంతో వెంటనే సంగారెడ్డి డీఎస్పీ ద్వారా ప్రాథమిక విచారణ జరిపించి, ఆయన ఇచ్చిన నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులకు రూరల్ ఎస్సై పై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేసి, మల్టీ జోన్–2 ఐజీ ఆదేశాల మేరకు సంగారెడ్డి రూరల్ ఎస్సై రవీందర్ ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఏ స్థాయిలో ఉన్న వారైన శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

లాడ్జిలో అనుమానాస్పద మృతి కేసులో సెటిల్మెంట్

గత నెల 28న సంగారెడ్డి కలక్టరేట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న చంద్రాస్ లాడ్జిలో ముగ్గురు వ్యక్తులు అద్దెకు తీసుకొని అందులో ఉన్నారు. అదే రోజు లక్ష్మణ్(36) అనే వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. అయితే సంగారెడ్డిలోని చంద్రాస్ లాడ్జిని జోగిపేటకు చెందిన అల్లే లోకేష్ లీజుకు తీసుకుని నడిపిస్తున్నాడు. లాడ్జిలో మృతి చెందిన కేసులో సెటిల్మెంట్ కోసం ఎస్సై ఆ లాడ్జి నిర్వాహకుడైన లోకేష్ నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసినట్లు సమాచారం. లక్ష రూపాయలు మృతుని కుటుంబానికి నష్టపరిహారం కడతానని లోకేష్ ఒప్పుకున్నట్లు అతని భార్య ద్వారా తెలిసింది. అయితే పది లక్షలకు సెటిల్మెంట్ చేసుకోవాలని ఎస్ఐ ఒత్తిడి చేయడంతోనే చేసేది లేక లోకేష్ గత నెల 30న శివంపేట బ్రిడ్జ్ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు అతని భార్య ఆరోపిస్తున్నారు. వాగులో గల్లంతైన లోకేష్ ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. లోకేష్ భార్య ఫిర్యాదుతోనే ఎస్పీ రూరల్ ఎస్సై రవీందర్ ను సస్పెండ్ చేశారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచన.. అన్ని జిల్లాలకు అలర్ట్

హైదరాబాద్: ఉత్తర వాయువ్య దిశలో కదిలే వాయుగుండం ఇవాళ(శుక్రవారం) దక్షిణ ఒడిస్సా, ఉత్తర ఆంధ్రకోస్తా తీరాన్ని దాటింది. దీని ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై పడనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.అక్కడక్కడ తేలికపాటి ఉరుములు, మెరుపులతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం, మహబూబాబాద్, జనగామ, వరంగల్, హనుమకొండ, ములుగు, భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల, హైదరాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతాయని వెల్లడించింది.మరోవైపు ఏపీలో వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ(శుక్రవారం) ఉత్తర కోస్తాకు ఆనుకొని ఉన్న గోపాల్‌పూర్ సమీపంలో వాయుగుండం తీరం దాటినట్లు విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. క్రమంగా ఉత్తర వాయువ్య దిశగా పయనిస్తూ.. బలహీనపడుతోందని పేర్కొంది. ఈ మేరకు ప్రస్తుతం ఉత్తరకోస్తా జిల్లాల్లో.. వర్షం తగ్గుముఖం పట్టినట్లు సమాచారం.

# నేతాజీ నగర్‌లో ఘనంగా జమ్మి పూజా కార్యక్రమం

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : దసరా పండుగను పురస్కరించుకొని నేతాజీ నగర్ కాలనీలోని శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ, శివ నాగేంద్ర స్వామి ఆలయంలో శమీ పూజా కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ యావత్ భారతావనికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. శమీ పూజా కార్యక్రమానికి విచ్చేసిన కాలనీ వాసులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, విజయదశమి పండుగ సత్యం అసత్యంపై గెలుపు సాధించిన శుభదినమని పేర్కొన్నారు. పెద్దలకు జమ్మి ఆకులు అర్పించడం గౌరవ సూచకమైతే, చిన్నవారిని ఆలింగనం చేసుకోవడం ఆప్యాయతకు సంకేతమని, ఈ సంప్రదాయాలు మన సమాజ బంధాలను మరింత బలపరుస్తాయని ఆయన అన్నారు. అనంతరం కాలనీ వాసులు ఒకరికొకరు జమ్మి ఆకులు ఇచ్చిపుచ్చుకొని, ఆలింగనం చేసుకొని సోదరభావాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్‌తో పాటు కాలనీ



అధ్యక్షులు, ఉపాధ్యాయులు, మహిళా సోదరిమణులు, యువజన నాయకులు, పెద్దలు, వందలాది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# బొబ్బిలిగామలో బతుకమ్మ సంబరాలకు ఘన ఆహ్వానం

సత్యమేవ జయతే – బొబ్బిలిగామ

బొబ్బిలిగామ : బొబ్బిలిగామ గ్రామంలో అక్టోబర్ 4వ తేదీ శనివారం నాడు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్ర సంప్రదాయ సంస్కృతులను ప్రతిబింబించే ఈ వేడుకలో గ్రామ ప్రజలంతా పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. పూలతో నింపిన బతుకమ్మలను గ్రామ మహిళలు కట్టుకొని ఊరంతా ఊరేగింపుగా తీసుకువెళ్ళి సాంప్రదాయ గేయాలతో అలరించనున్నారు.

ఈ సందర్భంగా ప్రముఖ జానపద గాయకురాలు తేలు విజయ బృందం తమ ఆట పాటలతో ప్రజలను అలరించనున్నారు. తెలంగాణ జానపద కళలను ప్రోత్సహించడమే కాకుండా, కొత్త తరానికి పరిచయం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. నేటివ్ ఇండియన్స్ ఫోరం ఎన్జీఓ జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ ఆధ్వర్యంలో బొబ్బిలి బతుకమ్మ కమిటీ %డ% గ్రామ ప్రజలు కలిసి ఈ వేడుకకు ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ పండుగ అనేది మహిళా శక్తి ప్రతీక అని, ఈ వేడుకల ద్వారా గ్రామ ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు.




పల్లె వాతావరణంలో ఆట పాటలతో, సంప్రదాయ నృత్యాలతో, పూల వాసనలతో గ్రామమంతా పండగ సందడితో నిండిపోనుంది. తెలంగాణ కళలు వర్ధిల్లాలని, ఈ వేడుకలు తరతరాలకు ఆదర్శంగా నిలవాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు.

# కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం

సత్యమేవ జయతే – ఆదిలాబాద్

ఆదిలాబాద్ : కార్మికుల సంక్షేమం కోసం సింగరేణి యాజమాన్యం పెద్దపీట వేస్తుందని గోలేటి ఏరియా జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. తాండూర్ మండలం సింగరేణి ప్రాంతం మాదారంటౌన్ షిప్ మినీ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన దసరా ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేద పండితులు అవధూత శర్మ ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించగా జీఎం దంపతులు పూజలో పాల్గొన్నారు.

ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. బెల్లంపల్లి ఏరియాకు మళ్లీ మంచి రోజులు వచ్చి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. టౌన్‌షిప్‌లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్ , అడ్‌హాక్ కమిటీ



సభ్యులు ఓదేలు, రఘునాథ్ రెడ్డి, సంపత్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మల్లేష్ జీఎంకు స్వాగతం పలికారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మాదారం ఎస్సై సౌజన్య బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నారాయణపేట జిల్లా సరిహద్దులో శాశ్వత చెక్‌పోస్టుకు చర్యలు : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

సత్యమేవ జయతే – నారాయణపేట

నారాయణపేట : జిల్లా సరిహద్దు వద్ద శాశ్వత చెక్‌పోస్టుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. అక్రమ రవాణా, నిషేధిత పదార్థాలు, దొంగతనాలు, మానవ అక్రమ రవాణా వంటి కార్యకలాపాలను అరికట్టడం అత్యవసరమని పేర్కొన్నారు. చెక్ పోస్ట్ వద్ద పోలీసు బలగాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు వంటి సదుపాయాలు ఉండేలా చర్యలు చేపడతామని వెల్లడించారు. శుక్రవారం కృష్ణ బోర్డర్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు.

చెక్‌పోస్టు వద్ద నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం కృష్ణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, కేసుల రికార్డులు, జనరల్ డైరీ, తనిఖీ చేసి సిబంధికి ప్రతిరోజు రోల్ కాల్ తీసుకోవాలని, పక్కగా విధులు నిర్వర్తించాలని




ఆదేశించారు.

100 కాల్స్ పట్ల వేగవంతంగా స్పందించాలని కోరారు. పోలీసులు క్రమశిక్షణతో పని చేస్తేనే ప్రజలలో పోలీస్ శాఖపై విశ్వాసం పెరుగుతుందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద అనుమానాస్పద వాహనాలు వ్యక్తులపై నిఘా ఉంచి అక్రమ వ్యాపారాలు అక్రమ రవాణా,ఈ తనిఖీల్లో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై ఎస్ఎం నవీద్, పోలీసు సిబంది ఉన్నారు.

## కామారెడ్డిలో కత్తిపోట్ల కలకలం..
## ఐదుగురికి గాయాలు..




కామారెడ్డి: జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి కత్తిపోట్ల కలకలం రేపాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన శాస్త్రి దుర్గామాత దాండియా వద్ద రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో ఉన్న యువకులు ఒకరిపై ఒకరు పరస్పరం కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో ఐదుగురు యువకులకు చేతులు, పొట్ట, వీపు భాగలలో గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు సమచారం అందించారు.సమాచారం అందుకన్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని రెండు గ్రూపులను చెదరగొట్టారు. అనంతరం గాయపడిన యువకులను చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిని రాహుల్, మణిరాజు, మణికంఠ, కిరణ్, బాలాజీలుగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీంతో స్థానికులు.. భయాందోళనకు గురయ్యారు..

## : పీఎం కిసాన్ రైతులకు బిగ్ అలర్ట్.. 21వ విడత విడుదల తేదీ ఇదిగో.. ఈ రైతులకు మాత్రం రూ. 2వేలు పడవు.. ఎందుకంటే..

పీఎం కిసాన్ రైతులకు బిగ్ అప్‌డేట్.. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 21వ విడత అతి త్వరలో విడుదల కానుంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా లబ్ధిదారు రైతులు 21వ విడత కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.లక్షలాది మంది రైతులకు ఇంకా 21వ విడత అందలేదు. కొన్ని రాష్ట్రాల్లోని రైతులు ముందుగానే 21వ విడత వాయిదాను అందుకున్నారు. వరదలతో ప్రభావితమైన రైతులు రూ. 2వేలు వాయిదా అందుకున్నారు.ఇప్పటివరకు, ఉత్తరాఖండ్, హిమాచల్, పంజాబ్ 3 రాష్ట్రాలలోని 2.7 మిలియన్ల మంది ( రైతుల అకౌంట్లలో రూ. 2వేలు పడ్డాయి. గత నెలలో వరదలు ఈ రాష్ట్రాలను తీవ్రంగా దెబ్బతీశాయి. దాంతో రైతులకు భారీగా నష్టం వాటిల్లింది.వరద బాధిత రైతులకు సాయం చేసేందుకు ముందుగానే పీఎం కిసాన్ డబ్బులను విడుదల చేయాలని నిర్ణయించింది. ఇప్పుడు మిగిలిన కోట్లాది మంది రైతులు తమ వాయిదా కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు మిగిలిన రైతులందరూ రూ. 2వేలు ఎప్పుడు పడతాయా? అని ఎదురుచూస్తున్నారు.

మిగిలిన రైతులకు రూ. 2వేలు పడేది ఎప్పుడంటే? :

ప్రధానమంత్రి కిసాన్ పథకం 21వ విడతను ప్రభుత్వం ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అయితే, దీపావళికి ముందు రైతుల ఖాతాలకు డబ్బు బదిలీ చేసే అవకాశం ఉందని మీడియా నివేదికలు సూచిస్తున్నాయి. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన యొక్క 21వ విడత అక్టోబర్ 17 నాటికి విడుదల కావచ్చు. అయితే, కొంతమంది రైతులకు ఈ వాయిదా డబ్బులు అందకపోవచ్చు. దానికి అనేక కారణాలు ఉండవచ్చు.

ఈ పథకం కోసం ఇంకా ఇ-కేవైసీ పూర్తి చేయని రైతులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవలసి రావచ్చు. ఎందుకంటే.. పీఎం కిసాన్ డబ్బులు పడాలంటే ఇ-కేవైసీ చాలా కీలకం. మీరు బ్యాంకుకు వెళ్లాల్సిన పనిలేకుండా ఆన్‌లైన్‌లోనే ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయవచ్చు.

మీ బ్యాంక్ ఖాతాను ఆధార్‌తో లింక్ చేయడం కూడా చాలా ముఖ్యం. లేదంటే మీ డబ్బు నిలిచిపోయే అవకాశం ఉంది. మీ బ్యాంకుకు వెళ్లి ఈ కేవైసీ పనిని పూర్తి చేయవచ్చు. ఇ-కేవైసీ కోసం మీ ఆధార్ కార్డు, ఫోటోకాపీ, విద్యుత్ బిల్లు, వాటర్ బిల్లు, టెలిఫోన్ బిల్లు మొదలైన అడ్రస్ ప్రూఫ్ డాక్యుమెంట్లు, బ్యాంక్ పాస్‌బుక్ ఫోటోకాపీ మొదలైనవి అవసరం. మీరు ఈ పీఎం కిసాన్ పథకానికి దరఖాస్తు చేస్తున్నప్పుడు లేదా కేవైసీ సమయంలో తప్పుడు డాక్యుమెంట్లను సమర్పిస్తే కూడా అందాల్సిన వాయిదాలు నిలిచిపోవచ్చు.

ఈ రైతులకు 21వ విడత పొందలేరు :

మీరు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన తదుపరి విడత నుంచి ప్రయోజనం పొందాలనుకుంటే.. కొన్ని ముఖ్యమైన విషయాలను గుర్తుంచుకోవాలి. ఇందుకోసం రైతులు ముందుగా వారి ఇ-కేవైసీని పూర్తి చేయాలి. ఏ కారణం చేతనైనా కేవైసీ పూర్తి కాకపోతే ఆయా రైతులకు వాయిదా అందదు. అదనంగా, ల్యాండ్ వెరిఫికేషన్ పూర్తి చేయడంలో వైఫల్యం కారణంగా రైతుల వాయిదా చెల్లింపులు ఆలస్యం కావచ్చు.

ఈ పనిని పూర్తి చేయడం చాలా ముఖ్యం. ఈ విడత అందని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీని ఇబ్బంది లేకుండా సులభంగా పూర్తి చేయవచ్చు. రైతులు పబ్లిక్ కన్వీనియన్స్ సెంటర్‌ను సందర్శించడం ద్వారా ఈ రెండు పనులను సులభంగా పూర్తి చేయవచ్చు. మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే ఉంటుంది. రైతులు తమ ఖాతాలకు వాయిదా క్రెడిట్ అయిందో లేదో కూడా సులభంగా చెక్ చేయవచ్చు.

పీఎం కిసాన్ లబ్ధిదారుని స్టేటస్ చెక్ చేయండి :

పీఎం కిసాన్ అధికారిక (%జూఎఎఱయఖఅ.స్త్రశీజ.ఱఅ%) వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయండి.

'%దీవఅవటఱఎఱఖుతీఎ శ్ఛీబం%'పై క్లిక్ చేయండి.

ఆధార్, అకౌంట్ లేదా మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయండి.

'%+వ్ ఇఱఖ%' బటన్ ట్యాప్ చేయండి.

స్క్రీన్‌పై మీ వాయిదా స్టేటస్ చెక్ చేయండి.

రైతులు వాయిదాల ఎలా చెక్ చేయాలంటే? :

పీఎం కిసాన్ యోజన కింద వాయిదాను చెక్ చేసేందుకు అధికారిక వెబ్‌సైట్‌ను విజిట్ చేయాలి.

మీరు హోమ్ పేజీలోని '%ఖీఱతీఎవతీం జశీతీఅవతీ%' సెక్షన్‌లో మీ స్టేటస్ చెక్ చేయాలి.

మీరు ఇక్కడి ఆప్షన్ దగ్గర %జశ్రీఱఎఱ% చేయవచ్చు.

ఆ తర్వాత ఆధార్ నంబర్ ద్వారా సెర్చ్ చేయాలి.

ఆపై ఆప్షన్‌ను ఎంచుకుని మీ ఆధార్ నంబర్‌ను ఎంటర్ చేయండి.

మీరు మొబైల్ %ూ% స్వీకరించి ధృవీకరించాలి.

మీ రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఎంటర్ చేయడం ద్వారా మీ పేమెంట్ స్టేటస్ చెక్ చేయవచ్చు.

## హెచ్-1బీ వీసాలపై టీసీఎస్‌కు చిక్కులు..
## వివరణ కోరిన అమెరికా సెనెటర్లు

దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) చేపట్టిన ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ ఇప్పుడు అమెరికాలో తీవ్ర దుమారానికి కారణమైంది. సంస్థ అనుసరిస్తున్న నియామక, తొలగింపు విధానాలపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఇద్దరు అమెరికన్ సెనెటర్లు కంపెనీ సీఈవో కె.కృత్తివాసన్‌కు నేరుగా లేఖ రాయడం సంచలనం సృష్టిస్తోంది.వివరాల్లోకి వెళితే.. టీసీఎస్ ఇటీవలే అమెరికాలోని జాక్సన్‌విల్లే కార్యాలయంలో సుమారు 60 మంది ఉద్యోగులను తొలగించింది. ఇదే సమయంలో, 2025 సంవత్సరానికి గాను 5,505 హెచ్-1బీ వీసాలకు కంపెనీ అనుమతి పొందడాన్ని సెనెట్ జ్యుడిషియరీ కమిటీ చైర్మన్ చార్లెస్ గ్రాస్‌లే, సభ్యుడు రిచర్డ్ దర్బిన్ తీవ్రంగా తప్పుపట్టారు. సెప్టెంబర్ 24న సీఈవోకు రాసిన లేఖలో, "ఒకవైపు అమెరికన్లను ఉద్యోగాల నుంచి తొలగిస్తూ, మరోవైపు వేలాదిగా హెచ్-1బీ వీసాల కోసం దరఖాస్తు చేసుకోవడం ఏమిటి?" అని వారు నిలదీశారు. తమ దేశంలో అర్హులైన ఉద్యోగులను టీసీఎస్ గుర్తించలేకపోతోందనడాన్ని నమ్మలేకపోతున్నామని వారు వ్యాఖ్యానించారు.వయసు పైబడిన అమెరికన్ ఉద్యోగులను ఉద్దేశపూర్వకంగా తొలగించి, వారి స్థానంలో దక్షిణాసియా దేశాల నుంచి హెచ్-1బీ వీసాలపై తక్కువ జీతాలకు ఉద్యోగులను నియమించుకుంటున్నారనే ఆరోపణలు టీసీఎస్‌పై చాలాకాలంగా ఉన్నాయి. దీనిపై అమెరికాకు చెందిన 'ఈక్వల్ ఎంప్లాయ్‌మెంట్ ఆపర్చునిటీ కమిషన్' ఇప్పటికే దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో, అమెరికన్ల స్థానంలో హెచ్-1బీ వీసాదారులను నియమిస్తున్నారా? వారి జీతభత్యాల్లో ఏమైనా తేడాలు ఉన్నాయా? వంటి కీలక ప్రశ్నలకు అక్టోబర్ 10వ తేదీలోగా పూర్తి వివరాలతో సమాధానం ఇవ్వాలని సెనెటర్లు టీసీఎస్‌ను ఆదేశించారు.మరోవైపు, టీసీఎస్ ప్రపంచవ్యాప్తంగా 'సిబ్బంది పునర్వ్యవస్థీకరణ' పేరుతో నైపుణ్యాలు పెంచుకోని ఉద్యోగులను తొలగిస్తోంది.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి సీపీఐ(ఎం) సిద్ధం : బండ శ్రీశైలం

సత్యమేవ జయతే - మునుగోడు

మునుగోడు : మునుగోడు నియోజకవర్గంలోని ఎంపీటీసీ, సర్పంచ్ అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు సీపీఐ(ఎం) సిద్ధంగా ఉందని ఆ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం తెలిపారు. శుక్రవారం మునుగోడు మండలంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేద ప్రజలకు ఎక్కడ సమస్య వచ్చినా ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా, ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించే సీపీఎం పోటీ చేసే స్థానాల్లో గెలిపించేందుకు పేద ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో ఎర్ర జెండాకున్న పోరాట చరిత్ర, ప్రజలలో చెదరని ముద్రగా నిలిచి ఉంటుందన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతమైన ప్రజలన్నారు. డబ్బు, మద్యంతో ప్రలోభ పెట్టి బరిలో నిలిచే నాయకులను ఓడించి, పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేసే సీపీఎం నాయకులను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు పోరాటం చేసే ఎర్రజెండాను గెలిపించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేశం, మాజీ ఎంపీటీసీలు చాపల మారయ్య, టి.గోపాల్ రెడ్డి, మునుగోడు, మర్రిగూడ, చండూరు మండల కార్యదర్శిలు సాగర్ల మల్లేష్, ఏర్పుల యాదయ్య, జేరిపోతుల ధనంజయ గౌడ్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి, శ్రీను పాల్గొన్నారు.

# అలర్ట్.. ప్రాణాలు తీస్తున్న దగ్గు మందు.. చిన్నారులకు వేయొద్దంటూ కేంద్రం కీలక ప్రకటన..

అలర్ట్.. ప్రాణాలు తీస్తున్న దగ్గు మందు.. చిన్నారులకు వేయొద్దంటూ కేంద్రం కీలక ప్రకటన..

పేరెంట్స్..మీ పిల్లలకు దగ్గు మందు ఇస్తున్నారా? అయితే భద్రం బీకేర్‌ఫుల్. ఏ దగ్గుమందులో ఏముందో ఎవరికీ తెలియదు. కాఫ్ సిరప్పే అనుకుని లైట్‌గా తీసుకుంటే, ప్రాణాలే పోయే ప్రమాదం ఉంది. తమ పిల్లలకు దగ్గు తగ్గేందుకు, తల్లిదండ్రులు కాఫ్ సిరప్ ఇస్తే.. వాళ్ల ప్రాణాలే పోయిన ఘటనలు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో జరిగాయి. సో.. దగ్గుమందు విషయంలో ఆచితూచి అడుగు వేయాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది.

%దగ్గు మందు ప్రాణాలు తీస్తోంది.. ఒక్కరు కాదు ఇద్దరు కాదు.. ఏకంగా 12 మంది చిన్నారులు మరణించడం సంచలనంగా మారింది. మధ్యప్రదేశ్‌లోని చింద్వారా, రాజస్థాన్‌లోని భరత్‌పూర్, సికార్‌లలో ఇప్పటివరకు 12 మంది పిల్లలు మూత్రపిండాల వైఫల్యంతో మరణించారు. ఈ మరణాలకు కారణం దగ్గు సిరప్ అని చెబుతున్నారు. ఈ పిల్లల మరణాలు దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచాయి. ఇంతలో, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పిల్లలకు దగ్గు మందు గురించి ఒక సలహా జారీ చేసింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలకు ఒక ముఖ్యమైన సలహా జారీ చేసింది. పిల్లలకు దగ్గు మందును చాలా జాగ్రత్తగా, పరిమిత పరిమాణంలో ఇవ్వాలని పేర్కొంది. దగ్గు %-% జలుబు ఉన్న చాలా మంది పిల్లలకు స్వయంగా తగ్గుందని.. మందులు అవసరం లేదని పేర్కొంది.. 2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు దగ్గు %-% జలుబు మందు ఇవ్వకూడదని పేర్కొంది.

ఈ మందులు సాధారణంగా 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఇవ్వబడవని పేర్కొంది. 5 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు క్లినికల్ పరీక్ష తర్వాత వైద్యుడు అవసరమని భావిస్తేనే మందులు ఇవ్వాలి. ఇది తక్కువ మోతాదులో, తక్కువ సమయం పాటు %-% అనవసరమైన మందులతో కలిపి చేయాలి. తగినంత హైడ్రేషన్, విశ్రాంతి, సహాయక సంరక్షణ వంటి గృహ, ఔషధేతర చర్యలకు పిల్లల సంరక్షణలో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రిత్వ శాఖ సిఫార్సు చేస్తుంది.సురక్షితమైన మందులను మాత్రమే పిల్లలకు ఇవ్వండి..




అన్ని ఆసుపత్రులు, ఫార్మసీలు, ఆరోగ్య కేంద్రాలు పిల్లలకు మంచి తయారీ పద్ధతులు (%+వీూ%) కింద తయారు చేయబడిన సురక్షితమైన మందులను మాత్రమే కొనుగోలు చేసి అందించేలా చూసుకోవాలని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ సలహాను ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (%ూఎజ%లు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (%జఎజ%లు), జిల్లా ఆసుపత్రులు, వైద్య కళాశాలలకు వ్యాప్తి చేయాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ రాష్ట్ర, జిల్లా ఆరోగ్య అధికారులను కోరింది.

ఆలస్యంగా వెలుగులోకి..

రాజస్థాన్‌లో గత రెండు వారాల్లో చోటు చేసుకున్న ఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. సికార్ జిల్లాకు చెందిన 5 ఏళ్ల నితీశ్ దగ్గుతో బాధపడుతుండగా, సెప్టెంబరు 28న చిరానాలోని ప్రభుత్వాస్పత్రికి తల్లిదండ్రులు తీసుకెళ్లారు. అక్కడి వైద్యుడు అతడికి సిరప్‌ను ఇచ్చారు. రాత్రి అది తాగి పడుకున్న నితీశ్ ఉదయం లేవలేదు. దీంతో కంగారు పడిన తల్లిదండ్రులు అతడిని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు.ఇక మధ్యప్రదేశ్‌లోని ఛింద్వాడా జిల్లాలో కలుషిత దగ్గు మందుల కారణంగా కేవలం పదిహేను రోజుల వ్యవధిలో ఏకంగా తొమ్మిది మంది చిన్నారులు కిడ్నీలు విఫలమై మరణించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. గతంలోనూ భారతీయ ఫార్మా కంపెనీలు తయారు చేసిన దగ్గు సిరప్‌ల వల్ల గాంబియా, ఉజ్బెకిస్థాన్‌లలో చిన్నారులు మరణించిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పుడు ప్రభుత్వ ఆరోగ్య పథకాల కింద సరఫరా చేసే అన్ని మందులకు కఠినమైన ల్యాబ్ టెస్టులు తప్పనిసరి చేశారు. చిన్నారుల వరుస మరణాల నేపథ్యంలో%ఔ% ఔషధ నాణ్యత నియంత్రణ విధానాలను పునస్సమీక్షించాలని కేంద్రం ఆదేశించింది.మధ్యప్రదేశ్‌లో పిల్లల మృతికి కారణమైనా కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ కంపెనీలో డ్రగ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేశారు. తమిళనాడులోని కాంచీపురం దగ్గర ఉన్న ఈ కంపెనీలో అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. పూర్తి స్థాయి నివేదిక వచ్చాకే చిన్నారుల మృతికి కారణాలు తెలుస్తాయంటున్నారు మధ్యప్రదేశ్ డిప్యూటీ సీఎం రాజేంద్ర శుక్లా.చిన్నారుల మరణానికి కారణమైన కాఫ్ సిరప్‌లు ఎందుకు డెడ్లీగా మారాయి. నిపుణులు ఎలాంటి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారో చూడండి..

# భారత్‌లో అత్యంత ఎత్తైన రైల్వే స్టేషన్

మీరు వివిధ రకాల రైల్వే స్టేషన్ల గురించి విని ఉంటారు. లేదా చూసి ఉంటారు. కానీ భారతదేశంలోని 150 సంవత్సరాల పురాతనమైన ఎత్తైన రైల్వే స్టేషన్ ఒకటి ఉందని మీకు తెలుసా... అది ఎప్పుడు ఎక్కడ నిర్మించారో మీకు తెలుసా.? అది ఎందుకు అంత ప్రత్యేకమైనదో తెలిస్తే మీరు మరింత ఆశ్చర్యపోతారు. ఎందుకంటే..ఇది మామూలు రైల్వే స్టేషన్ మాత్రమే కాదు.. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందింది. పూర్తి డిటెల్స్ ఇక్కడ చూద్దాం..

%ఘుమ్ రైల్వే స్టేషన్ భారతదేశంలోనే అత్యంత ఎత్తైన రైల్వే స్టేషన్‌గా ప్రసిద్ధి చెందింది. ఇది పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో సముద్ర మట్టానికి 7,407 అడుగుల ఎత్తులో ఉంది. 1881లో నిర్మించిన ఈ స్టేషన్ డార్జిలింగ్ హిమాలయన్ రైల్వేలో భాగమై, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందింది. ఘుమ్ రైల్వే స్టేషన్ కేవలం రైలు ప్రయాణానికి కేంద్రం మాత్రమే కాదు, భారత రైల్వే వారసత్వానికి, పర్యాటక అనుభవానికి ఒక సజీవ చిహ్నంగా నిలిచింది.

భారతదేశంలోనే అత్యంత ఎత్తైన రైల్వే స్టేషన్ అయిన ఘుమ్, డార్జిలింగ్‌లో 2,258 మీటర్ల ఎత్తులో ఉంది. నేటికీ, ఈ స్టేషన్ దాని అందంతో అందరినీ ఆకర్షిస్తుంది. ఘుమ్ చేరుకోవడం ద్వారా తూర్పు హిమాలయాల అద్భుతమైన దృశ్యాలను చూడొచ్చు. శీతాకాలంలో మంచుతో కప్పబడిన కాంచన్‌జంగా శిఖరాలు ఇక్కడి నుండి కనిపిస్తాయి. ఆ దృశ్యాలు పర్యాటకుల్ని మరింత మంత్రముగ్ధులను చేస్తాయి.ఈ స్టేషన్ ప్రత్యేకత ఇక్కడి రైలు ప్రయాణం.. ఇది పొగమంచు కొండలు, తేయాకు తోటలు, వంకరలుగల ఇరుకైన పట్టాల గుండా వెళుతుంది. ఈ ప్రయాణం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుంది. ఇది ప్రతి ప్రయాణీకుడి హృదయాల్లో నిలిచిపోయేదిగా ఉంటుంది. ఈ స్టేషన్ ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. బొమ్మ రైలులో పర్వతాల గుండా ప్రయాణించడం ఒక అద్భుత కథలోకి అడుగు పెట్టడం లాంటిది. రైలు తేయాకు తోటల గుండా వెళుతుంది. చల్లని గాలి, చుట్టూ ఉన్న పచ్చదనం ప్రతి ఒక్కరినీ కలల భూమికి




తీసుకెళుతుంది. ఈ స్టేషన్ ప్రయాణికులకు మాత్రమే కాకుండా, చరిత్ర, ప్రకృతి ప్రేమికులకు కూడా ప్రత్యేకమైనది.

ఈ రైల్వే లైన్ 1881 లో నిర్మించబడినప్పుడు, అది ఆ సమయంలో ఇంజనీరింగ్ అద్భుతం. నేటికీ ఘూమ్ స్టేషన్, డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే వాటి పూర్వ వైభవాన్ని నిలుపుకున్నాయి. ఈ రైలు ప్రయాణం మిమ్మల్ని పర్వతాల ఒడిలోకి తీసుకెళుతుంది. అక్కడ ప్రతి మలుపులోనూ కొత్త దృశ్యం ఎదురుచూస్తుంది. ఇక్కడి సందర్శకులు ప్రకృతి అందాలను చూడటమే కాకుండా, ఈ రైల్వే లైన్ బ్రిటిష్ వారి కోసం నిర్మించబడిన యుగాన్ని కూడా అనుభవిస్తారు.

ఘూమ్ స్టేషన్ ఎత్తు, దాని చారిత్రక ప్రాముఖ్యత దీనిని భారతదేశంలోని అత్యంత ప్రత్యేకమైన రైల్వే స్టేషన్లలో ఒకటిగా చేస్తాయి. మీరు సాహసికులు, ప్రకృతి ఔత్సాహికులు అయితే, ఘూమ్ టాయ్ ట్రైన్‌లో ప్రయాణించడం ఒక చిరస్మరణీయ అనుభవంగా ఉంటుంది. ఈ స్టేషన్ కేవలం ఒక ప్రదేశం కాదు, భారతదేశ గొప్ప వారసత్వానికి, పర్వతాల అందానికి చిహ్నం. కాబట్టి, మీరు ఈ సారి డార్జిలింగ్‌ను సందర్శించినప్పుడు, ఘూమ్ స్టేషన్, దాని బొమ్మ రైలును చూడటం మర్చిపోవద్దు. ఈ ప్రయాణం మీ హృదయాన్ని తాకడమే కాకుండా మిమ్మల్నీ ప్రకృతి, చరిత్రకు దగ్గరగా తీసుకువెళ్తుంది.

# పాతాళ గుహ

**ఆబాలగోపాలాన్నీ అలరించిన కాశీమజిలీ కథలను.. 1930వ దశకంలో మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. మణిసిద్ధుడనే యతి కాలినడకన కాశీయాత్ర చేస్తూ.. తన వద్దనున్న మణి సహాయంతో, దారిమధ్యలో అనేక దేశాల విశేషాలు తెలుసుకుని.. గోపాలకుడితో చెప్పిన కథలే ఈ కాశీమజిలీలు. 12 సంపుటాలుగా వచ్చిన ఈ కథల్లో.. ప్రస్తుతం మీరు చదవబోతున్నది 10వ భాగంలోని కథ.కన్యాకుబ్జాన్ని తాళధ్వజుడు అనే రాజు పాలిస్తున్నాడు. అతనికి అనేకమంది కుమారులు ఉన్నారు. వారిలో పెద్దవాడి పేరు వీరవర్మ. రెండోవాడు సుధన్వుడు. పదహారేళ్ల వయసువాడైన వీరవర్మ.. ఒకనాడు తమ్ముడితో కలిసి తండ్రిని చూడటానికి వచ్చాడు.**

"తండ్రీ! నేనిప్పుడు ధనుర్వేదమంతా చదివాను. దాని ఫలం ఎలా ఉంటుందో తెలుసుకోవడానికి దిగ్విజయ యాత్ర చేయాలని అభిలాష కలిగింది. అందుకు మీ అనుమతి కోరుతున్నాను" అని అడిగాడు.

కుమారుని కోరిక విని, వారి తల్లి తల్లడిల్లింది.

"కుమారా! యువరాజుగా పట్టభద్రుడివై ఇంటి వద్దనే సుఖంగా ఉండకుండా.. ఇలా అందరితోనూ కయ్యానికి కాలుదువ్వడం ఎందుకు? దిగ్విజయ యాత్ర అంటే మాటలా!? మహాశూరులతో పోరు చేయాల్సి వస్తుంది. శత్రువులకు జాలి ఉండదు. అయినా జయాపజయాలు దైవాయత్తాలు! బాబూ! యుద్ధానికి పోవద్దు" అని నచ్చజెప్పబోయింది. కానీ, తాళధ్వజుడు కానీ, వీరవర్మ కానీ ఆమె మాటలను అంగీకరించలేదు.

"రేపటి రోజున రాజు కాదగినవాడు ముందుగానే తన వీరపరాక్రమాలను లోకానికి తేటతెల్లం చేయడం అవసరం. దిగ్విజయ యాత్ర తప్పకుండా చేయాల్సిందే! నీకు ఆరునెలలు సమయం ఇస్తున్నాను. నీతో కూడా నీ పెద్ద తమ్ముడైన సుధన్వుడిని తీసుకుని వెళ్లు. చతురంగ బలాలతో తరలి వెళ్లండి. తూర్పుదిక్కున నీ కీర్తిపతాకను ఎగురవేసి రా.. జయోస్తు!" అన్నాడు రాజు.

వీరవర్మ, సుధన్వుడు తల్లిదండ్రులకు నమస్కరించి బయల్దేరారు. తూర్పుదిక్కున ఉన్న అంగ వంగ కళింగ రాజ్యాలలో చొరబడి.. ఆయా పాలకులను శరణాగతులను చేసుకున్నారు. తమ సార్వభౌమత్వాన్ని వారిచేత అంగీకరింప చేశారు. తండ్రి విధించిన గడువు సమీపిస్తుండటంతో ఇద్దరూ ఇంటిముఖం పట్టారు.

సేనలతో కలిసి వస్తూ ఒక అరణ్యం మధ్యలో విడిది చేశారు. అది ఒక రుషిగారి తపోవనం. ఆ సంగతి తెలియని సేనావాహిని.. అది మామూలు అరణ్యమే అనుకుని, చెట్లకొమ్మలను విరిచేస్తూ.. పూలు %--% పళ్లను రాల్చేస్తూ.. అంతా చిందరవందర చేసేశారు.

అంతలో అక్కడికి ఒక మునికుమారుడు వచ్చి, వారిపై ఆగ్రహావేశాలు ప్రదర్శించ సాగాడు.

వీరవర్మ అతనికి నమస్కారం చేసి.. "స్వామీ! ఇది మీ తపోవనమని తెలియక ఇక్కడ విడిది చేశాం. మీరు శాపానుగ్రహ సమర్థులు. మమ్మల్ని క్షమించండి" అని వేడుకున్నాడు.

అప్పుడు శాంతించిన మునికుమారుడు.. "మా గురువుగారు ఇక్కడికి దగ్గరలోనే ఉన్నారు. మీరు ఆ మహాత్ముని వద్దకు వచ్చి, తప్పు ఒప్పుకొని వెళ్లండి. లేకపోతే ముప్పు రాగలదు" అన్నాడు.

ఆ మాటలకు అంగీకరించిన వీరవర్మ.. వినీత వేషాన్ని ధరించి ఒంటరిగా, గురువు వద్దకు వెళ్లాడు. రుద్రాక్షమాలలు ధరించి, భస్మ లేపనుడైన ముని పాదాలకు సాష్టాంగం చేసి.. "మహాత్మా! నేను తాళధ్వజుని కుమారుణ్ని. నా పేరు వీరవర్మ. మా సేన తెలియక మీ తపోవనాన్ని చిందరవందర చేసింది. మీరు ప్రసన్నులై, మా తప్పు మన్నించాలని కోరుతున్నాను" అన్నాడు.

"నువ్వు తాళధ్వజుని కుమారునివా?! మీరెవరో తెలియక మా శిష్యుడు మిమ్మల్ని అదిలించినట్లు ఉన్నాడు. పోనివ్వు. ఇదీ మంచిదే! ఈపూట మా ఆతిథ్యం స్వీకరించి, రేపు వెళ్లవచ్చు" అన్నాడు ఆ ముని. దాంతో వీరవర్మ మనసు తేలికపడింది.

"రాకుమారా! అదే నా తపోవన శైలం. ఎన్నెన్నో అద్భుతాలకు నిలయం. ఆ కొండమీదనున్న గుహలో నిలిచి చూస్తే ఇంద్రాది దిక్పాలకుల నగరాలు కనిపిస్తాయి. ఇంకా ఆ కొండపైన అనేక వినోదాలు ఉన్నాయి. నా శిష్యుడు నీకవన్నీ చూపిస్తాడు. వెళ్లి చూసి రా.. ఈలోగా భోజనాదికాలు సిద్ధం చేయిస్తాను" అని చెప్పాడు ముని.

వీరవర్మకు మనసులో ఇష్టం లేకపోయినా, కాదంటే మునిగారికి ఎక్కడ కోపం వస్తుందో అని ఒప్పుకొన్నాడు. తన తమ్ముణ్ని, సేనలను అక్కడే విడిది చేయమని చెప్పి.. శిష్యుడితో కలిసి కొండపైకి మెట్ల మార్గంలో వెళ్లాడు. శిష్యుడు ఆ పర్వతం మీద అనేక వింతచెట్లను, పూలను చూపిస్తూ ఒక గుహ వద్దకు తీసుకువెళ్లాడు. దానిముందు ఒక గోపురం ఉంది. పెద్దపెద్ద కవాటాలు మూసి ఉన్నాయి.

"ఏమిటిది స్వామీ! ఏదైనా సౌధద్వారమా.. గుహాముఖమా? దీనిలో ఎవరైనా ఉన్నారా?" అని అడిగాడు వీరవర్మ.

అందుకు మునికుమారుడు.. "మా గురువుగారు చెప్పిన గుహ ఇదే! దీనిలోకి వెళ్తే దిక్పాలకుల నగరాలు కనిపిస్తాయి. రాకుమారా! ఈ తలుపులు బలశాలులు కానీ తీయలేరు. కొంచెం సాయంపట్టు" అన్నాడు.

వీరవర్మ అతణ్ని తప్పుకోమని చెప్పి, ఒక్కతోపుతో తలుపులు తెరిచాడు. లోపల విశాలంగా ఉంది. గోడలు చిత్ర విచిత్రమైన ప్రతిమలతో నింపి ఉన్నాయి.

"స్వామీ! ఈ బొమ్మలే దిక్పాలకులా?!" అని ప్రశ్నించాడు వీరవర్మ.

"కాదు రాజపుత్రా! అదుగో.. ఆ బల్లమీద నిలబడి చూస్తే ఆ విశేషాలన్నీ కనిపిస్తాయి. దానినెక్కి చూడు" అని చెప్పాడు మునికుమారుడు.

వీరవర్మ ఒక్క ఉదుటున బల్లపైకి ఎక్కాడు. అంతలో పక్కనే అమర్చిన మీట ఒకటి గుబేలుమని సడలింది.

ఆ బల్ల భూగర్భంలోకి జారిపోసాగింది. అదో పెద్ద సొరంగం. గుండ్రంగా, నునుపుగా.. పట్టుకోవడానికి ఏ ఆధారం లేకుండా ఉంది. కన్ను పొడుచుకున్నా ఏమీ కనిపించని చీకటి.

అంతూదరీ ఏమీ లేని అగాధంలో పడిపోతున్నాడతను. గట్టిగా అరిచినా ప్రయోజనం ఏమీ కనిపించలేదు. తల తిరుగుతున్నది. ఏమీ ఆలోచించ లేకపోతున్నాడు. కొంతసేపటికి స్పృహతప్పింది.ఆ బల్ల అలా ఎంతసేపు అగాధంలోకి జారిపోయిందో తెలియదు. చివరికి అతడున్న రాతిబల్ల రెండుగా విడిపోయింది. వీరవర్మ ఒక ఇసుక పరుపుమీద పడ్డాడు. అక్కడొక రాక్షసుడు ఉన్నాడు. ప్రాణం కడబట్టి ఉన్న వీరవర్మ నెత్తిమీద ఒక గదతో మోదబోయాడు. అంతలో లంబోదరి అనే రాక్షసి వచ్చింది.

"ఆగు.. ఆగరా కుంభా! ఆ మానవుణ్ని చంపవద్దు" అని వారించింది.

"దేవీ! ఈ కళేబరంలో ఇంకా ప్రాణం ఉంది. వీణ్ని పూర్తిగా చంపి రాజుగారి వంటశాలకు తీసుకుపోవాలి కదా!" అని ప్రశ్నించాడు కుంభుడు.

దానికి లంబోదరి.. "కుంభా! మన సేనాని నరాంతకుల వారి ఇల్లాలిప్పుడు చూలాలిగా ఉన్నది. ఆమెకు పాపం తాజా నరమాంసం తినాలని కోరికగా ఉందట. ఎల్లుండే ఆవిడగారి సీమంతం. ఆనాటికి ఎలాగైనా తాజా మాంసం సంపాదించమని నరాంతకుల వారు నన్ను ఆదేశించారు. వీణ్ని అక్కడికి పంపిద్దాం. కానీ, ఇప్పుడే చంపితే ఎల్లుండికి శవం కుళ్లిపోతుంది. అందువల్ల వీణ్ని ఇలాగే తీసుకుపోయి వారికి అప్పగించు. నీకు మంచి బహుమానం దొరుకుతుంది. రాజుగారు కనుక అడిగితే, ఇవాళ ఏ కళేబరమూ శిలాయంత్రం నుంచి పడలేదని చెప్పుకో!" అని బోధించింది.



కుంభుడు సరేనంటూ వీరవర్మను ఒక తట్టలో వేసుకుని, నెత్తిన పెట్టుకుని బయల్దేరాడు.

ఆ రాజ్యాన్ని పాలించే రాక్షసరాజు పేరు వజ్రకంఠుడు. అతని కూతురు పద్మసేన. ఆమె తన చెలికత్తె అయిన ద్విజటతో కలిసి, ఉద్యానంలో విహరించి ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో.. దైవవశాత్తూ వీరవర్మను తట్టలో పెట్టుకుని వెళ్తున్న కుంభుడు కనిపించాడు. రాజకుమారిని చూడటంతోనే కుంభుడు పక్కకు తొలగిపోవడానికి ప్రయత్నించాడు. అతని వాలకం కనిపెట్టిన రాజపుత్రిక.. అనుమానంతో దగ్గరికి పిలిచింది.

"ఎవరు నువ్వు? ఆ గంపలో ఏముంది? నీ ముఖం చూస్తుంటే ఏదో దాస్తున్నావని తెలుస్తున్నది. నిజం చెప్పు" అని నిలదీసింది పద్మసేన.

వాడు గజగజా వణుకుతూ.. "తల్లీ! నేను మీ దాసుణ్ని. శిలాయంత్రాన్ని కాపాడే లంబోదరికి అనుచరుణ్ని. ఆమె చెప్పిన పనినే నెరవేరుస్తున్నాను" అని చెప్పాడు."ఆ తట్టలో ఏముందో చూపించు!?" అని అడిగింది పద్మసేన.

ఆ రాక్షసుడు గంప కిందపెట్టాడు. పైమూత తీశాడు.

మేలిమి బంగారు వర్ణంలో మెరిసిపోతున్న వీరవర్మను చూసి పద్మసేన కన్నులు విప్పారాయి. అతని అవయవ సౌష్టవం అచ్చెరువు కలిగించింది.

"అయ్యయ్యో! ఇతనింకా ప్రాణంతోనే ఉన్నట్లున్నాడు. వీణ్ని ఇలా నొక్కిపెట్టావేమిరా?! బయటికి తీయి" అని ఆజ్ఞాపించింది.

కుంభుడు అతణ్ని తట్టలోనుంచి బయటికి తీశాడు. రాకుమార్తె అశ్వశకటంలో పడుకోబెట్టాడు."ఓరీ! రాజుగారు తినాల్సిన మాంసాన్ని నువ్వు వేరేచోటికి తరలించబోయావు. ఇదెంత పెద్ద అపరాధమో తెలుసా?! మా రాకుమారి మంచిది కాబట్టి నీకు ఆపద గడిచింది. ఈ విషయం ఎక్కడా చెప్పకు" అని కుంభుణ్ని బెదిరిస్తూ శకటాన్ని ముందుకు పోనిచ్చింది పరిచారిక ద్విజట.

ఇద్దరూ కలిసి వీరవర్మను అంతఃపురంలోకి చేర్చారు. అతని ఒంటికి చమురు పట్టించి.. సందులు కదిలించారు. వేడినీళ్లతో కడిగారు. మెత్తని శయ్యపైకి చేర్చి.. గోరువెచ్చని పాలను కొద్దికొద్దిగా పట్టించారు.అలా ఎన్నిరోజులు సేవలు చేశారో తెలియదు. చివరికి అతనికి స్పృహ వచ్చింది.తన పక్కనే ఉన్న పద్మసేనను చూసి.. "నేనెక్కడున్నాను.. సుకుమారీ! నువ్వెవరు? ఇది స్వర్గమా!? నీవు అప్సరవా!?" అని ప్రశ్నించాడు.అందుకు పద్మసేన నవ్వి..

"ఆర్యా! ముందుగా మీరెవరో తెలియచేయండి. తరువాత మా గురించి చెబుతాను" అన్నది."నేను భూలోకవాసిని. తాళధ్వజుని కుమారుణ్ని. నన్ను వీరవర్మ అంటారు. దిగ్విజయ యాత్రనుంచి తిరిగి వస్తూ ఒక మునీశ్వరుని శాసనం ప్రకారం చిత్రకూటమెక్కి, భూగర్భంలోకి జారిపోయాను. నాకు అంతవరకే జ్ఞాపకం ఉంది. తరువాత ఏం జరిగిందో తెలియదు. అతను నిజమైన మహర్షే అయితే.. ఇది దిక్పాలకుల నగరాల్లో ఒకటి కావాలి. నువ్వు దేవకన్యవు కావాలి" అని పలికాడు వీరవర్మ.

"రాజపుత్రా! నువ్వు మోసపోయావు. ఇది ఊర్ధ్వలోకం కాదు. సప్త పాతాళ లోకాలలో మొదటిదైన అతల లోకం. దీని పాలకుడైన వజ్రకంఠుడు మా తండ్రి. ఆయన భూలోకంలో ఒక బోనువంటి యంత్రాన్ని ఏర్పాటుచేశాడు. అక్కణ్నుంచి ఇక్కడివరకు ఒక సొరంగాన్ని తవ్వించాడు. దానికి అలంబసుడనే రాక్షసుణ్ని కాపలాగా నియమించాడు. వాడు మునివేషం ధరించి, అక్కడికి వచ్చే మనుషులను ఆ యంత్రంలో ఎక్కించి, సొరంగంలో తోస్తాడు. అందులో పడినవారు సగం ప్రాణం కోల్పోయి, ఈలోకాన్ని చేరుకుంటారు. అలా పడ్డ మానవులను మావాళ్లు వండుకు తింటారు" అని వివరంగా చెప్పింది పద్మసేన.ఆ మాటలు నమ్మశక్యంగా అనిపించలేదు వీరవర్మకు.

"నువ్వు రాక్షస స్త్రీవా?! ఇంత సుకుమారంగా ఉన్నావు. పైగా నామీద దయచూపించి, బతికించావు ఎందుకు?!" అని ప్రశ్నించాడు.

"నా తండ్రి రాక్షసుడే కానీ, మా తల్లి అప్సరజాతికి చెందినది. నాకు రాక్షసజాతి అంటే సుతరామూ ఇష్టం లేదు. మావాళ్లు నాకు స్వయంవరం చాటించారు. రేపో మాపో పెళ్లికొడుకులు నాకోసం రానున్నారు. కానీ నేను మిమ్మల్ని చూడగానే వరించాను" అని చెప్పి తలవంచుకుంది పద్మసేన.

కొద్దిసేపటివరకు వీరవర్మ ఏమీ మాట్లాడ లేకపోయాడు. కొద్దిసేపటి తరువాత మంచం మీదనుంచి లేచి కూర్చున్నాడు.

"సుందరీ! నేనిక్కడికి వచ్చి సుమారు ఎన్ని రోజులై ఉంటుంది?" అని ప్రశ్నించాడు.

"మీ కాలమానానికి మా కాలమానానికి సుమారుగా పక్షం రోజుల తేడా ఉంటుంది. మా కాలమానం ప్రకారం రెండురోజుల కిందటే మిమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చాను" అని చెప్పింది పద్మసేన.

"అలా అయితే ఆ బిలంలో పడి ఎన్నిరోజులు కిందికి జారానో కదా!".. స్వగతంగానే పైకి అనుకున్నాడు వీరవర్మ.

సరిగ్గా అదే సమయానికి.. వీరవర్మ సోదరుడైన సుధన్వుడు శిలాయంత్రంపై జారి, ఇసుక పరుపుమీద పడ్డాడు. వెంటనే జాగరూకుడైన కుంభాసురుడు రాతిగదతో సిద్ధమయ్యాడు. ఇది వరకు లాగానే లంబోదరి వాణ్ని వారించింది. "ఒరేయ్! వాడు ప్రాణాలతో ఉన్నాడో లేదో చూడు" అన్నది.

# తీకు తీర లేవరా..

పంద్రాగస్టుకు వర్షం అడ్డొచ్చేది కనుక.. మా బళ్లో జనవరి 26 వేడుకలు గొప్పగా చేసేవారు. తరువాతి రోజుల్లో స్కూల్ డేనూ బాగా జరిపేవారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పాటల పోటీలు.. వారంరోజుల ముందునుంచీ జరిగేవి. ఆటల పోటీలు కూడా అంతే! రెండు వారాల ముందునుంచే హడావుడి మొదలయ్యేది.మాబడిలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో.. మెయిన్ బిల్డింగ్ సరిపోయేది కాదు. ఊరివాళ్ల సహకారంతో నిర్మించిన ఓ పొడవాటి గుడిసెలో ఎనిమిదో తరగతి రెండు సెక్షన్లూ జరిగేవి. బయటి ప్రపంచం కనిపించేది గనుక మాకూ ఆ గుడిసే అద్భుతంగా ఉండేది. ఓ పొడవైన గుడిసెలో ఇండోర్ పోటీలు జరిగేవి. పోటీలు అయ్యేటప్పుడు మాకు మధ్యాహ్నం క్లాసులు ఉండేవి కావు. లంచ్ అవగానే.. ఆటలు మొదలు పెట్టేవారు. పోటీల విషయానికొస్తే ఒక్క పాటల్లో తప్ప.. నేను అన్నిట్లో పేరు ఇచ్చేదాన్ని. ఇలా అనేకంటే.. ముందు మా టీచర్లే నాపేరు రాసేవారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో నాకే ఫస్ట్ ప్రైజ్ వచ్చేది. పోటీలున్న రోజుల్లో క్లాసులు పెద్దగా జరిగేవి కావు గనుక, లంచ్ అవర్లో ఇంటికి వచ్చి మరికొంత సేపు బిందాస్‌గా గడిపేవాళ్లం.

ఓసారి ఇలాగే ఇంటికి వచ్చాం. అక్క తొమ్మిది, నేను ఎనిమిదో తరగతిలో ఉన్నాం. అక్క స్నేహితులందరూ ఇంటికొచ్చారు. అమ్మ పెట్టిన కిచిడీ తిని.. ఇంటి వెనుక పెరట్లోకి దౌడు తీశాం. నేను నా సహజ లక్షణం ప్రకారం జామచెట్టు ఎక్కాను. ఆ చెట్టు ఏడాది పొడవునా విరగకాసేది. అక్క ఫ్రెండ్స్ అందరికీ పండ్లు తెంపి కిందికి విసిరేశాను. అందరూ కబుర్లు చెప్పుకొంటూ దూరంగా ఉండగా.. ఒక్క రోజారాణి అనే పక్కూరి అమ్మాయి మాత్రం ఆ చెట్టు కిందినుంచి కదల్లేదు. "రమా! నువ్వు చెట్టు దిగేదాన్క ఇక్కడ్నే ఉంట తియ్యి" అని నన్ను సంతోషపెడదామని చూసింది. నేనేం ఉబ్బిపోలేదు. "ఏంగాదు తియ్యి. నేను ఈ చెట్టు రోజుకు పదిసార్లు ఎక్కుత, దిగుత. కావాల్నంటే నువ్వు కూడా పో అక్కా!" అన్నాను. అక్క ఫ్రెండ్స్‌ను మనం కూడా 'అక్కా!' అనుట ధర్మమే కదా! ఆమె వదల్లేదు. అవీ ఇవీ మాట్లాడి చివరికి "రమా ఇవ్వాళ ఉపన్యాస పోటీల ఏం మాట్లాడుతవోయ్!" అని అడిగింది. అలాంటి విషయాల్లో నా సోయిలో నేనుండను. అడిగింది కదా.. అని నేను ప్రిపేర్ అయిన మ్యాటర్ అంతా నోటికి చెప్పేశాను. ఆ తరువాత చూడమని నా నోట్‌బుక్ కూడా ఆమెకు ఇచ్చాను. "అబ్బ! మంచిగ ప్రిపేర్ అయినవు గదబ్బా! నీకే ఒస్తది ఫస్ట్‌ప్రైజ్!" అని నన్ను మెచ్చుకున్నది. ఆ తర్వాత స్కూల్‌కి వెళ్లాం. మధ్యాహ్నం ఒంటిగంటకు వక్తృత్వ పోటీ మొదలైంది. అంశం..

'స్వాతంత్ర్యోద్యమంలో నా అభిమాన దేశ నాయకుడు'



అనుకుంటా. ముందు పదో తరగతి వాళ్లు, తరువాత తొమ్మిదో తరగతి వాళ్లు, ఆ తరువాత మా వంతు.. అంటే ఎనిమిదో తరగతి. కొందరు కాగానే.. 'రోజారాణి, నైన్త్ ఏ' అని పిలిచారు. వెంటనే మన సోదరి నడుచుకుంటూ వెళ్లి, మొత్తం నా పాయింట్స్ అన్నీ.. వరుసక్రమం కూడా మార్చకుండా చెప్పేసింది. గాంధీ మహాత్ముడు.. దక్షిణాఫ్రికాలో రైలు పెట్టెలోనుంచి బయటికి వెళ్లగొట్టబడటం, స్వదేశానికి రావడం, సహాయ నిరాకరణోద్యమం, దండి మార్చ్, రౌండ్ టేబుల్ సమావేశాలు, సత్యాగ్రహం, సబర్మతి ఆశ్రమం, అహింసే ఆయుధం.. ఇలా చెబుతూ పోతుంటే నేను తెల్లబోయి, ఆశ్చర్యపోయి, దిగ్భ్రాంతి చెంది.. ఎన్ని పర్యాయ పదాలున్నాయో అవన్నీ పొంది.. విభ్రమతో చూస్తూ ఉండిపోయాను. ఈ లోగా మనకూ కొద్దిమంది ద్రోణాచార్యులు ఉంటారు కదా! ఆ ముందు రోజు క్లాస్‌లో నేను చెప్పిందంతా ఆమె మాట్లాడుతుంటే.. 'అరె! రమ స్పీచ్ ఈమె మాట్లాడుతున్నదేంది?!' అనుకున్నారట. గాంధీ గురించి నేను చెబుదామనుకున్నవి ఇంకేమీ మిగల్లేదు. ఇంక నా బొంద.. నేనేం చెబుతాను? చెప్పినా ఆమె చెప్పిన తరువాత అవే చెబితే నాది కాపీ అవుతుంది. నాకు ఒకటే టెన్షన్! నేనేం చెప్పినా మా టీచర్లు.. 'ఇదేనా నువ్వు నేర్చుకున్నది?' అంటారేమోనని. అంత ఇదిలోనూ నాకు రోజారాణి తెలివికీ, జ్ఞాపకశక్తికీ ముచ్చటేసింది.నాకు ఒక్క ఇరవై నిమిషాలే టైం మిగిలింది. ఒక్క వేలు చూపించి బయటికి వచ్చి.. మాదే కాక పై తరగతులవాళ్ల ఉపవాచకాలు (నాన్ డిటైల్డ్ బుక్స్) కూడా తెచ్చుకుని 'ఝాన్సీ లక్ష్మీబాయి' గురించి కొంత సమాచారం సంపాదించాను. నా జన్మనామం ఝాన్సీ మరి! నా పేరు పిలవడానికి కొద్దిగా ముందు వచ్చి కూర్చున్నాను. నా పేరు పిలవగానే వెళ్లి ఝాన్సీ రాణి గురించి మాట్లాడాను. ఆమె పేరు మనూ తంబే అనీ, యుద్ధవిద్యలు నేర్చుకోవడం, భర్త చనిపోవడం, కొడుకును వీపుపై కట్టుకుని యుద్ధానికి వెళ్లడం.. ఇలా అప్పటికప్పుడు నేర్చుకున్నవన్నీ మాట్లాడేశాను. మొత్తానికి ఏదో 'కలిపి కొట్టరా కావేటి రంగా!' అన్నట్టయింది నా పని. చివరికి నాకు సెకండ్ ప్రైజ్ వచ్చింది. ఆ తరువాత మా అభిమాన గురువు వరదారెడ్డి సార్ నిజనిర్ధారణ జరిపి, విషయమంతా తెలుసుకున్నారు. ఆ అమ్మాయిని పిలిచి మందలించారు. పాపం.. ఆమెకు ప్రైజ్ కూడా రాలేదు. నన్ను పిలిచి.. "ఎందుకురా! అడిగినోళ్లకు, అడుగనోళ్లకుఅందరికీ చెప్పుడు? ఇప్పుడు జూడు, ఆ పిల్ల జెయ్యంగ నీకు ఫస్ట్ ప్రైజ్ రాకుండ బాయె! ఇంకొకసారి జెప్పినవంటే చూడు!" అని కోప్పడ్డారు. నేను ఏమాత్రం పశ్చాత్తాపం చెందకుండా.. "మనకు తెల్సింది నలుగురికి చెప్పాల్నని మీరే చెప్పిన్రు గద సార్!" అన్నాను. "నీ ఖర్మ!" అని తల కొట్టుకున్నాడు ఆయన. మా అక్క రోజారాణికి క్లాస్ పీకిందట. 'ఎహె! నేను రమను ఉత్తగనే అడిగిన! నేను కూడ శాన రాసుకొని నేర్చుకున్న!' అన్నదట. "ఎందుకు చెల్లే! నువ్వు నన్ను పిలిస్తె అప్పుడే దాన్ని మాతోపాటు దూరంగ తీసుకొని పోదును!" అని అక్క నన్ను కూడా తగురీతిలో మందలించింది. నేను అలాంటప్పుడు.. 'స్పీచ్ ఈజ్ సిల్వర్, సైలెన్స్ ఈజ్ గోల్డ్!' సూక్తిని పాటిస్తూ, వీలైనంత అమాయకంగా మొహం పెట్టి మాట్లాడకుండా ఉంటాను.

# దెబ్బకు దెబ్బ



మొగులుమీది పల్లెల ముప్పై ఇండ్లు ఉంటయి. అన్ని ఇండ్లకు ఒక్కటే కిరాణ దుకునం ఉంది. ఆయినె ఆడింది ఆట.. పాడింది పాట.. శెప్పింది ధర.. ఇచ్చిందే మాలు! ఆయినెను మాట అనడానికి లేదు. అట్లని సామాను కొనకుంట ఉండలేరు. ఆని ఇకమతులు.. జోకుట్ల గోల్‌మాల్ అన్ని దెలిశినా.. ఒక్కటే దుకునమాయె! ఊరోల్లంత గప్‌చిప్‌గ ఉందురు. కాదంటె ఉప్పుకారం గొనాల్నన్నా అడివిలకెల్లి ఆరేడు కోసులు నడిశి పోవాలె. ఆ ఊల్లెనే రాయబోసు అనే ఒక ముసలాయినె గూడ ఉంటుండె. ఆయినెకు జెరంత కండ్లు మస్కమస్క గనిపిత్తయి గని.. సర్వం దెల్శినోడు. సర్వం జూశినోడు. రెండు మూడు బర్లున్నయి.

పాలు, పెరుగు అమ్ముకుంట ఆల్ల కుటుంబం బతుకుతాంది. దీలె పండుక్కు పోలెలు జేసుకుందామని కొత్త కోడలు పిల్ల అడిగితే.. బెల్లం దెద్దామని దుకునంకు వోయిండు రాయబోసు. రాయబోసుకు కండ్లు జరంత మస్కగ కనిపిత్తయని దుకునపాయినెకు దెలుసు. కిలో బెల్లం ఇయ్యిమంట రాయబోసు అడుగంగనే.. కండ్లు కనవడయని ముప్పావు కిలో బెల్లం జోకి, కిలో అంట ఇచ్చిండు. రాయబోసు వోతుంటే.. "తాతా! పండుక్కు ఇంట్ల నెయ్యడుగుతాండ్లు! ఓ కిలో అంత నెయ్యి వంపు" అంట జెప్పిండు. "అట్లనే!" అంట రాయబోసు ఇంటికి వోయి.. నెయ్యి జోక్కోని దెచ్చిచ్చిండు. నెయ్యి గిన్నెను కాంటకేశిన దుకునపాయినె.. "అగో! గిది ముప్పావు కిలోనే ఉంది" అనంగనే, "మా ఇంట్ల బాట్లుగీట్లు ఉంటయా బిడ్డా! నువ్విచ్చిన బెల్లానికే మా కోడలు ఎత్తుగట్టి నెయ్యిచ్చింది. బెల్లం కిలంతుంటె నెయ్యి గూడ కిలంతనే ఉంటది" అంట జెప్పిండు. తేలు గుట్టిన దొంగోలె.. నోరు మూస్కోని రాయబోసుకు పైసలిచ్చిడు దుకునపాయినె.

# పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం.!

ఆరు నుండి ఎనిమిది వారాల వయసుగల నారును పొలములో నాతవలెను. ఆగష్టు, సెప్టెంబరు మాసము బీడీ పొగాకు, సెప్టెంబరు, అక్టోబరు మాసములు నాటు పొగాకు నాట్లు వేయుటకు అనువైనవి. బీడీ పొగాకు మొక్కలకు 75ఐ75 సెం.మీ దూరము, నాటు పొగాకుకు 70ఐ70 సెం.మీ దూరము ఇవ్వవలెను.అరోగ్యవంతమైన నారు మొక్కలు పొగాకు పంట అధిక దిగుబడికి, నాణ్యతకు ప్రధమ సోపానము. కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ గత 6 దశాబ్దాలుగా ఆరోగ్యవంతమైన నారు మడులను పెంచడానికి, నాణ్యత గల పొగాకును పండించడానికి కృషి చేస్తూ, మేలైన యాజమాన్య పద్ధతులను కనుగొని, వ్యవసాయంలో ఖర్చుతగ్గించడానికి అనువైన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించింది.

ప్రధాన పొలంలో మొక్కల స్థానాన్ని నిలువుగా, అడ్డంగా నడిపి గుర్తిస్తారు. పరస్పరం ఖండించుకునే బిందువుల వద్ద నారు మొక్కలు జాగ్రత్తగా నాటుతారు. నాటి సమయంలో తగినంత తేమ ఉండేట్లు చూస్తే వారు మొక్కలు స్థిరపడతాయి. వానలు లేకపోతే నాటి స్థలాలకు నారు మొక్కలు నాటే ముందు కుండతో నీరు పోస్తారు.

**ఎరువుల యాజమాన్యం:**

ఒక హెక్టారు బీడీ పొగాకుకు 110 కిలోల నత్రజని, 70 కిలోల పాస్పరసు 50 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులను, నాటు పొగాకుకు 40 కిలోల నత్రజని, 50 కిలోల పాస్పరము, 50 కిలోల భాస్వరాన్నిచ్చే రసాయనక ఎరువులు వాడాలి. నత్రజని ఎరువును రెండు సమభాగాలుగా చేసి నాటడానికి ముందు, నాటిన 25-30 రోజుల లోపల వేసుకోవాలి. భాస్వరము, పొటాష్ ఎరువులను ఒక మోతాదులో వేయాలి. పొటాష్ ఎరువును సల్ఫేట్ ఆఫ్ పొటాష్ రూపంలో ఇవ్వాలి. ఎరువులను మొక్కలను నాటుటకు ఒక వారము రోజులు ముందుగా మొక్కలు నాటు దాళ్ళలో, నాగటి చాళ్ళు తీసి వేయాలి.

సేద్యం మూడు పళ్ళ గొర్రుతో గాని, గుంటకతో గాని చేయవలెను. నేలలో వున్న తేమను బట్టి పైరు పెరుగుదలను బట్టి చేనులో వున్న కలుపును బట్టి ఎడసేద్యము చేసుకొనవలెను.మొగ్గ ప్రారంభమయ్యే దశలో బీడి పొగాకులో 14 నుండి 16 ఆకులు, నాటు పొగాకులో 16 నుండి 18 ఆకులు వుంచి కొమ్మ త్రుంచవలెన్. కొమ్మ తుంచిన నాలుగైదు రోజులలో పిలకలు వచ్చుట ఆరంభమగును. అందువలన ప్రతి ఐదు, ఆరు రోజులకు ఒకసారి చేతితోగాని లేక రసాయనిక మందులతో గాని పిలకలను తీసివేయవలెను. పెండిమిథాలిన్ 1.5% లేదా డెకెనాల్ 7% లేదా రాయల్డన్ 4% లేదా నీమ్ ఆయిల్ ఎమల్షన్ 35% వాడి పిలకలు రాకుండా నివారించుకోవచ్చును. నత్రజని అమ్మోనియం ఫాస్పేట్ రూపములోను భాస్వరమును, సింగిల్ సూపర్ ఫాస్పేట్, డై అమ్మోనియం ఫాస్ఫేటు రూపములోను మరియు పొటాషియంను సల్ఫేటు ఆఫ్ పొటాష్ రూపములో వేయాలి. నికోటియానా టబాకమ్ వంగడాలను దేశీ రకాలు అంటారు. వాటికి పొడవైన మొక్కలు, పొడవైన, వెడల్పైన ఆకులు. సాధారణంగా పింక్ పువ్వులు ఉంటాయి.టబాకమ్లో ప్రత్యేక వంగడాలు సిగరెట్, బీడి, హుక్కా నమలటం, నశ్యం పొగాకుకు దొరుకుతాయి. పొగాకు కింద వున్న మొత్తం విస్తీర్ణంలో 25% ఎఫ్.సి.వి.కింద 31% బీడి, 26% నమిలేది, హుక్కా 7.5% నాటు, 10.5% చుట్ట, చెర్రూట్లు లంక, ఐ పొగాకులు సాగు చేయబడుతున్నాయి. పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం.!

**సాగుచేసే వంగడాలు:**

ఆంధ్రప్రదేశ్లో ప్రధానంగా సిగరెట్ పొగాకు, నాటు పొగాకు, బర్లీ పొగాకు, బీడి పొగాకు సాగు చేస్తారు.

**సిగరెట్ రకాలు:**ముఖ్యమైన సాగుచేసే వంగడాలు: ఎఫ్.సి.వి. పొగాకు, కేంద్రపోగాకు పరిశోధన సంస్థ (సి.టి.ఆర్.ఐ) స్పెషల్, కనకప్రభ, ధనబాయి, డెలెస్ట్, వర్జీనియాగోల్డ్, వైట్ గోల్డ్, 16/103 నాటు పొగాకు రకాలు: తోక ఆకు యన్ -1, కర్ర విత్తనం యన్-2, నీటివిత్తనం, కందుకూరు పెద్ద, సురకత్తి, జవలన్, ఏనుగుదేవి, సంఘుమెడ విత్తనం, గొర్రెగొమ్ము, డి.జి. - 3, యన్.జి-3, డి.ఆర్ 1. బర్లీ పొగాకు రకాలు: అతి సామాన్యంగా పెంచే వంగడాలు: 1. బర్లీ-21, 2. కెప్టై-8 3. కెప్టై-16,4, హెచ్.డి.బి.ఆర్.జి.

తలలు నరకటం, పిలకలు తీసివేయటం: (ట్రాపింగ్, డిసక్కరింగ్)

తల నరకడం (టాపింగ్) చర్యలో పుష్పగుచ్ఛం బయటకు వచ్చే ముందుగాని, వచ్చిన తరువాత గానీ కొనమొగ్గను తీసివేయడం జరుగుతుంది. తలనరికిన తర్వాత గ్రీవపు మొగ్గలు క్రియాశీలమై పిలక అనే ప్రకాండాలను ఉత్పత్తి చేస్తాయి. పిలకలు తీసివేయటాన్ని "డీ సక్కరింగ్" అంటారు. తల నరకటం పిలకలు తీసివేయటం. లక్ష్యం, మొక్క పోషకాలను పుష్పాలకు విత్తనాలకు పోకుండా ఆకులకు మళ్ళించటమే. ఫలితంగా ఆకు పరిమాణం పెరుగుతుంది. పొగాకు దిగుబడి, నాణ్యత పెరుగుతాయి.

మొదటి పువ్వు తెరుచుకున్నప్పుడు మామూలు టాపింగ్ క్రింద తక్కువ టాపింగ్తో పోలిస్తే అదే సమయంలో చేస్తారు. కానీ అదే సమయంలో మరో



2 ఆకులు ఎక్కువ తీస్తారు. టాపింగ్ లేనిదానితో పోలిస్తే గరిష్ట క్యూరింగ్ చేసిన ఆకు దిగుబడి లభిస్తుంది. అయితే తేలిక నేలల్లో పెంచిన ఎఫ్.సి.వి.పొగాకును మాత్రమే టాపింగ్ చేస్తారు. కానీ ఇదే పొగాకు భారీ నేలల్లో లేదా ఎరువు వేసిన నేలల్లో టాపింగ్ చేయరు. పిలకలు పట్టుకోవడానికి వీలుగా ఉండే పరిమాణం చేరుతుండగా సాధారణంగా 2,3 సార్లు పిలకలను చేతితో తీసిస్తారు. పిలకలు తొలగించిన వెంటనే ఆకు, కాండం కలిసి చోట ఒక చుక్క కొబ్బరి నూనె వేసి పిలకలను అదుపులో ఉండవచ్చు. ఈ నూనె గ్రీవపు మొగ్గల అభివృద్ధిని నిరోధిస్తుంది. అయితే ఆకులపై పడినచో ఆకు నాణ్యత దెబ్బతింటుంది. అందువలన సి.టి./ఆర్. ఐ వాళ్ళు 'సక్కరవుట్ 3.5% మొక్కకు 10 మిల్లీలీటర్లు చొప్పున పైనుండి 5-6 ఆకుల మొదళ్ళలో వేయుట ద్వారా లేక వేప నూనె ఎమల్షన్ రసాయనం వాడుట ద్వారా పిలకలను నిరోధించవచ్చును.

పంట బాగా పెరిగితే టాపింగ్ ఆలస్యంగా చేయడం మంచిది. ఉత్తరం వైపు తేలిక నేలల్లో సాగుచేసి పొగాకులో బడ్ టాపింగ్ 24 ఆకులు ఉంచి, తరువాత దక్షిణ వైపు తేలిక నేలలు, సాంప్రదాయ నల్లనేలల్లో లేత ఆకుపచ్చ రకాలను మొదటి పుష్పం విచ్చుకునే దశలో, నీటి ఆధారిత / వర్షాధార నాటు పొగాకులో 14-16. ఆకులు ఉంచి, లంక పొగాకులో 12-14 ఆకులు ఉంచి మిగిలినవి తీసేస్తారు. బర్లీ పొగాకులో గోదావరి జిల్లా, గుంటూరు, తెలంగాణాలో వరుసగా 21-24 ఆకుల స్థాయి వద్ద, 14-16 ఆకుల స్థాయివద్ద, 24-26 ఆకుల వద్ద చేస్తారు.

# యంత్రాలతో చెరకు కోత ఎంతో మేలు.!



యంత్రాలతో చెరకు నరికించటానికి అనువుగా నాట్లు వేయడం చాలా ముఖ్యం. గతంలోలాగా చెరకు నరికే కూలీలు లభ్యం కావటం లేదు. రైతుకు ఏడాది పాటు చెరకు పెంచడం ఇబ్బందిగా ఉండటం లేదు కానీ, పండించిన చెరకును నరికించి, ఫ్యాక్టరీకి తరలించటం కష్టంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో టన్నుకు రూ. 600 లు చెల్లించినా కూలీలు లభించని సందర్భాలు నెలకొన్నాయి. చివరికి పండించిన చెరకును తగలబెట్టి నరికించి, ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. కూలీల కొరత చెరకు పెంచటానికి అదనపు ఖర్చుకు రైతు వెనకాడటం లేదు కాని, నరి కించి ఫ్యాక్టరీకి తరలించడానికి అనేక అవస్థలు పడాల్సివస్తుంది. దీంతో చెర కుసాగు పట్ల విముఖత కలుగుతోంది. కొందరు రైతులు చెరకు సాగుకు స్వస్తి పలుకుతున్నారు. అందుకు కారణం చెరకు నరికి, ఫ్యాక్టరీలకు తరలించే కూలీలు లభ్యం కాకపోవటమే. ఫలితంగా చెరుకుసాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గి, చెరకు ఉత్పత్తి తగ్గిపోతుంది. క్రషింగ్కు అవసరమైన చెరకు లభ్యంకాక నిర్ణీత వ్యవధి వరకు ఫ్యాక్టరీలు కూడా క్రషింగ్ చేయడంలేదు. కొన్ని ఫ్యాక్ట రీలు పూర్తిగా మూతపడుతున్నాయి.

చెరకు సాగువల్ల లాభపడేది రైతు ఒక్కడే కాదు. క్రషింగ్ జరిపిన ఫ్యాక్టరీ, ప్రభుత్వాలు కూడా లాభపడతాయి. అలాంటి చెరకు విస్తీర్ణం రోజు రోజుకు తగ్గటం వల్ల, ఫ్యాక్టరీలకు, ప్రభుత్వా లకూ నష్టమే. రైతు చెరకును వదిలేసి మరో పంట పండించుకోగలడు. ఫ్యాక్టరీ చెరుకు లేకుంటే మూత పడడం తప్ప మరో పంటను క్రషింగ్ చేసే అవకాశం ఉండదు. అలాగే చెరకు ద్వారా లభించే ఆదాయం మరే పంటతో ప్రభుత్వానికి సమకూరదు. ఇన్ని విధాలా నష్టపరుస్తున్న చెరకు నరికే కూలీలకు ప్రత్యామ్నాయం చెరకు నరికే యంత్రాలే. వాటిని ప్రోత్సహించటం చాలా అవసరం. యంత్రాలతో అనేక లాభాలు: యంత్రాలతో చెరకు నరికించడం వల్ల రైతుకు ఎన్నో లాభాలున్నాయి. మనుషులతో చెరుకు నరికించడం ఆలస్యంగా జరిగే ప్రక్రియ. 40 టన్నుల చెరకును మనుషులతో నరికించాలంటే 50 నుంచి 60 మంది అవసరమవు తారు. అంతమందిని ఒకేసారి సమకూర్చటం సాధ్యం కాదు. రైతులు 10 నుంచి 15 మంది కూలీలను సమకూర్చుకొని చెరకు నరికించి లారీలతో ఫ్యాక్ట రీకి తరలిస్తున్నారు. ఒకరిద్దరు నరికిన చెరుకును బండ్లతో ఫ్యాక్టరీకి తరలిం చినా, ఎక్కువమందితో నరికించి లారీలతో ఫ్యాక్టరీలకు తరలించినా, నరికిం చిన చెరకు కనీసం రెండు రోజుల తర్వాత గాని ఫ్యాక్టరీకి చేరదు. ఈ రెండు రోజులు చెరకు ఆరిపోవటం వల్ల బరువు తగ్గి, రసనాణ్యత క్షీణించి, పంచ దారి దిగుబడి శాతం తగ్గుతుంది. ఇలాంటి తరుగుదల రైతుకు, ఫ్యాక్టరీకి కూడా నష్టమే.యంత్రాలతో చెరుకు నరికించటం వల్ల ఈ తరుగుదలేవీ ఉండవు. నరి కించిన చెరకు రెండు లేదా మూడు గంటల వ్యవధిలో ఫ్యాక్టరీకి చేరుతుంది. ఎకరంలోని చెరకు నరకటానికి సుమారుగా మూడు గంటలు పడుతుంది. ఒక చిన్నపాటి యంత్రం ఒక రోజులో 10 నుంచి 15 ఎకరాల్లోని చెరుకును నరికించి, ఫ్యాక్టరీకి తరలించే వీలుంది. యంత్రాలకు అనుబంధంగా ట్రాలీలుం టాయి. అవి నరికిన చెరకు ముక్కలను అందుబాటులో ఉన్న లారీలకు చేర్చు తాయి. రైతుకు శ్రమ తగ్గుతుంది. పని త్వరగా పూర్తవుతుంది. చెరుకు దవ్వ, పండిన, ఎండిన చెరుకు కూడా ఫ్యాక్టరీకి తరలిపోయి కొద్దో గొప్పో అదనపు తూకం రావటానికి వీలుంది. యంత్రాలతో చెరకు నరికించటం వల్ల మరో లాభం కూడా రైతు కుంది. కూలీలతో చెరకు నరికించిన తర్వాత ప్రతి ఎకరంలోను 4 నుంచి 5 టన్నుల వరకు ఎండాకు పొలంలో మిగిలిపోతుంది. దాన్ని కాల్చి వేయటం మినహా రైతుకు మరో దారిలేదు. యంత్రాలతో నరికించిన పుడు ఎండాకు రెండంగుళాలు ముక్కలుగా నరకబడుతుంది.

# పెరటికోళ్ల పెంపకం.!



పెరట్లో సాధారణంగా నాటు కోళ్లను పెంచుకుంటారు. నాటుకోళ్లలో ఉత్పాదక శక్తి తక్కువ. పుంజులు 2.5-3.5కి, పెట్టలు 1.5 -1.8 కి. వరకు బరువు పెరుగుతాయి. సాలిన పెట్టలు 40-50 గుడ్లను మాత్రమే పెడతాయి. వీటిలో పొదిగే లక్షణం ఎక్కువ. కొక్కెర, మాశుచి వ్యాధులు సోకినప్పుడు 40-60 శాతం దాకా చనిపోతాయి. ఇంటి పరిసరాల్లోని, వంటింట్లోని ఆహార పదార్థాల్ని తిని పెరుగుతాయి గనుక వీటి మాంసం, గుడ్లలో ఎలాంటి పురుగు మందుల అవశేషాలు ఉండవు. అందుకే వీటికి డిమాండ్ పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని నాటుకోళ్లను సంకరపరిచి పెరట్లో లాభసాటిగా పెంచుకునే కోళ్ల రకాలను అభివృద్ధి చేశారు.

రాజశ్రీ:- పశువైద్య కళాశాల తిరుపతి, రాజేంద్రనగర్ లో లభిస్తాయి. 160 రోజుల నుంచి గుడ్లు పెట్టడం మొదలెట్టి సాలిన 180 గుడ్లు పెడతాయి. గుడ్లు బరువు 53 గ్రా.

వనరాజు,గ్రామప్రియ, కృషిబ్రో:- ఈ మూడు రకాలు కోళ్లు హైదరాబాద్ లోని కోళ్ల ప్రాజెక్టులో లభిస్తాయి. వనరాజు కోళ్లు 130-150 రోజుల నుంచి గుడ్లు పెట్టడం మొదలెట్టి సాలిన 140-150 గుడ్లు పెడతాయి. గుడ్లు 55-63 గ్రా బరువుంటుంది. గ్రామప్రియ కోళ్లు 150 రోజుల వయసు నుంచి మొదలెట్టి సాలిన 160-180 గుడ్లు పెడతాయి. కృషిబ్రో రకం పెరట్లో పెంచటానికి అనువైన బ్రాయిలర్ కోడి రకం.గిరిరాజు, స్వర్ణధార:- ఈ రెండు రకాల కోళ్లు కె. వి. ఎ., ఎఫ్. ఎస్. ఓ, బెంగళూర్ వారి వద్ద లభిస్తాయి. 150 రోజుల వయసు నుంచి గుడ్లు పెట్టడం ప్రారంభించ సాలీన గిరిరాజు రకం 160-170 స్వర్ణధార రకం 180-190 గుడ్లు పెడతాయి. ఇజత్ నగర్ లోని సెంట్రల్ ఏవియేషన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు క్వారినిర్ బిక్, క్వారిశ్యాము, హిట్ క్వారి కోళ్ల రకాలను అభివృద్ధి చేశారు.అభివృద్ధి చేసిన పెరటికోళ్లు ఎక్కువ బరువు తుగతాయి. ఆకర్షణియంగా ఉంటాయి. గుడ్లు ఉత్పత్తి, వ్యాధి నిరోధికశక్తి ఎక్కువ. సాలిన 160-180 గుడ్లు పెడతాయి. 3.5 నుంచి 4.5కిలోల బరువు తుగతాయి. ఐదు, ఐదున్నర మాసాల వయసు నుంచి గుడ్లు పెట్టడం ప్రారంభిస్తాయి. ఈ కోళ్లు గుడ్లను పొదగలేవు గనుక దేశీయ కోళ్లతో లేదా ఇంక్యూబేటర్ తో పొదిగించాలి. వ్యాధులు:- ఆరుబయట తిరిగే కోళ్లలో అంతర పరాన్నజీవుల నివారణకు ప్రతి 2 నెలలకోసారి డీవార్మింగ్ మందులు వాడాలి. ఒక రోజు వయసు కోడిపిల్లకు మెరెక్స్ టీకా, 7 వ రోజు ఆర్. డి. టీకాను వేయాలి. ప్రతికోడికి 3-4 గ్రా. చొప్పున సున్నపురాయి పొడి లేదా అల్చిప్పల పొడి అందిస్తే తగినంత కాల్షియం లభించడంతో తోలు గుడ్లు పెట్టావు. పేలు నివారణకు బుటాక్స్ మందునీళ్లు షెడ్లో పెట్టాలి.

# పసుపు రంగు మిర్చి



హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): పచ్చిమిర్చి ఆకుపచ్చ రంగులో, ఎండుమిర్చి ఎరుపు రంగులో ఉండటం చూశాం. కానీ, పసుపు రంగులో ఎండు మిరపను చూశారా? ఖమ్మం జిల్లా తిప్పారెడ్డిగూడేనికి చెందిన ఉపేందర్ పసుపు రంగు మిర్చిని సాగు చేస్తున్నాడు.ఎకరంలో సాగుచేయగా 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్టు ఆ రైతు తెలిపాడు. ఔషధ గుణా లు ఉన్న ఈ మిర్చి కొనుగోలుకు వ్యాపారులు పోటీ పడుతుండటంతో క్వింటా రూ.70 వేలు పలుకుతున్నది.నిరుడు అక్టోబర్, నవంబర్లో పసుపురంగు మిర్చి ధర క్వింటాకు రూ.1.25 లక్షలు పలికినట్టు రైతు ఉపేందర్ తెలిపారు. తన పంటను ఇప్పు డు విక్రయించకుండా అధిక ధర కోసం కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచినట్టు చెప్పాడు. పసుపురంగు మిర్చి సాగుకు ఇతర ప్రాంతాల రైతులు ఆసక్తి చూపుతున్నారు.

## ఉసిరి పొడి.. సరికొత్త రాబడి..
## అధునాతన టెక్నాలజీని ఆవిష్కరించిన సీఎఫ్టీఆర్ఐ



సహజ ఆహార ఉత్పత్తులకు ఇటీవల కాలంలో విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దీంతో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీని శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ కేంద్రంగా కృషి చేస్తున్న సెంట్రల్ ఫుడ్ టెక్నోలాజికల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సీఎఫ్టీఆర్ఐ).. తాజాగా ఉసిరికాయల పొడిని ఆధునిక విధానంలో తయారు చేసేందుకు సరికొత్త టెక్నాలజీని ఆవిష్కరించింది. స్వయం ఉపాధి సంఘాలతోపాటు యువ పారిశ్రామికవేత్తలకు సరికొత్త ఉపాధి అవకాశం లభిస్తుందని సీఎఫ్టీఆర్ఐ వర్గాలు పేర్కొన్నాయి.

ఆధునిక పద్ధతిలో ఉసిరిపొడి తయారీ

ఉసిరికాయలను కొనేముందు క్వాలిటీని చెక్ చేసుకొంటారు.

70-80 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న వేడి నీటిలో శుభ్రం చేస్తారు.

8-10 గంటలపాటు 40-50 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే ప్రత్యేక క్యాబినెట్ డ్రైయ్యర్స్ను వినియోగించి ఎండబెడతారు.

ఇలా ఎండిన కాయలను పొడిగా మారుస్తారు.

అంతర్జాతీయ ఫుడ్ ప్రాసెసింగ్ నిబంధనల ప్రకారం తయారు చేసే ఈ పొడిని ఎగుమతి చేసుకోవచ్చు.

# మలంగి.. మనసాగదండి! వారాంతంలో..





తెలంగాణకు దక్షిణాన ఉన్న నల్లమల అడవులు ఎంతటి అందమైనవో.. ఉత్తరాన విస్తరించిన కెరమెరి కొండలూ అంతే సుందరమైనవి. ఆదిలాబాద్-కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించిన గిరులు నిండా తరులతో అలరిస్తాయి. ఈ గుట్టల్లో ఓ భాగం మలంగి గిరులు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల పరిధిలో విస్తరించి ఉన్న మలంగి కొండలు.. పచ్చదనంతో, నీటి చెలమలతో వేసవిలోనూ వ'సంతసాన్ని' కలిగిస్తాయి.

మలంగి లోయ గిరిజనుల ఆధ్యాత్మిక కేంద్రం. దశాబ్దాల కిందట ఫూలాజీ బాబా ఏళ్లకేళ్లు తపస్సు చేసిన ప్రాంతమిది. బాబా సిద్ధి పొందిన ప్రదేశానికి నేటికీ భక్తులు వస్తుంటారు. పట్నాపూర్ నుంచి మలంగి వరకు లోయమార్గంలో సాగే నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఓ అద్భుతం. రెండు గుట్టలు ఎక్కి దిగడంతో కలిగే అలసట.. అక్కడక్కడా తారసపడే జలపాతాలను చూడటంతో మాయం అవుతుంది. అందమైన నాలుగు జలపాతాలు 10 నుంచి 15 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ చేసే నాట్యం నయన మనోహరంగా ఉంటుంది. ఈ కొండల నడుమ నేలంతా ఈనిండా అన్నట్టుగా పచ్చని పంటలు కనిపిస్తాయి.కాశీకుండం..లోయలో నడవలేని వాళ్లు రోడ్డు మార్గంలో మలంగి క్షేత్రానికి చేరుకోవచ్చు. దారంతా ఎగుడు దిగుడులతో ఉన్నా.. కొండల మధ్య పాములా వంకర్లు తిరుగుతూ గమ్యానికి దారితీస్తుంది. ఈ మార్గంలోనే పలకరిస్తుంది మలంగి వాగు. మండు వేసవిలోనూ నిండుగా ప్రవహిస్తూ ఆశ్చర్యం కలిగిస్తుంది. వాగుపై ఉన్న మడుగు జలక్రీడలకు వేదికగా నిలుస్తుంది.

అక్కడక్కడా ఉండే ద్వీపాలపై ఫూలాజీ బాబాకు సంబంధించిన పవిత్ర స్థలాలు దర్శనమిస్తాయి. ఇక్కడికి సమీపంలోనే బాబా ప్రార్థనా మందిరం ఉంటుంది. ఇంకాస్త ముందుకు వెళ్తే పట్నాపూర్ నుంచి వచ్చే కాలినడక మార్గం కలిసే చోటు వస్తుంది. ఇక్కడ వాగు మలుపును గంగా సంగమ స్థలంగా భావిస్తారు గిరిజనులు. సమీపంలో ఉండే కుండాన్ని కాశీకుండంగా భావించి పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తర్పణాలు విడుస్తుంటారు. భక్తితో బాబాను ఆరాధిస్తూనే.. ప్రకృతిలోని ప్రశాంతతను ఆస్వాదిస్తారు. మధురమైన జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణం అవుతారు.

పట్నాపూర్ మలంగి క్షేత్రం దర్శించడానికి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణించి గుడిహత్నూరుకు చేరుకోవాలి. అక్కడి నుంచి ఉట్నూరు (38 కి.మీ) వెళ్లి.. హస్నాపూర్ మీదుగా పట్నాపూర్ (25 కి.మీ.) చేరుకోవచ్చు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. బాబా ఆశ్రమం నుంచి మలంగి క్షేత్ర పరిసరాలన్నీ చుట్టి రావొచ్చు. బాబా జయంతికి..ఫూలాజీ బాబా తపస్సు ఆచరించిన ప్రాంతం కావడంతో.. మలంగి లోయను పవిత్రంగా భావిస్తారు గిరిజనులు. మలంగి వాగు ఆవలి ఒడ్డున బాబా తపస్సిద్ధి పొందిన ప్రదేశం ఉంటుంది. ఏటా బాబా జయంతి (ఆగస్టు 30), గురు పౌర్ణమి, మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలి వస్తారు.

## కొత్తగా: కునుకులో
# కదలిక లేదిక



దూర ప్రయాణాల్లో కునుకమ్మ ఇట్టే దరి చేరుతుంది. అలా నిద్రలోకి జారుకోగానే.. తల పక్కకు ఒరుగుతుంది.. చప్పున మెలకువ వచ్చేస్తుంది. పోనీ కాసేపు భుజం వాలుద్దామనుకుంటే.. పక్కసీట్లో అపరిచితుడు కన్నెర్ర చేస్తుంటాడు. ఆ సీట్లో స్నేహితుడున్నా.. ఇంట్లోవాళ్లున్నా.. కస్సుబుస్సులు తప్పవు. ప్రయాణం పూర్తయ్యే సరికి చాలీచాలని నిద్రతో తలపట్టేసినట్టు అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారం హెడ్‌రెస్ట్ కవర్. కారులో, బస్సులో, విమానంలో దీన్ని వాడుకోవచ్చు. సీటుకు దీనిని అమర్చి అందులో తల దూర్చితే సరి. తల ఏ పక్కకు ఒరిగినా.. పట్టు జారకుండా చేస్తుంది. దీంతో ఏ కదలిక లేకుండా కునుకు తీసేయొచ్చు. కళ్లపై వెలుతురు పడకుండా కవర్ చేసుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్‌లో ఇవి దొరుకుతున్నాయి. ధర రూ.500 నుంచి మొదలవుతోంది.

# సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్ల కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రకృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.



# నూటొక్క సొరంగాల అద్భుతం

ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రకృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వచ్ఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు.

కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందర్భరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..
గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.

# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందు లోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రకృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ - బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రకృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటి, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.

**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రకృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హొటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.



# టమాట సాగుకు అనువైన రకాలు

సంవత్సరం పొడువునా అన్ని ఋతువుల్లోనూ సాగుచేయవచ్చు. అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం మరియు వడగాల్పుల వల్ల మొక్కల పెరుగుదల తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే రకాలు అందుబాటులో లేకపోవటం, చీడపీడల ఉధృతి కూడా అధికంగా ఉండటం వలన రైతులకు ఆశించిన స్థాయిలో దిగుబడులు రాకపోవటమే కాకుండా పెట్టుబడి వ్యయం అధికమవుతుంది. కావున రైతులు విత్తన ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకొని సాగుకు అనువైన రకాలు ఎంచుకోవడం వలన మంచి రాబడి మరియు అధిక దిగుబడులను పొందవచ్చును.

**సాగుకు అనువైన రకాలు:**

పూసా రూబీ: ఈ రకం నాటిన 60-65 రోజులకే కోతకు వస్తుంది. పండ్ల పరిమాణం మధ్యస్థంగా వుండి లోతైన గాళ్ళు కలిగివుంటాయి. దీని మొత్తం పంటకాలం 130-135 రోజులు. మరియు ఇది ఎకరాకు 12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా ఎర్లీడ్వార్ఫ్: దీని పంట కాలం 120-130 రోజుల్లో పూర్తవుతుంది. మరియు నాటిన 60 రోజుల లోపే కాపునిస్తుంది. పండ్ల పరిమాణం పూసారూబీ కన్న పెద్దగా వుండి తేలికపాటి ఎరుపు రంగు కల్గి ఉంటుంది. వర్షాకాలం మరియు వేసవిలో ముందుగా నాటుకొనేందుకు అనుకూలం. దిగుబడి ఎకరాకు 12 టన్నులు వరకు వస్తుంది.

పి.కె.యం.-1 : ఈ రకం అన్ని కాలాలలో సాగుచేయడానికి అనుకూలంగా ఉంటుంది. మొక్కలు చిన్నవిగా ఉండుట వలన ఎకరానికి ఎక్కువ మొక్కలు నాటవచ్చును. దీని కాలపరిమితి 130-135 రోజులు. ఇది ఎకరాకు 10-12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

మారుతమ్: పండ్లు గుండ్రంగా, మధ్యస్థంగా వుంటాయి. ఇది వేసవి కాలానికి అనుకూలమైన రకం. పంటకాలం 135-140 రోజులు. ఎకరానికి 12-14 టన్నుల దిగుబడినిస్తుంది.

అర్క వికాస్: ఈ రకం వేసవి పంటకు అనుకూలం. పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా చదునుగా ఉంటుంది. ఇది తాజా కాయకూరగా వాడుటకు అనుకూలమైనది. దీని పంటకాలం 105-110 రోజుల వరకు ఉంటుంది. మరియు ఎకరానికి 14.5-16 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క సౌరభ్ : పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా ఉంటుంది. ప్రాసెసింగ్ కు మరియు కాయగూరగా అనుకూలం. దీని పంటకాలం 105-110 రోజులు. ఎకరానికి 14 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా హైబ్రిడ్ 4 బీ ఈ రకం నులిపురుగులను తట్టుకునే శక్తి కలిగి ఎకరాకు 10 నుండి 14 టన్నుల దిగుబడినిస్తుంది.

పూసా సదా బహార్ బీ ఈ రకం 8 డిగ్రీల సెల్సియస్ నుండి 30 డిగ్రీల సెల్సియస్ వరకు ఉన్న వాతావరణంలో పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. ఎకరానికి 10 నుండి 14 టన్నుల వరకు దిగుబడినిస్తుంది.

అర్క మేఘాలి: ఇది వర్షాధార పంటగా వేయటానికి అనుకూలమైన రకం. మొత్తం పంటకాలం 130 రోజుల్లో పూర్తవుతుంది. ఎకరానికి 7-8 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క అలోక్: ఈ రకం వడలు తెగులును తట్టుకునే శక్తి కలిగి వుంటుంది. తాజా కూరగాయగా అనుకూలం. ఎకరానికి 18 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క రక్షక్: ఇది ఆకుముడత వైరస్, ఆకుమాడు తెగులు, మరియు వడల తెగులును తట్టుకునే శక్తి కలిగిన ఉత్తమమైన రకం. పండ్లు లోతైన ఎరుపు రంగు కలిగి మధ్యస్థంగా వుంటాయి. పంటకాలం 140 రోజుల వరకు ఉంటుంది. ఎకరానికి 30 టన్నుల వరకు దిగుబడిని ఇస్తుంది.

వేసవి పంటకు అనుకూలమైన రకాలు : మారుతమ్, పికెయమ్-1, అర్క వికాస్, అర్క సౌరభ్.



సంకర జాతి రకాలు : అర్క రక్షక్, అర్క సామ్రాట్, అర్క వర్ధన్, అర్క విశాల్, అర్క అభేద్, రూపాలి, రష్మి, నవీన్, మీనాక్షి, అవినాష్-2, బిఎస్ఎస్-20, అన్నపూర్ణ, యుఎస్-618, సిరి, లక్ష్మి, యు.ఎస్.-440, అభిలాష్, శుభం, ప్రభవ్. ప్రాసెసింగ్ కి అనుకూలమైన రకాలు: అర్క రక్షక్, అర్క రోషిణి, అర్క రేష్మి, అభినవ్.

తీగరకాలబీ అర్క సౌరబ్, ఆర్క వికాస్, పూసా రూబీ, పూసా ఉపహల్, పంత్ మహల్, పూసా దివ్య ఇవి తీగరకాలు.

పొదరకాలు బీ పూసా ఎర్లీ డ్వార్ఫ్, పూసా గ్రారావ్, పూసా సాదబాహర్, రత్న రూపాలు, అవినాష్ 2, కో3, హిస్సార్ లలిమ, రజని, రోమా మొదలైనవి పొద రకాలు.

# విదేశీ కూరగాయల సాగుతో కోటీశ్వరులు అయ్యే అవకాశం.!



పస్తుతం దేశీయంగా పండించే కూరగాయలను మనం వాడుతూ ఉంటాం అయితే ఇప్పుడు చెప్పుకునే కూరగాయలు మాత్రం విదేశీ పంటలుగా చెప్పవచ్చు. వీటి ప్రత్యేకత పరిశీలిస్తే వీటికి దిగుబడి రేటు చాలా ఎక్కువగా ఉంటుంది. కిలో సుమారు 1200 నుంచి 1500 రూపాయలు వరకు మార్కెట్ ఉంటున్నట్టు తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో చిన్న సన్నకారు రైతులు రెండు మూడు ఎకరాల్లో సాగు చేస్తే అనతి కాలంలోనే లక్షాధికారులు అయ్యే అవకాశాలు ఉంటాయి. భారతదేశంలోని రైతులు ఇప్పుడు ఉద్యానశాఖ పంటలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతుల ఆదాయం పెరిగింది. రైతులు అత్యధికంగా కూరగాయలు సాగు చేస్తున్నారు. దీంతో దేశంలో చాలా మంది రైతులు కూరగాయలు అమ్ముకుని కోటీశ్వరులుగా మారారు. ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం పెరగడంతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల్లో చాలా మంది రైతులు టమోటాలు అమ్మి కోట్లాది రూపాయలు ఆర్జించారు.

**ఆస్పరాగస్ సాగు**

విదేశీ పంటల్లో దీనిని కూరగాయలుగా వినియోగించుకుంటూ ఉంటారు. బహిరంగ మార్కెట్లో వీటి ధర కిలో 1500 వరకు ఉంటుంది. సాధారణ మధ్యతరగతి వారు కాకుండా ధనవంతులు మాత్రమే వీటిని తినే అవకాశం ఉంది. వీటి ద్వారా మనిషి ఆరోగ్యం పెరుగుతుందని అనేక వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. బోకు టీ కూడా విదేశీ కూరగాయ దీరు సాగు భారతలో ప్రారంభమైంది ఒక బుక్ 120 రూపాయల నుంచి ఉంటుంది దీనిని పది ఎకరాల్లో వ్యవసాయంగా ఎంచుకుంటే రెండు మూడేళ్ల కోటీశ్వరులు అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి

టమాటాలో ఓరకమైన పంటగా గుర్తింపు ఉంది. దీని సైజు మాత్రం టమాటా అంత ఉండదు. కానీ కొద్ది చిన్నగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. వీటిధర సాధారణ టమాటాలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంటుంది. 400 నుంచి 500 రూపాయలు ధర ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీనిని సాగు చేస్తే రైతు రాజుగా మారిపోతాడు అనడంలో సందేహం లేదు. దీని సాగులో మాత్రం మెలకువలతో పాటు జాగ్రత్తలు కూడా తీసుకోవాల్సి ఉంది. వీటిని వ్యవసాయంగా ఎంచుకునేటప్పుడు పలువురు నిపుణుల సహాయ సహకారాలు సూచనలు తీసుకోవడం చాలా ఉత్తమం. పంట దిగుబడిని బట్టి అంత ఆదాయం వస్తుందని సందేహం లేదు.

# కంజు పిట్టల పెంపకంలో ఆదాయం.!



కంజు పిట్టలనే పరిఘ పక్షులు అని అంటారు. అవి చూడటానికి చిన్నవిగా, మన పిచ్చుకల మాదిరిగా, కొంచెం పెద్దగా ఉండి కరెంటు తీగల మీద అలా తారస పడుతూ ఉంటాయి. అవి అడవి జాతికి చెందినవి. పెద్దులో పెంచుకోవడానికి జపనీస్ క్వయిల్ అనువైన రకం. ఈజపనీస్ క్వయిల్ ను మాంసం గుడ్ల ఉత్పాదన కోసం పెంచుకోవచ్చు. మిగతా కోళ్ల రకాలతో పోలిస్తే కంజు పిట్టలకు వ్యాధి నిరోధకత చాలా ఎక్కువ. ఎటువంటి టీకాలు అవసరం లేదు.ఈపిట్టలు 5 వారాల వయస్సుకే మాంసం కోసం అమ్ముకోవచ్చు. మరల ఆరో వారం నుంచి గుడ్డు పెట్టడం మొదలు పెడుతాయి. ఐదు వారాల వయస్సులో ఇవి 100-200 గ్రా వరకు బరువు తూగుతాయి. వీటి మాంసంలో మాంసకృత్తులు మిగతా కోళ్ల మాంసం కంటే అధిక మోతాదులో లభిస్తాయి. దేశంలోని మొత్తం కోళ్ల సంఖ్యలో 1.8 శాతం కంజు పిట్టలున్నాయి. మారిన ఆహారపు అలవాట్లు పెరిగిన తలసరి ఆదాయం కలిగిన అవగాహన వల్ల నేడు రైతులు ప్రత్యామ్నాయ కోళ్ల పట్ల మక్కువ చూపిస్తున్నారు. అటువంటివాటిలో కంజు పిట్టల పెంపకం ఒకటి. కంజు పిట్టల ఉదర భాగం బూడిద రంగు కలిగి శరీరం మొత్తం ముదురు నుంచి లేత గోధుమ రంగులో ఉంటుంది. బయట మార్కెట్లో పిల్లలు లభ్యం అవుతాయి. పిల్లలు ఏడు తొమ్మిది గ్రాముల బరువు ఉండి సున్నితంగా ఉంటాయి. వీటికి మొదటి వారంలో 95, 99 ఫారన్ హిట్ వరకు వేడిని అందించాలి. మొదటి వారంలో తీసుకునే జాగ్రత్తలు దాదాపు ఫారన్ హిట్ కోడి పిల్లల బ్రూడింగ్ మాదిరిగానే చేసుకోవాలి కాకపోతే కంజు పిట్టలు చిన్నపాటి శరీరం వలన వాటికి మామూలు ఇతర కోడి పిల్లల కంటే అధిక ఉష్ణోగ్రతను అందించాలి.ఒక బ్రీడర్ 100- 150 అంగుళాలు వెడల్పుగా ఉంటే దానిలో 250- 300 వరకు పిల్లలను ఉండవచ్చు. మొదటివారం తర్వాత నుంచి ఉష్ణోగ్రతను ఐదు ఫారెన్ హిట్ చొప్పున తగ్గిస్తూ అది 70- 75 ఫారం హిట్ వచ్చేవరకు బ్రీడింగ్ చేయాలి. దాదాపు మూడు వారాల వయసు వచ్చేసరికి ఈకలు బాగా పెరిగిన తరువాత మగ ఆడ కంజులను వేరు చేయవచ్చు. సాధారణంగా ఆడపక్షులు ఉదర భాగంలో ఉండే ఈకల పైన నల్లటి మచ్చలు ఉండి మగవాటి కంటే అధిక బరువు తూగుతాయి. మగ పక్షులు ఉదర భాగం గోధుమ వర్ణంలో ఉంటుందికంజు పిట్టలు ఆరో వారం నుంచి గుడ్లు పెట్టడం మొదలుపెడతాయి. అవి 13 -14 వారాలు వచ్చేసరికి గుడ్ల ఉత్పత్తి 90-95 శాతానికి చేరుతోంది. ఏడాదికి దాదాపు 250 270 గుడ్లను ఉత్పత్తి చేస్తాయి. గుడ్లు 10 12 గ్రాముల బరువు ఉండి, పెంకు కొంచెం నల్లని మచ్చలతో ఉంటుంది. పోషణ పరంగా కోడిగుడ్డు కంటే రెండు శాతం అధిక మాంసకృతులు ఇందులో లభ్యమవుతాయి.

కంజు పిట్టలకు, మిగతా కోళ్ల కంటే కొంచెం అధిక మోతాదులో మాంసకృతుల అవసరం. బయట మార్కెట్లో ప్రత్యేకంగా కంజు పిట్టలు దాణా లభిస్తే దొరికిన దాణాకి కొద్ది మోతాదుల అవసరం మేరకు సోయా చెక్కని కలిపి వాడుకోవాలి. సాధారణంగా కంజులు మొదట అయిదు వారాల వయసు వరకు 500-600 గ్రాముల వరకు దాణా తింటాయి. గుడ్లు పెట్టే దశలో దాదాపు రోజుకు సగటు 25 గ్రాములు దాణా అవసరం.

# పంటల నేల సారాన్ని పెంచుతున్న బయోచార్.!

ప్రస్తుతం నూతన సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా అనేక రకాల కలుపు మందులు, సస్యరక్షణ మందులు విచక్షణ రహితంగా చల్లడం వల్ల పర్యావరణం కలుషితం అవుతోంది. ఈవిషపూరిత రసాయనాలు మట్టిలో కలిసిపోయి నేల నిస్సారం అవుతుంది. రసాయన మందులు పంటలపై చల్లినప్పుడు కొంతవరకే పురుగులు, తెగుళ్ళ, కలుపు నివారణకు ఉపయోగపడి, మిగిలినవి నేలలో గాలిలో నీటిలో కలిసి మానవాళి ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయి.ఈనేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం లేదా సేంద్రీయ మార్గంపై మనం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సేంద్రియ పద్ధతులు పాటించి వ్యవసాయం చేసినట్లయితే నేలను మట్టిని సుసంపన్నం చేసుకొని వాటిని సంరక్షించి భావితరాలకు అందించవచ్చు. ప్రకృతి వ్యవసాయం అంటే జీవామృతం ఘనజీవామృతం పంచగావ్య వంటి మాత్రమే కాదు. ప్రకృతి నుంచి లభించే వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ పద్ధతుల్లో పోషకాలు అందిచేలా మార్చుకోవచ్చు, నేలలో ఉండే సూక్ష్మ స్థూల పోషకాలను మొక్కకు సరఫరా చేయడంలో నేలకు అవసరమైన మేలు చేసే సూక్ష్మజీవుల పెంపుదలలో వేస్ట్ టు వెల్త్ లో భాగంగా మనం బయోచార్ ను ఉపయోగించి నేలను సంరక్షించుకోవచ్చు. బయోచార్ అనేది అనేక వ్యవసాయ ప్రక్రియలో ఉపయోగించే బొగ్గు వంటి పదార్థం. దీనిని వ్యవసాయ వ్యర్థాల నుంచి బొగ్గును తయారు చేసుకొని తిరిగి మళ్లీ పొలంలో వెదజల్లే కోవాలి. తక్కువ ఖర్చుతో భూసారని పెంచుకోవడానికి ఇది ఒక మార్గం. బయోచార్ ను పంట భూములకు అందించడం వల్ల ఎక్కువ పోషకాలను మట్టిలోనే ఉంచి భూగర్భ జలాల కాలుష్యాన్ని తగ్గిస్తుంది. అధిక కార్బన్ కలిగిన ఘనవ్యర్థాలను ఉపయోగించి తయారు చేసుకున్న బయోచార్ ఉత్తమ బల్కింగ్ ఏజెంట్ గా ఉపయోగపడుతోంది ఇది పశువుల ఎరువు లో ఉండే నైట్రస్ ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. బయోచార్ ను వాణిజ్యపరంగా ఆధునిక పద్ధతుల ద్వారా తయారు చేస్తున్నారు. బయోచార్ ను నీడ కలిగిన ప్రదేశంలో మాత్రమే నిల్వ చేసుకోవాలి. పొలంలో తేమ ఉన్నప్పుడు మాత్రమే పంటకు అందించాలి. బయోచారును మన దేశంలో కొన్ని ప్రైవేటు కంపెనీలు తయారు చేస్తున్నాయి. బయోచార్ తో పాటు కొన్ని రకాల ఉత్పత్తులు అయినా వర్మి కంపోస్ట్ బయోచార్ ఎరువులు వంటివి తయారు చేస్తున్నారు. వీటి ధర ఎక్కువగా ఉండటం వల్ల పంటల ఉత్పత్తి ఖర్చు కూడా పెరుగుతుంది. అందువల్ల రైతులు తమ పొలంలోనే వ్యర్థాలను బయోచార్ ను తయారు చేసుకోవాలి. దీనిని ఒక కిలో నుండి రెండు కిలోల వరకు పండ్ల మొక్కలకు అందించవచ్చు. రెండు నుంచి నాలుగు టన్నుల బయోచార్ ఎరువుగా ఒక ఎకరాకు అందించవచ్చు.



నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1-1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్దతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 -25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 35 - 40 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 -400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 % 5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోమేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

పంట కోత %ఉ% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 - 120 రోజుల్లో కోతకు వస్తాయి. కోత సమయానికి మొక్కలు ఆకులు ఎండి పొలంలోనే రాలిపోతాయి.ఆ తర్వాత పంటను కోసి నూర్పిడి చేసుకొని గింజలు వేరు చేసుకోవాలి. విత్తనాల పై పొరను తొలగించుకోవడానికి ప్రత్యేక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి సుమారుగా 6 - 8 క్వింటాళ్ళ దిగుబడి నమోదు కాబడినది. మార్కెటింగ్ కొరకు వ్యాపారులను సంప్రదించి ఒప్పందం ఉన్నచో ఈ పంటసాగు లాభదాయకం.

# క్వినోవా సాగులో మెళకువలు



క్వినోవా ఒక మంచి పోషక విలువలు కలిగిన ఆహార పంట . ప్రస్తుతం పాశ్చత్య దేశాలలో క్వినోవాకు ఒక ముఖ్య ఆహారంగా మంచి గిరాకి ఉన్న పంట. ఈ పంటలో 14 -18 % మాంసకృత్తులు, లైసిన్ మరియు మిథియోనైన్ అనబడే అరుదైన అమైనో ఆమ్లాలు ,విటమిన్లు బి %ఉ% ఇ, సూక్ష్మపోషకాలైన ఇనుము , కాల్షియం,మెగ్నీషియం మరియు పీచు పదార్థం కలవు. క్వినోవా వెడల్పాటి ఆకులు గల ఏక వార్షిక ఆహార పంట. ఈ పంట సుమారు 1 %--% 1.5 మీ.ఎత్తు పెరుగుతుంది.

క్వినోవాను ప్రధానంగా విత్తనం కొరకు సాగుచేస్తారు. వీటి విత్తనాల్లో మంచి పోషక విలువలు ఉన్నప్పటికి ,విత్తన పై పొరలో "సాపోనిన్లు " ఉండటం వలన చేదు రుచి వస్తుంది. కావున విత్తనపై పొరను తప్పనిసరిగా తొలగించాలి.

క్వినోవా విత్తనాలకు ఇప్పుడు ఇప్పుడే మనదేశంలో కూడా డిమాండ్ ఉంది. కావున ఈ పంటసాగులో కొన్ని మెళకువలు పాటించవలసిన అవసరం వుంది.

విత్తన సమయం:- సాధారణంగా క్వినోవా పంట పూత దశలో చల్లటి వాతావరణం ఉండాలి. కావున ఈ పంటను యాసంగిలో నీటి వసతి క్రింద అక్టోబరు మొదటి పక్షం నుండి నవంబర్ మొదటి పక్షం వరకు విత్తుకోవాలి. పంట పూత మఆరియు విత్తనం ఏర్పడే సమయంలో వర్షాలకు గురైతే దిగుబడి మరియు నాణ్యత గణనీయంగా తగ్గుతుంది.

నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1 %--% 1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి .

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్దతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 %--% 25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 3540 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 - 400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 -5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోమేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

పంట కోత %ఉ% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 %--% 120 రోజుల్లో కోతకు వస్తాయి. కోత సమయానికి మొక్కలు ఆకులు ఎండి పొలంలోనే రాలిపోతాయి.ఆ తర్వాత పంటను కోసి నూర్పిడి చేసుకొని గింజలు వేరు చేసుకోవాలి. విత్తనాల పై పొరను తొలగించుకోవడానికి ప్రత్యేక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి సుమారుగా 6 8 క్వింటాళ్ళ దిగుబడి నమోదు కాబడినది. మార్కెటింగ్ కొరకు వ్యాపారులను సంప్రదించి ఒప్పందం ఉన్నచో ఈ పంటసాగు లాభదాయకం.

# నిలిచి గెలిచిన మన భాష



'కొందరికి తెనుగు గుణంబుగా, కొందరికి సంస్కృతంబుగా, నేనందరి మెప్పింతు కృత్యులనయ్యె యెడలన్..' – పోతన

నిలిచి గెలిచిన మన భాషపుస్తకాల్లోకి పనికి రాదన్నరు. నోరు తిరగడం లేదని మూతి తిప్పింద్రు. కటిక వధ చేసినా కిక్కురమననివ్వలె. పల్లికిలించి పరాచికమాండింద్రు. బఫూన్ గాళ్లతో పలికిస్తూ భరించమన్నరు. అంటరానిదిగా చేసి అణిగుండమన్నరు.'ఆనిక్కాయ' అంటూ ఎగతాళి చేస్తే ఉడుక్కున్న వైచిత్రి. సొంత గడ్డపైనే పరాయిదంటే సర్దుకున్న దుస్థితి. ఇప్పుడు తలుగు తెంచుకున్న తెగువతనం ఇది. అసలుసిసలు భాషా మాతకే తల్లితనంగా మారింది.మొదటి నుంచి ఉద్యమ పంథానే తెలంగాణది, 'భాషా దోషం'పై కూడా బహువిధాలుగా పోరాడిన చరిత్ర. తల్లి పొత్తిళ్లలో పరాయి బిడ్డగా మారిన దైన్యాన్ని ఎదుర్కొని, బరిగీసి తెగించి సాధించాల్సిన పరిస్థితి తనది. ఒక కడుపుల పుట్టినోళ్లు గుడా ఒక్కలాగుండరనే కనీస నీయతి మర్సి, 'ఆడి పెత్తందార్లు', 'ఇడి యాస'ను బక్కపల్చనిది చేసి బజార్న నిలబెట్టినా భరించింది. 'ఆనిక్కాయ' భాష అని అవమానపరుస్తుంటే అమ్మ కౌగిట్లోనే గొంతు పెకలని బిడ్డగా గమ్మున్నుండాల్సిన పరిస్థితి ఉండగా, 'అమ్మకపు' కొట్లలోని వారి వికృతపు 'సొర'కాయ చెలరేగుతుంటే చూస్తుండిపాయె. ఇద్దరు బిడ్డల్లో స్వతహాగా 'సర్వ చందస్సోదహరణ వ్యాకరణాలున్న' ఐశ్వర్యాన్ని తరలివచ్చిన తెలుగుకు కట్టబెట్టి.., అభిమానం పొందిన బిడ్డను అనాథగా, లిపి కూడా లేని చిలిపిగా అభివర్ణించిన అవమానపు చాయలెన్నో. ముందొచ్చిన చెవులకంటే వెనుకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్టుగా ఉమ్మడి పాలనలో ఈ తల్లి యాసను ఈసడించింద్రు.., మాటతీరు వక్రీకరించింద్రు.., పుస్తకాల్లో పొసగనిదని ముద్రేసి..,కార్యాలయాల్లోనైతే కనీసం ప్రవేశమే లేనట్టుగా చిత్రీకరించింద్రు.రుద్దుడును బల్మీటికి భరించిన నా తల్లి భాషకు వందనం. అన్నీ ఉన్నా నిన్ను ఎవరు లేనిదాన్ని చేస్తే తట్టుకున్న ధైర్యానికి అభివందనం. అరువై ఏండ్ల అణచివేతలో ఎన్ని భరించావో.., ఎన్నెన్ని దిగమింగావో. ఒంటినిండా బలమున్నా, ఆసరాలేని అనాథగా రోజులు లెక్కబెట్టి బిక్కుబిక్కున గడిపావ్. కళ్లముందటే 'గమ్మునుండవయ్యా' అని గొంతులు పిసుకుతున్నా భరిస్తూ మూలన నక్కితివి. డబ్బు యావ తప్ప మరేమీ లేని 'తెగబలిసిన గరీబు గాళ్లు' సైన్మాల్లో ఒకటి అర సందర్భాల్లో నీ ప్రయోగం చేస్తే ఎంత మురిస్తివి. గుడ్డిలో మెల్లలా తాకుతున్నారని సంబురపడ్తివి. పుట్టిన నేలపైనే పరాయిగా మారిన బాధను దిగమింగుతూ, ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న 'మూకలను' భరిస్తూ సాగిన సర్వ వ్యవహారీ సలాం నీకు.

తిరిగిన కాలం., వదిలిన మైకం. ఒక్కసారిగా వాళ్లు వీళ్లయ్యారు., వీళ్లు వాళ్లయ్యారు. ఆయన రాకతో యాసకే ప్రాస కూర్చి రాతలు మొదలుపెట్టారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమవేళ నీ యాసే శ్వాసగా, పలుకులే తేనెలుగా మార్చిన రోజులు ప్రపంచానికి కొత్త ఒరవడిని చూపిన దృశ్యాలు. అంతకాలం బిడియపడి మూలన నక్కిన నా తెలంగాణ పదాలన్నీ ఆయన నోటినుంచి మాటలుగా జాలువారుతుంటే శత్రువుల్లో బెరుకు మొదలయ్యే, పేపరోళ్లకు వణుకు షురువయ్యే. తొక్కిపెట్టిన తీరును తుడిచివేసేందుకు పదరాని పాట్లు మొదలువెట్టే. పదకోశాలు తెప్పించుకునే, హెడ్డింగుల్లో నిన్ను చొప్పించి ప్రజల్లోకి చొచ్చేందుకు వాళ్లు యత్నించే. ఒకటికి పదిసార్లు నీ యాసనే ఉచ్ఛరిస్తూ, పదికి వందసార్లు నీ సరళిలోనే సమస్యలను తెలియజేసేసరికి బలిమీటికి 'మనతో కలిసిన తెలుగు' భయకంపితమయ్యే.'బెదిరించిన బరితెగింపు గాళ్లకు ఆయన' నోటి మాటలే సమాధానాలు కాగా, ఇక్కడి రాతలే శిలాశాసనాలయ్యాయి. తెలంగాణ సాహిత్యం ఇంత గొప్పదా అని పలు వేదికలపై ఆయన మునివేళ్లపై చదివిన పద్యాలు, పదాలతో కళ్లన్నీ తెరుచుకున్నాయి. రోజురోజుకు వేడెక్కిస్తున్న ఉద్యమంతో సిరా రంగు మారింది, రాత స్వభావం మార్చుకుంది. తప్పనిసరి పరిస్థితుల్లో కాగితంపై ముద్రణ మార్చాల్సి వచ్చింది.రాష్ట్రం రావడానికి ముందు విద్యాసంస్థల్లో, పని ప్రదేశాల్లో (ఉద్యోగ స్థలాల్లో), ఆఖరికి ఆలయాల్లో కూడా పలకడానికి చిన్నచూపునకు గురైన పదాలు కేసీఆర్ 'ప్రత్యేక' నినాద రంగప్రవేశంతో తారుమారయ్యాయి. అవతలివారి తీరు మారింది. అధికారిక కార్యక్రమాల్లో, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతి సభా, సమావేశాలు, భేటీలు ఏదైతేనేం తెలంగాణ పదాలతో ఆకట్టుకునేలా వివరించిన తీరే నా తెలంగాణ యాస పునర్జన్మకు మూలమైంది. లక్షల్లో హాజరైన జనాలను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగాల్లో, కోట్లాదిగా ఉన్న యావత్ తెలుగు జాతికి చేసిన హితబోధలో కేసీఆర్ పదప్రయోగం కట్టిపడేసింది. ఒక్క దెబ్బకు వాళ్లంతా బోనాన్ని నెత్తికెత్తారు., బతుకమ్మను గుమ్మం దాటించారు.నవ్వులాటలో తెలంగాణ యాసను ఇరికించి నిర్లక్ష్యంగా మలిచిన తీరు అవమానకరం. దానికి సైన్మాల్లో మత్తు మందిచ్చి పడుకోబెట్టారు.., అప్పుడప్పుడు అన్నట్టుగా బఫూన్ల తోనో.., ప్రతినాయకుడి నోటితోనే పలికించి కించపరిచారు. 24 ఫ్రేమ్స్‌లో 14 రీళ్ల ఒక్కెత్తయితే, పొడిపొడిగా, యథాలాపనగా వచ్చిపోయే నీ యాస పడిన గోస వర్ణనాతీతం. అదీ నిన్నేదో ఉద్ధరించడానికి కాక నైజాం కలెక్షన్లు కొల్లగొట్టడానికే తప్ప మరోటి కాకపాయె.వెటకారపు మాటలకు, కక్కొచ్చే రోతకు కేరాఫ్‌గా 'ఏంరో.. నేనైతే విలన్‌ను' మంచిచెడు మానం మర్యాద అస్సలు పట్టించుకోనోన్ని..' అనే బాపతు డైలాగులుగా బలవంతపు ప్రయోగాలు. ఇప్పుడు తెలంగాణ కథలతో, భాషతో సినిమాలు రావడం, హిట్లు కొట్టడం.. యావత్ సినీ పరిశ్రమను షేక్ చేస్తున్నాయి. అంతకన్నా ఇంకేం గావాలె.ఏది ఏమైనా జీవి మనుగడకు మూలం భావ వ్యక్తీకరణ. సర్వకాలాల్లో సంబంధాలు సజీవాలుగా నిలిచేది భాషతోనే. మనుగడ కోసం జరిగే ప్రకృతి పోరాటంలో ప్రతి ప్రాణిది ఓ ప్రత్యేక శైలి. హావభావాలు వ్యక్తపర్చుకుంటూ.., కష్టసుఖాలు పంచుకుంటూ సాగడానికి ప్రతి ప్రాణికి ఓ భాష ఉంటుంది. మాటలు రాని జీవాలు సైగలతో సాగుతుంటే.., మాట్లాడే ఒకే ఒక ప్రాణి మనిషి మాటలతో వారధులను నిర్మించుకుంటాడు. ఎక్కడి భాష అక్కడిదే., ఎవరి ఒరవడి వారిదే. గెలిచి నిలిచిన తెలంగాణ యాసది అపార చరిత్ర. అమోఘ భవిత. ఘనకీర్తి ఎవరిదైనా కొలవాల్సిందే. అదే నేడు తెలంగాణలో అపార పారవశ్యంతో మెరుస్తూ, మురుస్తున్న నా తల్లి తెలంగాణ భాష. ముచ్చటగొలిపే పదప్రయోగంలో మైమరచిపోతూ పునీతమవుతున్న యాస. నిన్ను రాస్తే ఎంత హాయో.., నీ పలుకు వింటే ఎంత పారవశ్యమో. పాల కుండకు పట్టిన గేగు భాష.. ఉయ్యాల ఆటలో హుంకారపు శబ్దం తనంటా

# కోయిల గళం



– కాకి బలగం కోటి గళాల కలాపాలు భిన్నస్వరాల వేనవేల సుస్వరాగాలు అధికారమధిష్టించే ఆరాటంలో జనాల్ని వెర్రెత్తించే ప్రసంగాల ప్రలోభాలు దశాబ్దాలు ప్రజల్ని కన్నెత్తిచూడని నిర్లిప్తనాయకత్వం నేడు ప్రత్యక్షమై వల్లిస్తున్న ప్రబోధం 'నాకోసం కాదు – మీకోసం'

కోయిల గళం – కాకి బలగం
కోటి గళాల కలాపాలు
భిన్నస్వరాల వేనవేల సుస్వరాగాలు
అధికారమధిష్టించే ఆరాటంలో
జనాల్ని వెర్రెత్తించే ప్రసంగాల ప్రలోభాలు
దశాబ్దాలు ప్రజల్ని కన్నెత్తిచూడని నిర్లిప్తనాయకత్వం
నేడు ప్రత్యక్షమై వల్లిస్తున్న ప్రబోధం
'నాకోసం కాదు ––మీకోసం'
ఎన్నికల్లోనే స్ఫురించిన జీవన వేదం
సంక్షేమ జపమాల ధరించే రాజకీయం
ఒళ్లంతా పాకిన అధికార లాలసత ఈనాడు
తామసం కమ్ముకున్న మనోదౌర్బల్యం
సత్యాలను పాతరేసే చిత్రహింసలు
రాజ్యకాంక్ష రావణ కాష్టానికి రహదారి
అదే నేడు రాజ్యాధికార కౌటిల్యం
అగ్గిలా అలముకొన్న రాజకీయ మాలిన్యం
కటిక చీకట్లో పలవరించే దీన జనాలు
సిద్ధాంత కలిమి ఉద్ధరించని భావి జీవితాలు
దూరదృష్టి కరువైన దశాబ్దాల రాజ్యాధికారం
ఎన్నికలు ఓటరు విజ్ఞతకు విషమ పరీక్షా సమయం
దుష్ప్రచారాన్ని ఛేదించే బ్రహ్మాస్త్రం
లక్షల ఎకరాల ధాన్యాగారాల వరప్రదాయిని
'కాళేశ్వరం' కాలకూట విషమా?
సమగ్ర ప్రజాసంక్షేమం
కబోదుల కళ్ళకు కనుమరుగైందా?
గోబెల్స్‌ను తలదన్నే అభూత కల్పనలు
కాలాతీతంగా నిలిచే నవ్య ఆలోచనాధారలు
కోటిదివ్వెల్ని వెలిగించే క్రాంతిరేఖలు
కాకి బలగం పేల్చే మారణాస్త్రం
అది కోకిలగళం సంధించే దివ్యాస్త్రంచే నిస్త్రాణం.

# మానసిక సంపూర్ణత్వానికి కళ



మానసిక సంపూర్ణత్వానికి కళ 'కవిత్వం అవసరమే ..కానీ ఎందుకో తెలిస్తే !' అని ఓ రచయిత ఛలోక్తి విసిరాడు . మోండ్రియాన్ అనే చిత్రకారుడు యదార్థం క్రమేణా కళను తొలగించి దాని స్థానాన్ని ఆక్రమిస్తుందని అభిప్రాయపడ్డాడు. యదార్థంలో లోపించిన సమతుల్యతకు ప్రత్యామ్నాయంగా కళ జనిస్తుందనేది అతని వాదన. అయితే కళ ఆవశ్యకత ఎల్లప్పుడూ ఉంటుంది.

'కవిత్వం అవసరమే ..కానీ ఎందుకో తెలిస్తే !' అని ఓ రచయిత ఛలోక్తి విసిరాడు . మోండ్రియాన్ అనే చిత్రకారుడు యదార్థం క్రమేణా కళను తొలగించి దాని స్థానాన్ని ఆక్రమిస్తుందని అభిప్రాయపడ్డాడు. యదార్థంలో లోపించిన సమతుల్యతకు ప్రత్యామ్నాయంగా కళ జనిస్తుందనేది అతని వాదన. అయితే కళ ఆవశ్యకత ఎల్లప్పుడూ ఉంటుంది.జీవిత ప్రత్యామ్నాయంగా కళ, మనిషి చుట్టూ ఉన్న ప్రపంచంతో ఒక సమతుల్యతను ఏర్పరుస్తుందనే భావన కళ స్వభావాన్ని, దా ని ఆవశ్యకతను రేఖామాత్రంగా సూచిస్తోంది. ఈ భావన గతంలో కళ ఎంత అవశ్యకమో, నేటికీ అంతే అవసరమ ని నొక్కి చెబుతోంది. కళ మనిషికీ, జ గత్తుకూ మధ్యగల అనుబంధాన్ని వ్య క్తీకరిస్తుంది. మనిషి ఆంతరంగిక అవసరాలను కళ సంతృప్తి పరుస్తోంది .చాలామంది పుస్తకాలను చదువుతారు, సంగీతాన్ని ఆనందిస్తారు, సా హిత్యాన్ని ఆస్వాదిస్తారు. వారు మానసిక ప్రశాంతతను, వినోదాన్ని ఇలా కళను అనుభవించడం ద్వారా పొందుతారు. సాహిత్యాన్ని చదివే సమయంలో ఎందుకు వారు ఆ సాహిత్యంలోని పాత్రలతో తా దాత్మ్యం చెందుతారు? ఆ పాత్రల సమస్యలకు, సవాళ్లకు ఎందుకు స్పందిస్తారు? ఆ సాహిత్యంలోని జీవితం వాస్తవం కానప్పటికీ, ఆ కల్పనను గాఢమైన యధార్థంలా ఎందుకు అనుభూతి చెందుతారు ? ఇందులో ఎలాంటి విచిత్రమైన వినోదం, ఆనం దం దాగి ఉంది? అంటే ఒక వేళ మనం మన జీవితం నుంచి ఆ కాల్పనిక ప్రపంచంలోకి వెళ్ళి మనలను మనం మర్చిపోతాం అని సమాధానం చెప్పవచ్చు. అప్పుడు ఎందుకు మన జీవితం మనకు సరిపోవడం లేదనే ప్రశ్న వస్తుంది. ఇతర కాల్పనిక పాత్రలను చిత్రీకరింపబడిన జీవితాన్ని చదువటం వల్ల మన జీవితంలోని పరిమితులను, అసంతృప్తిని ఎలా పోగొట్టుకుంటున్నాము అనే ప్రశ్న కూడా వస్తుంది.ఇందుకు సమాధానంగా మనిషి తన జీవిత పరిమితులను అధిగమించి ఓ సంపూర్ణత్వం పొందేందుకు, సాహిత్యాన్ని సాధనంగా ఉపయోగిస్తున్నాడు అని చెప్పవచ్చు. అతను తన జీవిత పరిమితులను, బలహీనతలను అధిగమించి, తనను తాను మరింత బలవత్తరం చేసుకునేందుకు సాహిత్యం ఉత్తేజం కలిగిస్తుందని చెప్పవచ్చు.తాను ఇతరులతో, వారి జీవితాలతో తాదాత్మ్యం చెంది, తన సొంత వ్యక్తిగత సమస్యల నుంచి ఊరట పొందుతాడు.తాను వ్యక్తిగా చే యలేనివి, సాహిత్యంలోని పాత్రల నుంచి స్వీకరించి, ప్రేరణ పొంది సం తృప్తి చెందుతాడు. తాను తన ఏకాకిత నం నుంచి, సమాజ సమూహంతో మ మేకం చెందడం ద్వారా, సంపూర్ణత్వా న్ని పొందుతాడు. తాను ఇతరులతో కలిసి ఉండాలనే సామాజిక వాంఛ నుంచి ఇలా సాహిత్యం నుంచి, జీవితంతో అనుబంధం ఏర్పరుచుకోవడం ద్వారా ఆనందాన్ని పొందుతాడు.కళ వ్యక్తిని అతని జీవితం నుంచి తా త్కాలికంగా వేరుపరిచి, ఒకరకమైన మాంత్రిక స్థితిని సృష్టిస్తుంది. వ్యక్తి తన నుండి తాను వేరుపడి, ఆ కాల్పనిక ప్రపంచంతో తాదాత్మ్యం చెందడం ద్వారా, తిరిగి తన శక్తిని పుంజుకుంటాడు. ఆ స్థితి తాత్కాలికమే అయినప్పటికీ అది అతనికి ఎంతో ఆనందం కలిగిస్తుంది. కళను మనిషి వ్యక్తిగతంగా ఆస్వాదించినా, అందులో విశ్వజనీనమైన అనుభూతిని పొందుతాడు. అలా కళ మనిషిని తన పరిమితులను అధిగమించి, ఒక సంపూర్ణత్వం పొందేలా దోహద పడుతుంది. మనిషిని సమాజంతో ఐక్య పరుస్తుంది. తనకు ప్రపంచానికి మధ్య ఓ నిరంతర సమతుల్యత సాధించేందుకు ప్రేరేపిస్తుంది. అందువల్లే మనిషి కళ నుంచి ఆనందం పొందుతాడు. కళలను ఆస్వాదిస్తాడు, కళ మనిషికి అన్ని కాలాల్లో నూ అవసరం. కళ మనిషిని మనీషిగా మలుస్తుంది

# కనబడుట లేదు !

కళ్ళున్నా.. చూపులేదు
బహిరంగంగా
చూడడం మానేశాక
అంతర్గత అల్లకల్లోలం
మరెప్పుడు చూస్తానో !
అక్కడన్ని కిరాతకంగా
కుతికె పిసికి చంపిన
మరణాలే అగుపిస్తాయి!
అచ్చం మేకపిల్లను హలాల్ చేసినట్లు
జీవగంజి ఆశ చూపి
జీవం తీసుకున్న క్షణాలెన్నో..!
కంచంలోకి మెతుకులు
రావాలంటే
కాసిన్ని కుట్రలు నేర్వాలని
పూటకో పాటందుకున్న రోజులెన్నో..!
నిజమే వేశ్య వేషమేసినా
వ్యవస్థలెన్నో..!
దొంగ కొడుకుల రాజ్యాన
మూగబోయిన నన్ను..
సందులో దాచిన..
చిన్నప్పటి పలక చీదరించుకొని
చెంప ఛెళ్లుమనిన సందర్భాలెన్నో !
నేరం నాదే..
నేరస్థుడే కనపడటం లేదు
లెక్కతేలని కత్తిపోట్లతో
కొన ఊపిరితో తప్పిపోయిన నేను
నాకు కనపడుట లేదు





# ఇది నిజం!!

బాలల దినోత్సవం రోజునా..
చిన్నారుల హననం
జరుగుతూనే వుంది!
నవ్వులు చిందాల్సిన ముఖాలలో..
పసిమిదేరిన పాదాలలో..
మృత్యువు ఎగురుతూనే ఉంది!
పచ్చి మాంసంలో మురికి
తెగిపడుతున్న మాంసఖండాలే
ఎక్కడ చూసినా..!
పాలుగారే.. పెదవుల నుంచి రక్తం..
ఏరులై పారుతోంది!
అడుగడుగునా.. ఇది నిజం..!
ఆసుపత్రుల్లోనే మృత్యు కౌగిలి
చేరుతున్న నవజాత
శిశువులు
యుద్ధోన్మాదానికి బలైన
వేలాది చిన్నారులు..
తల్లిదండ్రులు ఎందుకు..
విగతజీవులయ్యారో తెలియక..!
తామెందుకు క్షతగాత్రులయ్యామో అర్థంకాక..!
ప్రాణాలతో పోరాడుతున్న చిన్నారులు!!
ఖచ్చితంగా.. ఇది నిజం!
మతోన్మాదం, జాత్యహంకారం
అనే విష బీజాలు.. బీభత్సంగా..
కరాళ నృత్యం చేస్తున్నాయి!
రాబందుల రెక్కల చప్పుడు
ఉన్మాదుల పద ఘట్టనలు
అశక్తుల మృత్యుకీలల భగభగలు
ప్రపంచానికిదొక గుణపాఠం!!
ఒక్కటి మాత్రం నిజం..!
ఈ చరిత్ర ఇక్కడితో ముగిసిపోదు..
మానవత్వం యొక్క జ్వాల రగిలించడానికి..
అభ్యుదయ శక్తులను కదిలించడానికి..
నిజంగానే ఇదొక హెచ్చరిక!!
సోదరభావపు చిన్నకీలు
పెరుగుతూనే ఉంటుంది!
శాంతి కపోతం తన రెక్కలు విప్పుతూనే వుంటుంది!
ఇది నిజం.. కచ్చితంగా ఇదే నిజం!!

# పంటల బీమా.. అన్నదాతకు ఉంటుందా ధీమా..!

ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగినప్పుడు రైతుల్ని ఆర్థికంగా ఆదుకోవడానికి పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టారు. 2019 ఖరీఫ్ నుంచి డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చారు. ఇది ఏపీ వరకు మాత్రమే పరిమితం. పంటల బీమా పథకానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఉచిత పంటల బీమా రైతుల్లో ధీమా పెంచింది. రాష్ట్రంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలన్నింటికీ ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించింది.రుణాలు తీసుకునే రైతులకైనా, తీసుకోని వారైనా పంటల బీమా కింద ఒక రూపాయి చెల్లించి తాము పండిరచే పంటను బీమా చెల్లించుకోవచ్చు. రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామీణ వ్యవసాయ సహాయకుడు ఇ-పంటను నమోదు చేసే సమయంలోనే రైతు తన పేరును నమోదు చేయించుకోవచ్చు. దీంతో రైతులు పెద్దఎత్తున తమ పంటల్ని బీమా చేయించుకుంటున్నారు. 2018తో పోల్చుకుంటే 2021 బీమా చేయించుకున్న రైతుల సంఖ్య రెట్టింపు అయింది. 2018లో 16.69 లక్షల మందిగా ఉన్న రైతుల సంఖ్య ఇప్పుడు సుమారు 35 లక్షలు దాటినట్టు వ్యవసాయ శాఖ అంచనా. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడానికి నెల ముందు ప్రభుత్వం పంటల బీమా ప్రకటన ఇస్తుంది. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమైనందున రైతులు విధిగా పంటల బీమా చేయించుకోవాలని విజ్ఞప్తి చేసింది.ఇ-పంటలో నమోదు చేసుకోవడం అనివార్యం. రైతు భరోసా కేంద్రాల్లో చేయించుకోవాలి.

దీనికి ఆధార్ కార్డు కావాలి. సాగుదారుడి వివరాలు కావాలి. నోటిఫైడ్ ప్రాంతంలో నోటిఫై చేసిన వ్యవసాయ, ఉద్యాన పంటలకు మాత్రమే పంటల బీమా వర్తిస్తుంది. సాగుదారులందరూ గ్రామ సచివాలయంలోని వీఏఏ, వీహెచ్ఏ, వీఎస్ఏ, వీఆర్వో ద్వారా ఇ-పంటలో తమ పంటల్ని నమోదు చేయించుకోవాలి. కచ్చితమైన సమాచారం కోసం, ఏ పంటను సాగు చేశారో, ఎంత చేశారో తెలుసుకోవడానికి ఇది కచ్చితంగా ఉండాలని వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఉచిత పంటల బీమా అమలుతో బీమా చేయించుకునే విస్తీర్ణం కూడా పెరిగింది. 2018 లో 18.57 లక్షల హెక్టార్లుగా ఉన్న బీమా విస్తీర్ణం 2019 నాటికి 30.98 లక్షల హెక్టార్లకు చేరింది.

అంటే దాదాపు 168 శాతానికి పైగా పెరిగింది. 2021లో సుమారు 35 లక్షల హెక్టార్లకుపైగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసే పంటలకు విడివిడిగా నోటిఫికేషన్లు ఉంటాయి. పంటల బీమా బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే స్వీకరించి వ్యవసాయ శాఖను నోడల్ డిపార్ట్మెంట్‌గా నియమించింది.దిగుబడి ఆధారంగా గుర్తించిన పంటలు (2021-2022లో) వరి, జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన్న, మినుము, పెసర, కంది, వేరుశనగ (ర్షాధారం, వర్షాధారితం కానిది), పొద్దు తిరుగుడు, ఆముదం, చెరకు, పత్తి, మిరప, పసుపు, కొర్ర, ఉల్లి వాతావరణం ఆధారంగా గుర్తించిన పంటలు- పత్తి, అరటి, పసుపు, ఎర్ర మిరప, దానిమ్మ, వేరుశనగ, టమాటా, బత్తాయి, దాక్ష.

**రెండు రకాల బీమాలు..**

రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా, పునర్ వ్యవస్థీకరించిన వాతావారణ ఆధారిత పంటల బీమా పథకాన్ని సవరించి రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ పథకంగా అమలు చేస్తోంది.

**రెండు రకాల బీమాలు దిగుబడి ఆధారిత, వాతావరణ బీమాలు అమల్లో ఉన్నాయి..**

జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (జీసీఇఎస్) నిబంధనల ప్రకారం దిగుబడి ఆధారిత పంటల బీమా క్లెయిమ్స్‌ను, వాతావరణ ఆధారిత బీమా క్లెయిమ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వాతావరణ డేటా ప్రకారం పరిష్కరిస్తారు. క్లెయిమ్స్ పరిష్కారానికి బీమా కంపెనీలపై ఆధార పడకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. పంట కోత ప్రయోగాలతో నిర్ధారణ- పంట కోత ప్రయోగాల ద్వారా వచ్చే దిగుబడి ఆధారంగా పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లిస్తారు. అకాల వర్షాలు, తుపానులు, వడగండ్ల వానల వల్ల జరిగే పంట నష్టాలకు, పంట కోసిన తర్వాత 14 రోజుల లోపు పొలంలో ఆరబెట్టిన పంటకు అంటే పనల మీద లేదా చిన్న చిన్న కట్టలుగా కళ్లాల్లో ఉన్నప్పుడు పంట నష్టం జరిగితే 72 గంటల్లోపల రైతువారి నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని రైతు ఖాతాకు జమ చేస్తారు.

**వాతావరణ ఆధారిత పంటల బీమా:..**

ఈ పథకంలో వాతావరణ అంశాలైన వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి, తేమ వాటిల్లో హెచ్చుతగ్గుల ఆధారంగా అమలు చేస్తారు. ప్రతి జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా గుర్తించిన పంటలకు మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అమలు చేస్తారు. ఏపీ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వారి వాతావరణ నివేదికను పరిగణలోకి తీసుకుని నష్టాన్ని అంచనా వేస్తారు. రైతుల సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 155251 నెంబర్‌కు ఉచితంగా ఫోన్ చేసి కనుక్కోవచ్చు. పంట కోత ప్రయోగాలు జనవరిలో పూర్తి అయిన వెంటనే ఫిబ్రవరిలో ప్రణాళిక శాఖ నుంచి నివేదికలు తీసుకుని మార్చి లేదా ఏప్రియల్ నెలలో బీమా పరిహారం నేరుగా ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు చెల్లిస్తారు.

పశువుల బీమా కోసం జగనన్న జీవక్రాంతి, పశుక్రాంతి, పశువుల బీమా పథకం అమల్లో ఉన్నాయి. గతంలో ఎకరానికి వరికి రూ. 7, 8 వందలు కట్టాల్సి వచ్చేది. ఇప్పుడది కేవలం ఒక్క రూపాయికే.. రైతులు పూర్తిగా ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి. ఒక పంట పోతే మరోపంట పండిరచుకోవడానికి ఈ పథకం బాగా ఉపయోగపడుతుంది.

**రాష్ట్రంలో ప్రతి రైతునూ బీమా పరిధిలోకి తేవాలన్నదే లక్ష్యం**

రాష్ట్రంలో సాగుదార్లందర్నీ ఉచిత పంటల బీమా పరిధిలోకి తేవాలన్నది లక్ష్యమని వ్యవసాయ శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ చెప్పారు. ఏదైనా నష్టం జరిగినప్పుడు ఎటువంటి జాప్యం లేకుండా పరిహారానికి సంబంధించిన క్లెయిమ్స్‌ను పరిష్కరిస్తాం. దీనివల్ల రైతులు ఒక పంట నష్టపోతే తర్వాత పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**ఈ పథకం సక్సెస్ కావాలంటే ఏమి చేయాలి**

ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలి. చాలా మంది రైతులకు ఉచిత పంటల బీమా పథకం ఉందని తెలియదు. కొందరికి అవగాహన ఉన్నా ఇది వచ్చేదా, చచ్చేదా అనే ధోరణిలో రైతులుంటున్నారు. అందువల్ల అధికారులు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలి.

ఇ-పంటలో నమోదు చేసే రోజే రూపాయి కట్టించుకుని బీమా చేయాలి. గ్రామ వ్యవసాయాధికారికి ఆయా గ్రామాల్లో ఉండే వాస్తవసాగుదెవరో తెలుసుగనుక ఆ ధృవపత్రాలు, ఈ ధృవపత్రాలంటూ చికాకు పెట్టకుండా నమోదు చేయాలి. పంట నష్టం అంచనా వేయడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా తక్షణమే ఇ-పంట ఆధారంగా నష్టాన్ని లెక్కించి రైతుల్ని ఆదుకోవాలి. నష్టపరిహారం, మదింపు హేతుబద్ధంగా ఉండాలి. నష్టం అంచనాకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**రైతుల కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో కొన్ని..**



1. రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతు కుటుంబాలు (26-11-2019 నాటికి) 45,82,505
. వీరిలో భూమి ఉన్న రైతు కుటుంబాలు : 44,57,732
. భూమి లేని కౌలు రైతు కుటుంబాలు : 1,24,773
. ఇప్పటి వరకు పంపిణీ చేసిన మొత్తం : రూ. 5,230.24 కోట్లు
. త్వరలో లబ్ధి పొందనున్న రైతు కుటుంబాలు : 2,14,538
2. ధరల స్థిరీకరణ నిధి : రూ. 3 వేల కోట్లు
3. ప్రకృతి విపత్తుల నిధి : రూ. 4 వేల కోట్లు (ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు)
4. ముఖ్యమంత్రి అధ్యక్షతన అగ్రిమిషన్ ఏర్పాటు
5. ఆయిల్ ఫాం రైతుల గిట్టుబాటు ధరకు కేటాయించిన మొత్తం: రూ. 85 కోట్లు
6. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోల) సంఖ్య పెంపు: 171 నుంచి 271కి పెంపు
7. 45 వేల టన్నుల అరటి, 2 వేల టన్నుల మామిడి ఎగుమతి లక్ష్యం
8. బిందు సేద్యాన్ని 2.04 లక్షల హెక్టార్లకు పెంపు
9. రూ. 200 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో విత్తన, ఎరువుల పరీక్షా కేంద్రాలు
10. తెగుళ్ల బారినపడ్డ కొబ్బరి చెట్ల తొలగింపునకు చెట్టుకు రూ. 1,000 సాయం
11. సరుగుడు, సుబాబుల్, జామాయిల్ రైతులకు సాయం
12. రైతు దినోత్సవంగా వైఎస్ జయంతి (జూలై -8)
13. కౌలు రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల బిల్లు-2019
14. ఉచిత పంటల బీమా పథకానికి రూ. 2,163 కోట్లు
15. ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్, 17 లక్షలకూ పైగా రైతులకు లబ్ధి
16. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి రూ. 7 లక్షల సాయం
17. రైతులకు వడ్డీ లేని రుణాల పథకం
18. వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్ రద్దు
19. శనగ రైతులకు క్వింటాల్‌కు రూ. 15 వందల చొప్పున మార్కెట్ వ్యత్యాస ధర చెల్లింపు
20. ఉచిత బోర్ల పథకం కింద 200 రిగ్గులను కొనుగోలుకు నిర్ణయం
21. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో శీతల గిడ్డంగి, వేర్‌హౌస్ ఏర్పాటుకు చర్యలు
22. త్వరలో సహకార రంగంలోని డైరీలకు పాలు పోసే రైతులకు లీటరుకు రూ. 4 బోనస్
23. సహకార సొసైటీల ఆధునీకరణ, అభివృద్ధికి రూ. 120 కోట్లు
24. ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో అందేలా చర్యలు
25. త్వరలో చిరుధాన్యాల బోర్డు
26. ఆచరణలోకి రానున్న వ్యవసాయ ఉత్పాదకాల దుకాణాలు
27. త్వరలో బయోపెస్టిసైడ్స్ నియంత్రణ చట్టం
28. స్కూలు విద్యార్థుల కోసం స్థానిక రైతుల నుంచే కోడిగుడ్ల కొనుగోలుకు చర్యలు
29. టమాటా, ఉల్లి ధరల నియంత్రణకు పకడ్బందీ ఏర్పాట్లు
30. పగటి పూటే 9 గంటల విద్యుత్

ఆకుల అమరయ్య, సీనియర్ జర్నలిస్టు

# పండ్ల తోటల్లో చేపట్టవలసిన పనులు, సూచనలు..!

మామిడి పాదుల్లో కలుపు లేకుండా చేయాలి. ఆకు జల్లెడ గూడు కట్టు పురుగు కనిపిస్తే గూళ్ళను నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. లేత ఆకులు తినే ఆకుతేలు, బూడిద రంగులో ఉండే ముక్కు పురుగు, లేత ఆకుల నుండి రసం పీల్చే తేనె మంచు పురుగు, ఆకులను కత్తిరించే పెంకు పురుగు, రెమ్మ తొలిచే పురుగు, ఆకు తొలిచే పురుగుల ఉధృతిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలి.



ఆకులపై వచ్చే ఆంత్రాక్నోస్ మచ్చలు, ఆకు అంచులను, చివరలను బూడిద రంగులోనికి మార్చే పెస్టలోషియా, ఆకులపై వచ్చే కుంకుమ రంగు మచ్చరోగం ఉధృతిని గమనించి అవసరమైతే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీ చొప్పున పిచికారి చేయాలి. ప్రధాన కొమ్మలపై నిద్రావస్థలో ఉన్న మొగ్గలు చిగురిస్తాయి. వీటిని తొలగించాలి.అరటి తోటలలో కలుపు లేకుండా జాగ్రత్తపడాలి. తల్లి మొక్క చుట్టూ ఉన్న పిలకలను ఎప్పటికప్పుడు కోసివేయాలి. ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే ప్రొపికొనజోల్ 0.1 శాతం లేదా టెబుకొనజోల్ ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 1.4 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి రెండు మూడుసార్లు 25 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి. తెల్లచక్కెరకేళి రకానికి రెండవ దఫా ఎరువులు వేయాలి.నిమ్మలో ఎండుకొమ్మలను కత్తిరించి 1 శాతం బోర్డోమిశ్రమాన్ని పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లేత ఆకులపై పిచికారి చేయాలి. మంగునల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేక 1 మి.లీ. ప్రోపార్గైట్ లేదా ఇథియాన్ ఏ 1 మి.లీ. లేదా ఫెన్జాక్విన్ ఏ 1 మి.లీ. లేదా స్పైరోమెసిఫిన్ ఏ 0.8 మి.లీ. గోళీకాయ దశలో ఒకసారి మరియు 20 రోజుల తరువాత రెండవ సారి పిచికారి చేయాలి. కాండం మొదల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. కందెన మచ్చ తెగులు (గ్రీజీ స్పాట్) నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా టెబుకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.ామలో ఎండుతెగులు ఆశించిన చెట్లకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపిన మందు ద్రావణాన్ని చెట్టు మొదలు పాదుల్లో పోయాలి. పశువుల ఎరువుతోపాటు ఒక్కొక్క మొక్కకు 250 గ్రా. వేపపిండి-నులిపురుగుల గ్రుడ్లను ఆశించి నష్టపరిచే పాసిలోమైసెస్ లిలేసినస్ శిలీంద్రము 25 గ్రా. లేదా కార్బోఫ్యూరాన్ గుళికలు 60 గ్రా. వేయాలి.సపోటాకు అవసరాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలి. పూత మొదలయ్యేటప్పుడు మొగ్గ తొలుచు పురుగు నివారణకు వేపగింజల కషాయం 5% లేదా వేపనూనె (0.15%) 5 మి.లీ./లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నపుడు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి చిగుర్ల దశలో పురుగు మందులను మార్చి పిచికారీ చేయాలి.దానిమ్మ తోటల్లో అంతరకృషి చేసి, చెట్ల పాదుల్లో త్రవ్వకం చేసి కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేయాలి.

రేగులో కాయదొలుచు పురుగు నివారణకు పాలిట్రిన్ 1 మి.లీ. లేదా డెల్టామెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి 2-3 దఫాలుగా బఠాణి గింజ సైజు నుండి 10 రోజుల వ్యవధిలో అవసరం మేరకు మందులను కాయ పక్వానికి రావటం మొదలయ్యే ముందు వరకు పిచికారి చేయాలి.

బొప్పాయిలో సూక్ష్మధాతులోప నివారణకు 2.5 గ్రా. జింక్ సల్ఫేట్ మరియు 1 గ్రా. బోరాక్స్ లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారి చేయాలి. పండు ఈగ నివారణకు మిథైల్ యూజినాల్ ఎరలను ఎకరానికి 4%--%5 చొప్పున అమర్చాలి.బొప్పాయిలో జూలై-ఆగష్టు నెలల్లో పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. ఒక మొక్క నుండి సంవత్సరానికి 700-800 గ్రా. పపెయిన్ లభ్యమవుతుంది. పపెయిన్‌ను తీసిన కాయలను టూటీ ఫ్రూటీ తయారీకి ఉపయోగించవచ్చు.సీతాఫలంలో పిండినల్లి నివారణకు 1 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఆస్ట్రేలియన్ అక్షింతల పురుగులను (బదనికలు) తోటలలో వదలాలి. 50 గ్రా. ఫాలిడాల్ పొడి మందును చెట్టు పాదులో వేయాలి.ద్రాక్ష తోటలలో పక్షికన్ను మరియు బూడిద తెగలు కన్పించిన వెంటనే డైఫెన్‌కొనజోల్ 25% ఇ.సి.0.6 మి.లీ./లీ. గాని లేదా టెబుకొనజోల్ 25.9 యం/యం ఇ.సి.- 0.25 మి.లీ./లీ. లేదా క్రిసోక్సిమ్ మిథైల్ 44.3% ఎస్.సి.-.6 మి.లీ./లీ. లేదా ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 25%టెబుకొనజోల్ (50%) 75 డబ్ల్యు.పి.0.25 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉసిరిలో తామర పురుగు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.పనసలో కాయలను కోసిన తరువాత ఎండిన రెమ్మలను తీసివేసి కాండం మీద వెలుతురు పడే విధంగా కొమ్మలను కత్తిరించి మరల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 3 గ్రా. చొప్పున పిచికారి చేసుకొని ఎరువులను వేసి తడిపెట్టాలి.

తోటపంటలు:జీడిమామిడి తోటలలో జూలై నెలలో కొమ్మ కత్తిరింపులు చేయనట్లయితే ఈ నెలలో చేసుకోవాలి. జూలై నెలలో ఎరువులు వేయడం కుదరని పక్షంలో ఈ నెలలో వేసుకోవాలి. వర్షాధార జీడి తోటలలో మొక్కకు వేయవలసిన మొత్తం మోతాదు ఎరువులను ఒకేసారి వేసుకోవాలి.కొబ్బరి చెట్టుపైభాగము శు భ్రం చేసుకోవాలి. అవసరమైనచో నీరు పెట్టవలెను. కొబ్బరిపై ఆశించు ఎర్రముక్కు పురుగు, మొవ్వు కుళ్ళు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని పరిశీలిస్తూ ఉండాలి.

**ఎర్రముక్కు పురుగు యాజమాన్యము:** ఈ పురుగు ఆశించి చనిపోయిన మానులను సత్వరమే నరికి, చీల్చి తగులబెట్టాలి. ఎర్రముక్కు తల్లి పురుగులను గుంపుగా ఆకర్షించు కృత్రిమ ఎరను బక్కెట్లో ఉంచి, కొబ్బరి చెట్టు కాండమునకు 1 1/2 మీటర్ల ఎత్తులో అమర్చినచో, ఎర్రముక్కు తల్లి పురుగులు ఆకర్షితమయ్యి, బక్కెట్ లోపల గల విషాహారములో పడి చనిపోతాయి. సగం డొల్ల అయిన కాండములోని చెత్త, కుళ్ళు పదార్ధమును శుభ్రం చేసి, పుండుపై కోల్‌తార్ లేక జపాన్ బ్లాక్‌ను పూతగా పూయాలి. చెట్టు తొఱ్ఱను సిమెంట్, ఇసుక, కంకర రాళ్ళ మిశ్రమముతో పూడ్చినచో, చెట్టు బలంగా ఉండి, పెద్ద గాలులు వచ్చినపుడు పడకుండా ధృఢంగా ఉంటుంది.



**మొవ్వుకుళ్ళు తెగులు యాజమాన్యం:** మొవ్వుభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వుభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి.

**జీవనియంత్రణ పద్ధతి:** కొబ్బరి మొక్క మొవ్వుభాగంలో సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని వేయాలి. మొక్క వయస్సును బట్టి సంవత్సరం లోపు మొక్కకు 5 గ్రా. ఒక సంవత్సరం మొక్కకు 10 గ్రా. అదే విధముగా 2,3,4,5 మరియు 5 సంవత్సరముల కంటే ఎక్కువ వయసు గల మొక్కలకు 75,100,150,200 గ్రా. సుడోమోనాస్ టాల్క్ పొడిని వేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వుభాగం తడిచేలా సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ కల్చర్ ద్రావణాన్ని పిచికారి చేయాలి. నల్లమచ్చ తెగులు యాజమాన్యం: కొబ్బరి కాండముపై ఎటువంటి గాయము కలిగించరాదు. ఈ తెగులు లక్షణాలు కాండముపై కనిపించిన వెంటనే, ఆ భాగముపై ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రపు పొడిని పేస్ట్‌గా తయారుచేసి పూయవలెను (50 గ్రా. పొడికి 25 మి.లీ. నీటిని కలిపిన పేస్ట్ తయారగును).తమలపాకు మొదటి సంవత్సరం తమలపాకు తోటలలో అవిశ మొక్కల మధ్య సాళ్లను చేసి సాళ్ల మధ్య మట్టిని చెక్కి అవిశ మొదళ్ల వద్దవేసి, కయ్యలు చేసి వాటి వద్ద 5 సెం.మీ లోతు 20 సెం.మీ దూరంలో ఎకరాకు 20,000 తమలపాకు తీగలను ఎన్నుకొని (6 నుండి 8 కణుపులు ఉండేటట్లు) నాటాలి. తీగలను నాటే ముందు 0.5 శాతం బోర్డో మిశ్రమం 250 పి.పి.ఎం. స్ట్రెప్టోసైక్లిన్ (250 మి.గ్రా లీటరు నీటికి) కలిపిన ద్రావణంలో 15-30 నిమిషాలు ముంచి శుద్ధిచేసి (100%×%20 సెం.మీ. దూరంలో) నాటుకోవాలి.విత్తనపు తీగను ఆరోగ్యవంతమైన తోట నుండి సేకరించాలి. తీగ నాటుటకు ముందే నీరు పెట్టడానికి అదే విధంగా మురుగు నీరు పోయే కాలువలను ఏర్పాటు చేసుకోవాలి. 8-10 మీ. పొడవు సాలుకు ఒక పులక కాలువ ఉండేలా చూసుకోవాలి. అవిశలో కాండం తొలుచు పురుగు నివారణకు దీపపు ఎరలను ఏర్పాటు చేయాలి. రెండవ సంవత్సరం తోటలలో మొదటి సంవత్సరపు తోటలలో చేపట్టిన పనులు చేయాలి. ఆకులను ప్రతి నెలలో ఒకసారి కోయాలి. దానితో పాటుగా తీగలను దింపకం చేయాలి.



క్యాబేజీ మరియు కాలీఫ్లవర్ (మధ్యకాలిక రకాల) నారును పోసుకొనే సమయం. కాప్సికం పాలీహౌస్‌లో సాగు చేసుకొనే కాప్సికం నారును నాటుకోవాలి. వంగ మరియు బెండ పంటలలో మొవ్వు మరియు కాయతొలుచు పురుగు నివారణకు తలవాల్చిన కొమ్మలను త్రుంచి, పుచ్చు కాయలను ఏరి నాశనం చేయాలి. ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా సైపర్ మెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటిలో కలిపి రెండుసార్లు 10 రోజుల వ్యవధిలో కాయలు కోసిన తర్వాత పిచికారీ చేయాలి.కందకు రెండవ పక్షంలో (80 రోజులకు) రెండవ దఫా 33 కిలోల నత్రజని, 33 కిలోల పొటాష్ ఎరువులు (72 కిలోల యూరియా, 55 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. అన్నబేధి 5 గ్రా., నిమ్మఉప్పు 1గ్రా., జింక్ సల్ఫేటు 3 గ్రా., మెగ్నీషియం సల్ఫేటు 3 గ్రా., ఎలిగారం (బోరాన్) 3 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి అవసరాన్ని బట్టి 10 రోజుల వ్యవధిలో 2 నుండి 3 సార్లు పంటపై పిచికారి చేయాలి. వర్షాకాలంలో ఆకుమచ్చ తెగులును గమనించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.మునగ వార్షిక రకాలకు ఎకరానికి 250 గ్రా. గింజలను పాలిథీన్ సంచులలో గాని నేరుగా పొలంలో గాని విత్తుకోవాలి. పాలిథీన్ సంచులలో విత్తిన విత్తనాలను 35-40 రోజుల తర్వాత ప్రధాన పొలంలో నాటుకోవాలి. విత్తనాలు మొలకెత్తడానికి 10-15 రోజుల సమయం పడుతుంది. బహువార్షిక రకాలను కూడా ఈ నెలలో నాటుకోవచ్చు. బహువార్షిక రకాలను 5-8 సెం.మీ. మందం మరియు 90-100 సెం.మీ. పొడవు గల కొమ్మ కత్తిరింపుల ద్వారా వ్యాప్తి చేయవచ్చు. ఎకరానికి 160 కాండం ముక్కలు కావాలి. పెండలంలో నాటిన 4045 రోజుల తరువాత కూలీలతో కలుపు తీయించాలి. రెండవ దఫాగా ఎకరానికి 28 కిలోల యూరియా, 18 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి తేలికపాటి తడి ఇవ్వాలి. చేమగడ్డలో వర్షాలు అధికమై గాలిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఆకుమచ్చ తెగులు త్వరగా వృద్ధి చెంది, ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. దీని నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా కార్బెండజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి లేదా మెటలాక్సిల్ ఎమ్.జడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి 20 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసి తెగులును అరికట్టవచ్చును.ఉల్లిలో బోదెలు 30 సెం.మీ. ఎడంలో చేసి బోదెకు రెండువైపులా 10 సెం.మీ. ఎడంలో నాటుకోవాలి. నారును 20 మి.లీ. మలాథియాన్ 10 గ్రా. కార్బెండజిమ్ 10 లీ. నీటిలో కలిపిన ద్రావణంలో 20 నిమిషాలు ముంచి నాటితే చీడపీడల బాధ తగ్గుతుంది. ఖరీఫ్ కాలంలో ఆగష్టు నెలలో మొదటి 15 రోజుల్లో, రబీలో డిసెంబర్ మొదటి పక్షంలో నాటుకుంటే మంచి దిగుబడులు వస్తాయి.కర్రపెండలం మొక్క చుట్టూ మొలిచిన కలుపును కూలీలతో తీయించి, మిగతా కలుపును ఎద్దులతో నడిచే గొర్రుతో లేదా పవర్‌వీడర్‌తోగాని అంతరకృషి చేయాలి. రెండవ పక్షంలో (నాటిన 60 రోజులకు) రెండవ దఫా ఎకరాకు 8 కిలోల నత్రజని మరియు 8 కిలోల పొటాష్ ఎరువులు (17.5 కిలోల యూరియా మరియు 13.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) మొక్కకు రెండువైపులా గుంతల్లో వేసి మట్టితో కప్పాలి. ఎరువులు వేసిన వెంటనే తేలికపాటి తడి ఇవ్వాలి. మొక్కకు బలంగా ఎదురెదురుగా వున్న రెండు కొమ్మలను ఉంచి మిగిలిన వాటిని తొలగించాలి. ప్రతి మొక్క చుట్టూ గొప్పు చేసి, మొక్క మొదట్లోకి మట్టిని ఎగదోయాలి. తెల్లదోమను నివారించడానికి డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1 గ్రా. లేదా ప్రొఫినోఫాస్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని 15%--%20 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

**పూల తోటలు:**గులాబి తోటల్లో వచ్చే నల్లమచ్చ మరియు ఆకు తినే పురుగు నివారణకు మచ్చలు ఆశించిన ఆకులను తీసివేసి కార్బెండజిమ్ 1 గ్రా. మరియు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.చామంతిలో నీరు నిలువ ఉండకుండా చూడాలి. మట్టిని ఎగదోసి పైపాటుగా వాము పంటకు నేలను 2-3 సార్లు దున్ని తయారుచేసుకోవాలి. ఆఖరి దుక్కిలో ఎకరాకు 5 టన్నుల పశువుల ఎరువుతో పాటు, 15 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి.పసుపులో కలుపుతీత, అంతర కృషి చేపట్టాలి. విత్తిన 30 రోజులకు మొదటి దఫా నత్రజని ఎరువు యూరియా రూపంలో ఎకరానికి 50 కిలోలు అదే మోతాదు వేపపిండితో కలిపి వేయాలి. అధిక తేమ శాతం వల్ల ఆశించే ఇనుపధాతు లోపమును 10 లీటర్ల నీటికి 50 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్/100 గ్రా. అన్నబేధిని 5 గ్రా. నిమ్మఉప్పుతో పాటు 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. ఆకులు ముదురు, లేత ఆకుపచ్చ చారలతో కనిపించినప్పుడు జింకుధాతు లోపముగా గుర్తించి లీటరుకి 5 గ్రా. జింక్ సల్ఫేట్‌ను 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. పొగచూరు లక్షణాలతో నల్లి సోకినట్లయితే 3 గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 5 మి.లీ. డైకోఫాల్ లేదా 3 మి.లీ. జోలోన్ మరియు 0.5 మి.లీ. జిగురు లీటరు నీటికి కలిపి ఆకుల అడుగు భాగం తడిచేలా పిచికారి చేయాలి. ఆకుమచ్చ తెగులు ఆశించినట్లయితే తగు సస్యరక్షణ చేపట్టాలి.మిరపలో సాలు తోటలకై రెండవ వారం వరకు విత్తనాన్ని ఎదబెట్టుకోవచ్చును. జూలైలో ఎదబెట్టిన సాలు తోటల్లో ఒత్తు పీకి, పాదుల మధ్య 30-45 సెం.మీ. దూరం ఉండేటట్లు చూడాలి. మొదటి దఫా ఎరువులను (65 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. ఆరువారాల వయస్సుగల నారును ప్రధాన పొలంలో నాటుకోవాలి. సూటి రకాలైతే పాదుకు రెండు మొక్కలు, సంకర రకాలైతే పాదుకు ఒక మొక్క చొప్పున నాటుకోవాలి. సాళ్ళ మధ్య 75 సెం.మీ., పాదుల మధ్య 30-45 సెం.మీ. ఎడం ఉండేటట్లు చూసుకోవాలి.నాటుటకు 10 రోజుల ముందే పొలంచుట్టూ 2-3 వరుసలలో జొన్న/ మొక్కజొన్నను రక్షక పంటగా విత్తుకోవాలి. పొలంలో అక్కడక్కడ ఆముదం, బంతి మొక్కలను ఆకర్షక పంటలుగా వేయాలి. నారువేర్లను ఇమిడాక్లోప్రిడ్ (5 మి.లీ./10 లీ.) మరియు కార్బెండజిమ్ (10 గ్రా./10 లీ.) కలిపిన మందు ద్రావణంలో 20 నిమిషాలు ముంచిన తరువాత నాటుకోవాలి.